మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 210 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 31-10-2026 పేజీలు 15 వేల 5/-

మియాపూర్ భూములు కొల్లగొట్టేందుకు..

కేసీఆర్‌కు ముడుపులు

కోట్ల రూపాయల నగదు ముట్టజెప్పారు

50 వేల కోట్ల విలువైన భూములు కొల్లగొట్టేందుకు కేసీఆర్ అండ్ కో కుట్ర

మూడేళ్లలో వాళ్ల కబంద హస్తాల్లోని లక్షన్నర కోట్ల భూములను రక్షించాం

పోలవరం-బనకచర్లకు ఆద్యుడు కేసీఆరే

కేటీఆర్ చెప్పడంతోనే మెట్రో, బుల్లెట్ రైలుకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ బ్రేకులు

ఖైరతాబాద్ ఉప ఎన్నికలో మా అభ్యర్థి దానం నాగేందరే

కేసీఆర్ కుటుంబం బయటకు విడిపోయినట్లు నటించినా లోపల ఒక్కటే

మీడియా సమావేశంలో, ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ, అక్టోబరు 30: మీడియా టుడే

"రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లోని 550 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులు, పెట్టుబడిదారులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారు. ఈ కుట్ర వెనక ఉన్న గోల్డ్ స్టోన్ ప్రసాద్ సోదరుడికి చెందిన 'త్రినిటీ ఇన్ఫ్రా' సంస్థ పేరు మీద ఖరీదైన బెంజ్ ఎస్ క్లాస్ కారును కొనుగోలు చేసి 'నమస్తే తెలంగాణ' సీఎండీ దామోదర్ రావుకు నజరానాగా ఇచ్చారు. కేసీఆర్‌కు కోట్ల రూపాయల నగదు ముట్టజెప్పారు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు, దామోదర్ రావు కలిసి గోల్డ్ స్టోన్ ప్రసాద్‌ను అడ్డు పెట్టుకొని రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర పన్నారని వ్యాఖ్యానించారు. రికార్డులను తారుమారు చేసి, అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ భూములను భూకబ్జాదారులకు కట్టబెట్టేందుకు అనేక ఎత్తుగడలు వేశారని మండిపడ్డారు. న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసంలో శుక్రవారం మీడియా సమావేశంలోనూ, ఆ తర్వాత మీడియాతో ఇష్టాగోష్ఠిగా ఆయన మాట్లాడారు. అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వం సాగించిన భూ ఆక్రమణలపై కాంగ్రెస్ తరఫున తీవ్ర పోరాటం చేశామని గుర్తు చేశారు. కక్షపూరితంగా తమపై ఎన్నో అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించినా వెనక్కి తగ్గకుండా కాంగ్రెస్ కార్యకర్తలందరూ పోరాడారని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ కుటుంబ కబంధ హస్తాల్లోని దాదాపు రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను రక్షించామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం, అనుచరులు సాగించిన భారీ భూ దోపిడీని ఆధారాలతో సహా బట్టబయలు చేశారు. "మియాపూర్‌లోని 550 ఎకరాల భూమిపై సర్వహక్కులూ ప్రభుత్వానికే చెందుతాయని సుప్రీం కోర్టు వెల్లడించిన తీర్పు చారిత్రాత్మకమైనది. ఈ గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులు జస్టిస్ సుందరేశ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలకు తెలంగాణ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు" అని వ్యాఖ్యానించారు. ఇకనైనా భూ కబ్జాలు మానెయ్యాలని కేసీఆర్ తన బృందానికి చెప్పాలని హితవు పలికారు. గతంలో గచ్చిబౌలిలో 400 ఎకరాలు, మామిడిపల్లిలో 450 ఎకరాలు కలిపి మొత్తం 850 ఎకరాలను ఐఎంజీ భరత సంస్థకు కేటాయించగా, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి దానిని రద్దు చేశారని సీఎం రేవంత్ గుర్తుచేశారు. గత ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తిపడి కోర్టులో వారికి అనుకూలంగా వ్యవహరించిందని, తాము అధికారంలోకి వచ్చాక సుప్రీంకోర్టులో పోరాడి రూ.40 వేల కోట్ల విలువైన ఆ భూమిని కాపాడామని స్పష్టం చేశారు. గడిచిన మూడేళ్లలో ప్రధానమైన ఏడు భూములను కేసీఆర్, కుటుంబ సభ్యులు, కబ్జాదారుల నుంచి రక్షించామని తెలిపారు. మియాపూర్‌లోని 550 ఎకరాల భూమి వాటిలో ఒకటని చెప్పారు. న్యాయస్థానంలో సమర్థ వాదనలు వినిపించడం ద్వారా ఐఎంజీ భారత్ భూములను కాపాడామని చెప్పారు. అలాగే, హయత్ నగర్ మండలం సాహెబ్‌నగర్ కలాన్ సర్వే నెం. 201లో 140 ఎకరాల భూమిని కాపాడామని గుర్తు చేశారు. శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ సర్వే నెం. 59లోని 36 ఎకరాల (దాదాపు రూ. 3,600 కోట్ల విలువైన) భూమిని న్యాయస్థానంలో పోరాటం చేసి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గండిపేట మండలం మంచిరేవులలో 143 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించామన్నారు. భూపాలపల్లి జిల్లాలో రూ.400 కోట్ల విలువైన 106 ఎకరాల అటవీ భూమిని ఒక రాజకీయ నాయకుడికి నజరానాగా అప్పగిస్తే, సుప్రీంకోర్టులో పోరాడి దానిని కాపాడామని వివరించారు. కొత్తగూడెం జిల్లాలో 600 ఎకరాల అటవీ భూమిని రక్షించామన్నారు. ఈ భూములను అమ్మి, ఆ నిధులను నూరు శాతం ప్రజా ప్రయోజనాల కోసమే వినియోగిస్తామని, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, అట్టడుగు వర్గాల పిల్లలకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడం కోసం ఖర్చు చేస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఉపయోగిస్తామని చెప్పారు. "గోదావరి జలాలను ఏపీ ప్రభుత్వం మళ్లించుకుంటోందని, రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే ఇదంతా జరుగుతోందని కేటీఆర్, హరీశ్ అనడం వాళ్ల అవివేకానికి నిదర్శనం. ఏ రాజకీయ నేత అయినా తన రాష్ట్ర ప్రయోజనాలను, తన రాజకీయ భవిష్యత్తును పక్కనబెట్టి, పొరుగు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతారా? భద్రాచలం దిగువన లభించే గోదావరి జలాలను మళ్లించుకునేలా పోలవరం – బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే! అసెంబ్లీ సాక్షిగా.. భద్రాచలం దిగువన ఉన్న మిగులు నీటిని వాడుకోమని ఉచిత సలహా చంద్రబాబుకు ఇచ్చింది ఆయనే" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఐడీబీఐ విక్రయంపై రగడ!

కాంగ్రెస్ బ్యాంకులను నిర్మిస్తే..బీజేపీ సర్కారు అమ్ముకుంటోంది

కేంద్రంపై రాహుల్ గాంధీ ఆరోపణలు

ఐడీబీఐని రూ.25 వేల కోట్లతో మేమే పునరుద్ధరించాం: నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ, అక్టోబరు 30: మీడియా టుడే

ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ వ్యవహారం కేంద్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్‌కు మధ్య రాజకీయ యుద్ధానికి తెరలేపింది. లాభాల బాటలో పయనిస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకును విక్రయించాల్సిన అవసరమేంటని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రశ్నిస్తుండగా.. కాంగ్రెస్ హయాంలో బ్యాంకింగ్ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల ఎదురుదాడికి దిగారు. ఐడీబీఐ బ్యాంకులో మెజారిటీ వాటాను విక్రయించాలన్న కేంద్రం నిర్ణయంపై రాహుల్‌తీవ్రంగా స్పందించారు. ఒకప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన బ్యాంకును ఉద్యోగుల కృషి, సమష్టి ప్రయత్నాలతో లాభాల బాటలోకి తీసుకొచ్చారని చెప్పారు. గత ఏడాది బ్యాంకు రూ.9 వేల కోట్లకు పైగా లాభాన్ని ఆర్జించిందని గుర్తుచేశారు. అలాంటి బ్యాంకును ప్రైవేటు సంస్థ చేతుల్లో పెట్టాల్సిన అవసరమేంటని శుక్రవారం రాహుల్ గాంధీ 'ఎక్స్'లో ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో దేశ పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చేందుకు ఐడీబీఐ వంటి బ్యాంకులను ఏర్పాటు చేశారని, మోదీ హయాంలో వాటిని విక్రయిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో బ్యాంకులు ఏర్పాటయ్యాయని.. మోదీ హయాంలో అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రాహుల్ విమర్శలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బదులిచ్చారు. కాంగ్రెస్ హయాంలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలను వ్యక్తిగత ఆస్తుల్లా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. రాజకీయ పలుకుబడితో బ్యాంకు ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి, సరైన రుణ ప్రమాణాలను పక్కనపెట్టి పెద్ద వ్యాపార సంస్థలకు రుణాలు ఇప్పించారని విమర్శించారు.

'ఫార్ములా' కేసు విచారణకు

కేటీఆర్ గైర్హాజరు

హైదరాబాద్, అక్టోబరు 30: మీడియా టుడే



ఫార్ములా ఈ కారు రేసు కేసు విచారణకు శుక్రవారం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గైర్హాజరయ్యారు. ఈ కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్ వ్యక్తిగత కారణాలతో విచారణకు హాజరు కాలేకపోయారంటూ ఆయన తరఫున న్యాయవాదులు నాంపల్లి ఏసీబీ కోర్టులో అబ్సెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి సహ నిందితులైన ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ మల్లేశ్వరరావులు విచారణకు హాజరయ్యారు. కేటీఆర్ గైర్హాజరైన నేప?థ్యంలో తదుపరి విచారణను న్యాయమూర్తి డిసెంబరు 4కు వాయిదా వేశారు.

దేశం సంక్షోభంలో ఉంటే విపక్షాలకు సంతోషం

నా ప్రతిష్ఠ దిగజార్చడమే లక్ష్యంగా దేశంలో గందరగోళానికి ప్రయత్నాలు

చివరి శ్వాస వరకు దేశ సేవలోనే మోదీ

న్యూఢిల్లీ, అక్టోబరు 30: మీడియా టుడే

దేశం సంక్షోభంలో ఉంటే విపక్షాలు సంతోషిస్తాయంటూ ప్రధాని మోదీ మండిపడ్డారు. గుజరాత్‌లోని బనస్కాంత జిల్లా భిల్డీ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతుల ఖాతాల్లో నగదును జమ చేశారు. నవంబరు 1న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో విపక్షాలు తలపెట్టిన ధర్నా, 'మోదీకా బాప్‌బీ జాయేగా (మోదీ తండ్రి కూడా వెళ్లాల్సిందే) అంటూ ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి ఆయన తీవ్రస్వరంతో విరుచుకుపడ్డారు. చివరి శ్వాస వరకు దేశ ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. పశ్చిమాసియా యుద్ధ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచమంతా సంక్షోభంలో ఉన్న సమయంలో, దేశంలోని రైతులు, మహిళల్లో భయాందోళనలను వ్యాప్తి చేస్తున్నాయంటూ విపక్షాలపై ఆగ్రహించారు. "దేశం బాధలు పడుతుంటే వారికి బాగుంటుంది. దేశ సంకట స్థితి వారికి సంతోషాన్ని కలిగిస్తుంది" అంటూ మోదీ మండిపడ్డారు. దేశ ఇంధన భద్రతతోపాటు క్రిమి సంహారకాల దిగుమతిపై గల్ఫ్ సంక్షోభం తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ గడ్డుపరిస్థితిని దేశం ఒక్కతాటిపైకి వచ్చి ఎదుర్కొంటుండగా, ఎరువుల కొరత గురించి కొంతమంది తప్పుడు వదంతులు వ్యాప్తి చేస్తున్నారని మోదీ మండిపడ్డారు. దొంగ క్యూలైన్లు వారే సృష్టించి రైతుల్లో భయాందోళనలు వ్యాప్తి చేశారన్నారు. దేశంలో గందరగోళం సృష్టించడం ద్వారా తన ప్రతిష్ఠను దెబ్బతీయాలని విపక్షాలు ప్రయత్నిస్తున్నాయంటూ మండిపడ్డారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో గల్ఫ్ ఉద్రిక్తతలు మొదలైన కొత్తల్లో, ఇందుకు విఫల ప్రయత్నం చేశాయన్నారు. "గ్యాస్ దొరికే పరిస్థితి ఇక లేదు...వంట ఎలా చేసుకుంటారు.. సకాలంలో పిల్లలను బడులకు ఎలా పంపిస్తారంటూ గృహిణులను భయపెట్టారని, ఎరువులపై రైతులను ఆందోళనకు గురిచేశారన్నారు. "రైతులకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చా. మాట ఇచ్చినట్టే యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ఎక్కడా ఎరువులకు కొరత రానీయలేదు. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎరువులు, రసాయనాల ధరలు పెరిగినప్పటికీ ఆ భారం రైతులపై పడకుండా చూశామన్నారు. "అంతర్జాతీయ మార్కెట్‌లో రూ. 3 వేలు ఉన్న బస్తా యూరియాను, మనం ఇక్కడ రూ.300 కన్నా తక్కువకే ఇస్తున్నాం. రూ. 5000 ఉన్న డీఏపీని మన రైతులు రూ.1,350కే అందుకుంటున్నారు. వివిధ పథకాల ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా రైతాంగం రూ.ఐదు లక్షల కోట్ల మేర లబ్ధి పొందింది." అని వివరించారు. గుజరాత్ డిప్యూటీ సీఎం హర్ష సంఘ్వీ మాట్లాడుతూ.. 'మోదీ కహీ నహీ జాయేగా' (మోదీ ఎక్కడకూ వెళ్లరు) అంటూ నినదించారు. ఆ వెంటనే సభలోని వారంతా దాన్ని అందుకుని.. పెద్ద ఎత్తున నినదించారు.



రైతుల ఖాతాల్లో నగదు జమ

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 24వ విడతలో భాగంగా రూ. 18,000 కోట్లను రైతుల ఖాతాల్లో ప్రధాని మోదీ జమ చేశారు. దేశవ్యాప్తంగా 10 కోట్లమంది రైతులకు ఈ పథకం లబ్ధి చేకూర్చింది. ఇందులో గుజరాత్‌కు చెందిన యాభై లక్షలమంది వెయ్యి కోట్ల విలువైన ప్రయోజనం పొందారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో.. పీపీపీ విధానంలో ఎంఆర్ఐ సేవలు

మహబూబ్‌నగర్ జీజీహెచ్‌లో పైలట్ ప్రాజెక్ట్

పీపీపీ విధానంలోనూ ఉచితంగానే: దామోదర

హైదరాబాద్, అక్టోబరు 30 మీడియా టుడే



రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎంఆర్ఐ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానాన్ని అమలు చేయాలని వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదరరాజనర్సింహ అధికారులను ఆదేశించారు. తొలుత మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పైలట్ ప్రాజెక్టుగా ఈ విధానాన్ని ప్రారంభించి, ఆ తర్వాత రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు విస్తరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పీపీపీ విధానంలో కూడా రోగులకు ఈ పరీక్షలు పూర్తిగా ఉచితంగా అందుతాయన్నారు. శుక్రవారం కోఠిలోని టీజీఎంఎసఐడీసీ కార్యాలయంలో వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

రైతులందర్నీ ఆదుకుంటాం..

చివరి బాధితుడి వరకు ప్రభుత్వ సాయం: సీఎం చంద్రబాబు

'అర్నబ్'ను ముందే అంచనా వేశాం

ప్రాణ నష్టం చాలావరకు నివారించాం

వరికి ఇన్‌పుట్ సబ్సిడీ 25 వేలిస్తాం.. మిగతా పంటల నష్టానికీ పరిహారం

అధికార యంత్రాంగం పనితీరు భేష్.. సహాయక చర్యలపై జనంలో సంతృప్తి

నేను, పవన్, బీజేపీ కోరుకునేది ఇదే.. పశ్చిమలో సీఎం పర్యటన

రైతులతో కలిసి దెబ్బతిన్న పాలాల చెంతకు చంద్రబాబు

రూ.4,600 కోట్ల నష్టం.. కేంద్రానికి ప్రాథమిక నివేదిక





అమరావతి, అక్టోబరు 30 మీడియా టుడే

అర్నబ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. చివరి బాధితుడి వరకు సాయం అందిస్తామని ప్రకటించారు. అర్నబ్ తుఫాను ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న పశ్చిమ గోదావరి జిల్లాలో శుక్రవారం ఆయన పర్యటించారు. మొగల్తూరు, నరసాపురం మండలాల్లోని తుఫాను ప్రభావిత ప్రాంతాలకు స్వయంగా చేరుకుని, బాధితులతో మాట్లాడారు. మొగల్తూరు మండలం మాట్రేవు గ్రామంలోని తుఫాను షెల్టర్‌లో నాలుగు రోజులుగా ఉంటున్న బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. బియ్యం, కందిపప్పు, వంటనూనె, బంగాళాదుంపలు తదితర నిత్యావసరాలను పంపిణీ చేశారు. నరసాపురం మండలం కొత్తనవరసపురంలో నీట మునిగిన పంట పొలాలను, దెబ్బతిన్న కొబ్బరి తోటలను పరిశీలించారు. అనంతరం వివిధ వర్గాల రైతులతో మాట్లాడారు. "రాష్ట్రంలో తుఫాను వల్ల ప్రాథమికంగా 4600 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లింది. ఈ మేరకు కేంద్రానికి నివేదిక పంపాం. కేంద్ర మంత్రి అమిత్‌షాతో మాట్లాడాను. ఆయన సానుకూలంగా స్పందించారు. కేంద్ర, రాష్ట్ర యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోంది. కానీ కమ్యూనికేషన్ విషయంలో ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రైవేటు ఆపరేటర్ల టవర్లకు విద్యుత్ సరఫరా లేకపోవటంతో సిగ్నళ్లు నిలిచిపోయాయి. జనరేటర్లతో కమ్యూనికేషన్ పునరుద్ధరించేలా దృష్టిపెట్టాం." అని చంద్రబాబు వివరించారు. ముందస్తు చర్యలతో ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించగలిగామని తెలిపారు. మృతి చెందిన ఏడుగురి కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందజేస్తామని ప్రకటించారు. చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే..

"స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నప్పటికీ, తుఫాను సహాయక చర్యలకే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాను. క్షేత్రస్థాయిలో అర్నబ్ తుఫాన్ బీభత్సాన్ని ప్రత్యక్షంగా చూశా. సాంకేతికతను ఉపయోగించి తుఫాన్ ప్రభావంతో జరిగే నష్టాలపై ఎప్పటికప్పుడు కలెక్టర్‌లకు వివరిస్తూనే ఉన్నా. తుఫాన్ తీరందాటే సమయంలో రాత్రి నిద్ర పోకుండా సమీక్షించాం. తుఫాన్ ఏ గమ్యం నుంచి పయనిస్తోందంటూ ముందుగానే తెలుసుకున్నాం. చెట్లు కూలిపోయే ప్రమాదాన్ని ముందుగానే అంచనా వేశాం. అర్నబ్ తుఫాన్లు వంటి విపత్తులు వస్తాయని తెలుసుకుని బీమా చెయ్యాలంటూ రైతులకు అవకాశం కల్పించాం. అనేక మంది బీమా చేయించుకున్నారు. ఎకరానికి రూ.35 వేలు బీమా చేసుకోవటం వల్ల బయటపడే అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి హెక్టార్‌కు రూ.25 వేలు అంటే, ఎకరాకు రూ.10 వేలు ఇస్తాం. ఒక వైపు ఇన్‌పుట్ సబ్సిడీ, మరోపక్క ప్రభుత్వ సాయంతో రైతు నష్టాల నుంచి బయటపడే అవకాశం ఉంది."

24 గంటల్లో విద్యుత్ సరఫరా

"తుఫాన్ కారణంగా రాష్ట్రంలో 15 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలోనే 12 వేల చెట్లు నేలకు ఒరిగాయి. చెట్ల వ్యర్థాలను తర్వాలోనే తొలగిస్తాం. ముందుగా అంచనా వేసుకోవటం వల్లే, జాతీయ, రాష్ట్ర, పంచాయతీ రహదారులపై పడిపోయిన చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించాం. కేంద్ర బృందం పర్యటించిన తర్వాత చెట్ల వ్యర్థాలను తొలగిస్తాం. స్తంభాలు కూలిపోవటంతో విద్యుత్ సమస్య తలెత్తింది. సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు.

మీడియా టుడే

శనివారం, అక్టోబర్ 31, 2026

“సైదాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 30 పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు సైదాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం సైదాపూర్ గ్రామ సర్పంచ్ మునిగంటి స్వప్న- సంతోష్, అధ్యక్షతన, పంచాయతీ కార్యదర్శి సారయ్య, జీపీఓ స్వప్న ఆధ్వర్యంలోజరిగింది . ఈసందర్భంగా సర్పంచ్ మునిగంటి స్వప్న మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని, కుల, మత, వర్గ, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సమాజంలో అంటరానితనం, కులవివక్ష వంటి అసమానతలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, ఐకమత్యంతో జీవించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రెవెన్యూ శాఖ డిప్యూటీ తహసీల్దార్ పి. లక్ష్మణ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి. వినోద్ కుమార్, ఇన్‌చార్జి ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ పి. లాకేందర్ ఐకెపి సీసీ దేవేందర్, పాల్గొని పౌర హక్కులు, రాజ్యాంగం కల్పించిన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు వాటి అమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపగాని నవీన్ కుమార్, వార్డు సభ్యులు పొడిశెట్టి అరుణ్ కుమార్, బోనగిరి వెంకటలక్ష్మి, వంగ తిరుమలేష్, కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి యాదగిరి, గ్రామ ప్రజలు గొల్లపల్లి రాజయ్య, బండారి శ్రీనివాస్, ముజ్జిగ పద్మయ్య, నీర్ల వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పౌర హక్కుల పట్ల ప్రజల్లో అవగాహనపెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్‌లో నిరసన చేపట్టే ముందు అమిత్ షా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై పోరాటం తప్పదు

జాతీయ జనగణనలో వెంటనే బీసీ కులగణనను చేర్చాలి -ప్రభుత్వ భూముల పరిరక్షణ చారిత్రాత్మక విజయం



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 30 తెలంగాణ ప్రభుత్వ న్యాయ పోరాటం ఫలించి వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా దక్కడంపై ముఖ్యమంత్రి కి, న్యాయ వ్యవస్థకు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ప్రజలపక్షానఅభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. గాంధీ భవన్ లో మీడియా తో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ‘ఓట్ బచావో – దేశ్ బచావో’ నినాదంతో ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొనేందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నుంచి మండల, బ్లాక్ అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్లు, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్లు సహా ముఖ్య నాయకులందరూ ఢిల్లీకి తరలివెళ్లారన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనపై స్పందిస్తూ దేశ హోంమంత్రిగా హైదరాబాద్‌కు ఎవరైనా రావచ్చు, అనుమతులు ఇస్తామని, కానీ రాజకీయంగా కొన్ని సూటి ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పట్ల, తెలంగాణ అమరవీరుల త్యాగాల పట్ల గతంలో పార్లమెంటు సాక్షిగా అవమానకరంగా మాట్లాడినందుకు అమిత్ షా, ప్రధాని మోదీలు తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ‘ఓట్ చోర్ – గద్దీ చోడ్’ అంటూ ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవసరం దేశవ్యాప్తంగా ఉందని చెప్పారు. మణిపూర్, ఈశాన్య రాష్ట్రాల్లో అల్లర్లు, చైనా సరిహద్దు సమస్యలు వంటి కీలక అంశాలను గాలికొదిలేసి, ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసం అమిత్ షా పర్యటిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారికంగా లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. బీసీల స్థితిగతులు మెరుగుపడాలన్నా, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నా కులాల వారీ గణాంకాలు తప్పనిసరి అని స్పష్టంచేశారు. దేశవ్యాప్తంగా పశువులు, గొర్రెల లెక్కలు తీస్తున్న కేంద్రం, కోట్లాది మంది ఓబీసీల లెక్కలు ఎందుకు తీయడం లేదని నిలదీశారు. తెలంగాణ బీజేపీ బీసీ నాయకులు లక్ష్మణ్, బండి సంజయ్, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్ తదితరులు చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేర్చాలని అమిత్ షాపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలనలో రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, దేశవ్యాప్తంగా కుట్రపూరితంగా పేదల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై న్యాయస్థానాలు సైతం గతంలో అక్షింతలు వేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఓటు హక్కు ప్రజల ప్రాథమిక, ప్రజాస్వామిక హక్కు అని, దాన్ని హరించే ప్రయత్నాలను సహించేది లేదన్నారు. రాబోయే రోజుల్లో దేశ ప్రజలే బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక స్మార్ట్ రేషన్ కార్డులు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 30

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8,9,10,11 వార్డులకు సంబంధించిన ప్రజలకు మోత్కులగూడెం లోని రేషన్ షాప్ వద్ద ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు – బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ; ఈ స్మార్ట్ రేషన్ కార్డులు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీకలని అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8, 9, 10, 11 వార్డులకు చెందిన లబ్ధిదారులకు మోత్కులగూడెంలోని రేషన్ షాపు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ప్రజలను ఉద్దేశించి, శాసనసభ ఎన్నికల సమయంలో హస్తం గుర్తుకు ఓటు వేస్తే పేదల బతుకుల్లో మార్పు తీసుకొస్తామని రాహుల్ గాంధీ నేతృత్వంలో, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం పేదల ఆకలి హక్కును గౌరవిస్తోందని కొనియాడారు. గత పదేళ్ల పాలనలో రేషన్ కార్డుల విషయంలో పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వివాహమైన కొత్త జంటలు, పుట్టిన చిన్నారుల పేర్లను రేషన్ కార్డుల్లో చేర్చుకోవడానికి కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నారు. పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించడంలో గత పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శించారని ఆరోపించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో పాలనను చూపిస్తోందని తెలిపారు. నేడు పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు కేవలం రేషన్ సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, పేదల ఆత్మగౌరవానికి గుర్తింపుగా నిలుస్తాయని అన్నారు. తొమ్మిది రకాల భద్రతా లక్షణాలతో, అవినీతికి, దళారుల దోపిడీకి తావులేకుండా ఆధునిక డిజిటల్ సాంకేతికతతో ఈ కార్డులను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని వినియోగించుకోలేక కొందరు ఇతర అవసరాలకు మళ్లించిన పరిస్థితులు ఉండేవని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాణ్యమైన సన్నబియ్యం తినాలనే లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం సరఫరానే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు, మద్దతు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8, 9, 10, 11 వార్డులకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పొనగంటి. విష్ణు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొనగంటి రవీందర్, జమ్మికుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం అశోక్, రాజ కొమురయ్య, యేబుషి ఓదెలు, ఉడుగుల మల్లయ్య, కట్ట దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ మహాధర్నాకు తరలివెళ్తున్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు

రైళ్లు నిరాకరించినా వెనక్కి తగ్గకుండా విమానాలు, బస్సులు, రైళ్లలో ఢిల్లీకి పయనం

నవంబర్ 1న రాంలీలా మైదానంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేస్తాం: డీసీసీ అధ్యక్షురాలు

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో ।
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 30 న్యూస్:

ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల రక్షణ, ఓటు హక్కు కాపాడటమే లక్ష్యంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ), ఇండియా కూటమి పిలుపు మేరకు నవంబర్ 1న న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించనున్న మహా ధర్నాకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళు తున్నాయి . జిల్లాలోని షాద్‌నగర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్, చేవెళ్ల, కల్వకుర్తి నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విమానాలు, ప్రత్యేక బస్సులు, రైళ్ల ద్వారా ఢిల్లీకి బయలుదేరుతున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ, ఢిల్లీ సభకు తెలంగాణ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేందుకు టీపీసీసీ తరపున ప్రత్యేక రైళ్లు కేటాయించాలని కోరినప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు ధోరణితో ప్రత్యేక రైళ్లను నిరాకరించిందని ఆరోపించారు. అయినప్పటికీ కాంగ్రెస్ శ్రేణులు వెనక్కి తగ్గకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఢిల్లీకి చేరుకుంటున్నాయని తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండల,



పట్టణ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఇతర అనుబంధ సంఘాల నాయ కులు ఈ మహాధర్నాలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు నిరసనగా, ప్రజల ఓటు హక్కును పరిరక్షించేందుకు నిర్వహిస్తున్న ఈ ఉద్యమాన్ని విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీ రాంలీలా మైదానంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఐక్యతను, బలాన్ని చాటిచెబుతామని డీసీసీ అధ్యక్షురాలు పేర్కొన్నారు.

చైన్ స్నాచింగ్‌లు చేస్తున్న ఇద్దరు దొంగల అరెస్ట్

- ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చైన్ స్నాచింగ్.

- ఇలాంటి నేరాలకు పాల్పడే వారిని కట్టడి చేయడానికి జిల్లా భాహిష్కరణ, పిడి యాక్ట్ పరిశీలన.



సూర్యాపేట, అక్టోబర్ 30. మీడియా టుడే: పట్టణ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశంలో కేసుల వివరాలు, అరెస్ట్ వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్, వెంట డిఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ వెంకటయ్య ఉన్నారు. కిరాణా షాపుల్లో మహిళలు ఒంటరిగా ఉన్న సమయాన్ని అదునుగా చేసుకొని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సూర్యాపేట పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 4 లక్షల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలు: ూ1: షేక్ ఖాసీం అలియాస్ షన్ను, వయస్సు 23 సంవత్సరాలు, వృత్తి: కార్ డెకరేటర్. బురాన్‌పురం, లెనిన్ నగర్, ఖమ్మం. ఇతనిపై ఖమ్మంలో గంజాయి, దొంగతనం కేసులు ఉన్నాయి. ూ2: తుమ్మాటి భరత్ కుమార్, వయస్సు 24 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఆసుపత్రిలో కంప్యూటర్ ఆపరేటర్, మామిళ్లగూడెం, సాయిబాబా గుడి సమీపంలో, ఖమ్మం. ఇతనిపై ఖమ్మంలో గంజాయి కేసు ఉంది. కేసు వివరాలు ఈ నెల 26వ తేదీన సాయంత్రం 6.45 గంటల సమయంలో సూర్యాపేట పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఒక కిరాణా షాపులో మహిళ ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఇద్దరు వ్యక్తులు సిగరెట్, వాటర్ బాటిల్, సెంటర్ ఫ్రెష్ కావాలని అడిగారు. ఆమె వాటిని ఇచ్చే పనిలో నిమగ్నమైన సమయంలో మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును లాక్కొని మోటార్ సైకిల్‌పై పరారయ్యారు. ఈ ఘటనపై సూర్యాపేట 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదేవిధంగా ఈ నెల 11వ తేదీన కోదాడ పట్టణంలోనూ ఒక కిరాణా షాపులో మహిళ మెడలోని సుమారు రెండు తులాల బంగారు పుస్తెల తాడును ఇదే తరహాలో అపహరించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సూర్యాపేట, కోదాడ పట్టణాల్లో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలకు సంబంధించి పోలీసులు ఆయా ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఇద్దరు అనుమానితులను గుర్తించి, ఆరాతీయగా గతంలో గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించారు. ఈ క్రమంలో అక్టోబర్ 29వ తేదీన పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆదేశాలతో సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద 2 టౌన్ ఎస్ఐ కె. గోపికృష్ణ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఖమ్మం వైపు నుంచి వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి అనుమానాస్పదంగా వ్యవహరించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా రెండు చైన్ స్నాచింగ్ ఘటనల్లో తామే పాల్గొన్నట్లు వెల్లడైంది. నిందితులను ఖమ్మం జిల్లాకు చెందిన షేక్ ఖాసీం అలియాస్ షన్ను (23), తుమ్మాటి భరత్ కుమార్ (24) అలియాస్ భరత్ గా గుర్తించారు. వీరిలో షేక్ ఖాసీంపై యాదాద్రి మోత్కూరు పోలీస్ స్టేషన్ నందు గంజాయి, దొంగతనం కేసులు ఉండగా, తుమ్మాటి భరత్‌పై ఖమ్మం టౌన్ పోలీస్ స్టేషన్, నందు గంజాయి కేసులు ఉన్నాయి. నిందితుల వద్ద సుమారు రూ. 4 లక్షల విలువైన బంగారాన్ని ఖమ్మం పట్టణంలో ముత్తూట్ ఫైనాన్స్ నందు కుదవ పెట్టినట్లు గుర్తించడం జరిగింది. దీనిని స్వాధీన పరుచుకుంటాము, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక కార్యాచరణ సిద్ధం. అలవాటుగా నేరాలు పాల్పడుతూ ప్రజలను ఇబ్బంది చేసే వారిని జిల్లా బహిష్కరణ చేయడం రౌడీ షీట్స్ నమోదు చేయడం, పిడిఎఫ్ నమోదు చేసి ఎక్కువ కాలం జైలుకు పంపడానికి ప్రణాళిక చేయడం జరుగుతుందని, ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది అని ఎస్పి అన్నారు. మహిళలు జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా దుకాణాలు నిర్వహించే వారు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కువ మొత్తంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేశామని అలాగే అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉన్నదని వీటి ఆధారంగా నేరాల అదపు చేయటానికి జిల్లా పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలు ఎక్కువ మొత్తంలో సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సందర్భంగా గుర్తు చేశారు. రెండు కేసులను ఛేదించి నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ గోపి కృష్ణ, రామనరసయ్య, శ్రీరాములు, కొండ రమేష్, నవీన్ లును జిల్లా ఎస్పీ అభినందించారు.

గంగారం గ్రామంలో ప్రతి ఇంటికి
ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి
సర్పంచ్ దేవేందర్ నాయక్

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 30 న్యూస్:



గ్రామంలో వర్షపు నీటిని వృథా కాకుండా భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ గ్రామ ప్రజలకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి పల్లెలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తప్పనిసరిగా తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇళ్ల నుంచి బయటకు వెళ్లే వృథా నీటిని కూడా ఇంకుడు గుంతల్లోకి మళ్లించాలని సూచించారు. రాబోయే రోజుల్లో వర్షపు నీటి కొరత ఏర్పడకుండా, పశువులు, మేకలు తదితర జీవులకు నీటి ఇబ్బందులు కలగకుండా గ్రామంలో నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ఇంకుడు సంపులు నిర్మించుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, విలేజ్ సెక్రటరీ మహేష్, వార్డు సభ్యులు ఎం. ధర్మ, కారోబార్ భాగ్యమ్మ, మంకల్ శ్రీనాథ్, ఎం. శ్రీకాంత్, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ నగర్‌లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విస్తృత పర్యటన

వారం రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి.. డ్రైనేజీ పనులు వెంటనే చేపట్టాలి

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 30 న్యూస్:



మహేశ్వరం నియోజకవర్గంలోని ఎన్టీఆర్ నగర్ డివిజన్ పరిధిలో గల ఎన్టీఆర్ నగర్ ఫేజ్–2, సాయిబాబా నగర్ ప్రాంతాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ పొంగిపొర్లడం, మురుగునీటి సమస్యలు, తాగునీటి సరఫరాలో ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. నీటీబొ ణ+వీ చంద్రు నాయక్‌తో మాట్లాడి వారం రోజుల్లోగా తాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే డ్రైనేజీ సమస్య పరిష్కారానికి +నవీజ ఈఈ కార్తీక్‌తో ఫోన్‌లో మాట్లాడి సుమారు 20 మీటర్ల మేర పైప్‌లైన్ డయామీటర్ పెంచి, పక్కనే ఉన్న నాలాకు అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, మరో 20 రోజుల్లో తిరిగి ఈ ప్రాంతంలో పర్యటిస్తానని, అప్పటిలోగా తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనతో స్థానిక బస్తీ వాసులకు సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయనే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

ఢిల్లీ బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు


- భూపాలపల్లిలో బస్సులకు జెండా ఊపి ర్యాలీని

ప్రారంభించిన డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్



భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 30 భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భూపాలపల్లిలో ఢిల్లీలో నిర్వహించనున్న “ఓటు బచావో -- దేశ్ బచావో” భారీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల బస్సులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా ఢిల్లీలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పట్టణ కాంగ్రెస్ నాయకులు, దేవన్ ప్రేమ్, రాజేష్, సురేష్, కిషోర్, సురేష్, సుభాష్, అశోక్, నవీన్, ప్రసాద్, రత్నాకర్, కౌన్సిలర్లు, రాజు, సాయి, అఖిల్ మండల ఇస్తారీ, జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

పట్టభద్రుల ఓటర్ల నమోదు పారదర్శకంగా నిర్వహించాలి
రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 30

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పట్టభద్రుల ఓటర్ల నమోదు పారదర్శకంగా జరగాలని, తప్పుడు ధృవపత్రాలను సమర్పించినట్లయితే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ పై సమీక్షించారు. ఈ సదర్భంగా సిఈఓ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ల నమోదు సజావుగా నిర్వహించడం జరుగుతుందా అని, పురోగతి పై ఆరా తీసారు. క్షేత్రస్థాయిలో నమోదు ప్రక్రియ పరిశీలనలో బిఎల్ ఓలకు ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. దరఖాస్తు దారులు సమర్పించిన ఫారం 18, డిగ్రీ సర్టిఫికెట్, తత్సంబధమైన ధృవపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి ఓటరుగా నిర్ధారించాలన్నారు. తప్పుడు ధృవపత్రాలను సమర్పించినట్లయితే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, అల్వాల్ ఎంఆర్ఓ రాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 30



జిల్లాలోని జవహర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేపడుతున్న జన సంకల్ప పాదయాత్రలో భాగంగా 4వ రోజు శుక్రవారం శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ చైర్మన్ ఒ ఫౌండర్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మండపంలో ఆయనకు శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. స్వామి వారి ఆశీస్సులతో నేను చేపడుతున్న పోరాటంలో విజయం సాధించి జవహర్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు డంపింగ్ యార్డ్ నుంచి విముక్తి కలిగేలా చూడాలని స్వామివారిని వేడుకున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమల్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్‌లో ఘనంగా రామ్ రాజ్ కాటన్ నూతన షోరూమ్ ప్రారంభోత్సవం

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 30 న్యూస్: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్‌లోని సత్యసాయినగర్, ఆర్సీఐ రోడ్డులో ప్రముఖ భారతీయ సంప్రదాయ వస్త్ర బ్రాండ్ రామ్ రాజ్ కాటన్ నూతన షోరూమ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి ఆమె రిబ్బన్ కట్ చేసి నూతన షోరూమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ రాజ్ సంస్థ జనరల్ మేనేజర్ శైలేంద్ర నాయర్‌తో పాటు ప్రకాష్, గణేష్, సతీష్, రవికుమార్, వెంకటేష్ తదితరులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిజాంపేట-బీదర్ రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలి

దుమ్ము, ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు చిరంజీవి



నిజాంపేట నుంచి బీదర్ వెళ్లే రహదారి పనులను సంబంధిత అధికారులు వెంటనే పూర్తి చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు.రహదారిని తవ్వి పనులు అసంపూర్తిగా వదిలేయడంతో రోడ్డుపై దుమ్ము, ధూళి విపరీతంగా లేస్తోందని, దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఈ రహదారిపై ప్రయాణించే ప్రజలు దుమ్ము కారణంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రజల ఇబ్బందులను అధికారులు వెంటనే గుర్తించి, రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు లక్ష్మణ్, సోయల్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జెండా కర్ర తొలగించి కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్

భూపాలపల్లి/ టేకుమట్ల మీడియా టుడే అక్టోబర్ 30



టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా తొలగించి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంపై ఈరోజు టేకుమట్ల స్టేషన్ ఇంచార్జ్ రాజమౌళి కి ఎంపీడీవో ఆఫీస్ సీనియర్ అపరేటర్ సంపత్ కి పిటిషన్ ఇవ్వడం జరిగింది తదనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవానికి సంబంధించినటువంటి జెండా తీసివేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీ పెట్టడం దుర్మార్గమైన చర్య అని వారు అన్నారు దళితుల ఆత్మగౌరమైనటువంటి జెండా తీసివేయడం ఎంఆర్పిఎస్ నాయకుల మనోభావాలకును కించపరుస్తూ చేస్తున్న చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ దళితుల ఆత్మగౌరవానికి భంగం కలవకుండా మండల అధికారులు చొరవ తీసుకోవాలని వారు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిత్యం దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఈ దాడులను అరికట్టే విషయంలో చట్టపరమైన చర్యలు అధికారులు తీసుకొని ఎడల ఈ మండలంలో ఉన్నటువంటి దళిత సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాం రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ,ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నూతనవధూవరులనుఆశీర్వదించిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవింద రావు



నేలకొండపల్లి అక్టోబర్ 30 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లి మండల పరిధిలోనిబోదులబండ గ్రామానికిచెందినపొట్టపింజరరవి-భవానీలకుమార్తె వివాహం శుక్రవారం నేలకొండపల్లిలోని వ్యవసాయ మార్కెట్ లో జరిగింది. వివాహ వేడుకకు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు హాజరై నూతనవధూవరులు రాజీవ్-అంకిత లకు అక్షింతలువేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, నేలకొండపల్లి గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ కోడిరెక్క వినోద్, అజయ్.తండగ్రామపంచాయతీ సర్పంచ్ తేజావత్ శివాజీ, యువజన నాయకులు మొలఅఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి తావులేకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి

- ప్రభుత్వ ఉద్యోగులకు ఏసీబీ ఆధ్వర్యంలో అవినీతి నిరోధక అవగాహన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 30(మీడియా టుడే):

విజిలెన్స్ అవగాహన వారోత్సవం--2026లో భాగంగా ఐడిఓసి సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఏసీబీ ఆధ్వర్యంలో అవినీతి నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అక్టోబర్ 26 నుంచి నవంబర్ 1 వరకు నిర్వహిస్తున్న ఈ వారోత్సవాల ఇతివృత్తం "సమృద్ధి కోసం సత్యనిష్ఠ" ఈ సందర్భంగా నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువల ప్రాధాన్యతను అధికారులు వివరించారు. ప్రభుత్వ విధుల నిర్వహణలో సత్యనిష్ఠను పాటిస్తూ, అవినీతికి తావులేకుండా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీబీ ఖమ్మం రేంజ్ డీఎస్పీ వై. రమేష్, ఇన్స్పెక్టర్ ఎన్. శేఖర్, ఇతర సిబ్బంది పాల్గొని ఉద్యోగులకు అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పించారు. అనంతరం అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు.ప్రభుత్వ అధికారి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు, ఫిర్యాదులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఏసీబీ తెలంగాణ -- ఫిర్యాదుల వివరాలు..టోల్ ఫ్రీ నంబర్: 1064,ఏసీబీ డీఎస్పీ: 9154388981,ఏసీబీ ప్రధాన కార్యాలయం: 9154388989,వాట్సాప్: 9440446106.

కళా ప్రతిభకు వేదికగా నిలిచిన 'సాధన'

నైపుణ్యాలు, సృజనాత్మకత వ్యక్తీకరణ, అభ్యసన ప్రగతిని చాటిచెప్పిన లలిత, ప్రదర్శన కళల విద్యార్థులు



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 30 :

విద్యార్థుల కళా నైపుణ్యాలు, సృజనాత్మక వ్యక్తీకరణ, అభ్యసన ప్రగతిని ప్రదర్శించడానికి, వర్ధమాన కళా ప్రతిభకు ఒక వేదికగా 'సాధన 2026' నిలిచింది. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ కు చెందిన లలిత, ప్రదర్శన కళల విభాగం శుక్రవారం తమ డాన్స్ స్టూడియోలో సాధన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఐచ్ఛిక కోర్సులుగా వివిధ విభాగాలను అభ్యసిస్తున్న విద్యార్థులు, కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి, నాటకం, దృశ్య కళలలో తమ ప్రగతిని తెలియజేశారు. అధ్యాపకుల మార్గదర్శనం, పర్యవేక్షణలో, విద్యార్థులు బృందాలుగా ఏర్పడి, తమ శిక్షణ ద్వారా పెంపొందించుకున్న నైపుణ్యాలు, జ్ఞానం, కళాత్మక భావాలను ప్రదర్శించారు. ఈ సంగీత ప్రదర్శనలకు మృదంగంపై చంద్రకాంత్, వయోలిన్ పై వాసు శాస్త్రి సహకారం అందించారు. వాయిద్య సహకారంతో విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రదర్శనలు ఇచ్చే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమంలోని ఒక ముఖ్యమైన అంశం. ఈ అనుభవం విద్యార్థులకు వేదిక ప్రదర్శనల గురించి విలువైన అవగాహనను అందించడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం, సంగీత సమన్వయం, నృత్య ప్రదర్శనలకు తోడుగా పాడటానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి సహాయపడింది. సాధన 2026, విద్యార్థులు తమ కళాత్మక సామర్థ్యాలను ప్రత్యక్ష ప్రేక్షకుల ముందు ప్రదర్శించే మొదటి అనుభవాన్ని పొందడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది. ఇది వారి కళా ప్రస్థానంలో ఒక కీలక మైలురాయిగా గుర్తింపు పొందడమే గాక, ఈ కార్యక్రమం వారి మధ్యంతర మూల్యాంకనంలో భాగంగా కూడా ఉంది. ఇది వారి అభ్యసన ఫలితాలు, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు, ప్రదర్శన సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఒక అవకాశాన్ని అందించింది. ఇందులో పాల్గొన్న వారి అంకితభావం, ఉత్సాహం, కళాత్మక ఎదుగుదలను ప్రతిబింబిస్తూ, ఈ ప్రదర్శనలు అధ్యాపక బృందం, తోటి కళా విద్యార్థుల నుంచి ప్రోత్సాహకరమైన ప్రశంసలను అందుకున్నాయి. మొత్తంగా, సాధన 2026 వివిధ రంగాల అభ్యసనం, సృజనాత్మక అన్వేషణ, వర్ధమాన కళా ప్రతిభకు ఒక వేదుకగా నిలిచింది. అనుభవపూర్వక అభ్యసనం, కళాత్మక సాధన ద్వారా అర్థవంతమైన ప్రదర్శన అవకాశాలను అందించడానికి, తదుపరి తరం కళాకారులను ప్రోత్సహించడానికి గీతం నిబద్ధతను ఈ కార్యక్రమం పునరుద్ఘాటించింది.

ఏకలవ్య పాఠశాలలో లోపాలపై కలెక్టర్ ఆగ్రహం

- కుళ్లిన కూరగాయలు, అపరిశుభ్రతపై అసంతృప్తి.. ప్రిన్సిపాల్‌కు మెమో జారీ చేయాలని ఆదేశం.

భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 30(మీడియా టుడే):

గుండాల మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం విస్తృతంగా పర్యటించి భూ రీ సర్వే పనులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏకలవ్య పాఠశాలలో పారిశుద్ధ్యం, ఆహార పదార్థాల నిల్వ, భోజన నాణ్యతలో లోపాలు గుర్తించి అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వంట మనిషిని విధుల నుంచి తొలగించాలని, ప్రిన్సిపాల్‌కు మెమో జారీ చేయాలని ఆదేశించారు.పాఠశాల తనిఖీలో తరగతి సమయాల్లో విద్యార్థులు తరగతి గదుల్లో లేకపోవడంపై కలెక్టర్ ప్రశ్నించారు. విద్యాభ్యాసానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, సాంస్కృతిక కార్యక్రమాలను సెలవు రోజుల్లో నిర్వహించాలని సూచించారు. మరుగుదొడ్ల అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటశాల, స్టోర్ రూమ్‌లో కుళ్లిన బంగాళాదుంపలు, చీమలు పట్టిన పంచదారను గుర్తించారు. భోజనంలో సాంబార్, రసం నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం బిర్యానీ అందించాల్సి ఉండగా, దానికి అనుగుణంగా భోజనం సిద్ధం చేయకపోవడాన్ని తప్పుబట్టారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని స్పష్టం చేశారు.అంతకుముందు గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అత్యవసర వైద్య అవసరాలకు ఉపయోగించే సిరంజీలు అందుబాటులో లేకపోవడంపై వైద్యులను ప్రశ్నించారు. అవసరమైన మందులు, వైద్య పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఇన్‌పేషెంట్ వార్డులో రోగులతో మాట్లాడి వైద్య సేవలు, మందులు, భోజన సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.గుండాల రెవెన్యూ పరిధిలో భూ రీ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ ఇప్పటివరకు 950 ఎకరాల్లో సర్వే పూర్తయినట్లు తెలుసుకున్నారు. మొత్తం 10,390 ఎకరాల్లో 6,694 ఎకరాలు అటవీ భూములుగా ఉండగా, మిగిలిన భూముల్లో సర్వే



కొనసాగుతోంది. రైతుల సమక్షంలోనే భూముల హద్దులు నిర్ధారించి, వారి వివరాలు, అభ్యంతరాలను రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. సర్వే పూర్తయిన భూములకు హద్దు రాళ్లు ఏర్పాటు చేసి, నవంబర్ 15లోగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో సర్పంచ్ రాధా, తహసీల్దార్ సంగీత, ఎంపీడీవో బాలరాజు, ఎంఈఓ పార్వతి, ఎంపీవో త్రిలోక్, సర్వేయర్ శివకృష్ణ, వైద్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రంను సందర్శించిన కలెక్టర్

సమీకృత సేంద్రియ సాగు విధానం భేష్ - ఆదర్శ రైతు నవీన్ కుమార్ కృషిని అభినందించిన జిల్లా పాలనాధికారి

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటితో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు హితవు

నీటి సంరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపు

నిజామాబాదు అక్టోబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి):


ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడులు సాధించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు, సేంద్రియ వ్యవసాయం, సమీకృత పంటల సాగు విధానాలను అవలంభించడం ద్వారా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు రైతులు ఆర్థికంగా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని హితవు పలికారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆర్మీ మాజీ ఉద్యోగి సీహెచ్.నవీన్ కుమార్ 'జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్' పేరిట నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో అమలు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, సమీకృత పంటల సాగు విధానాలను స్వయంగా పరిశీలించి, ఆదర్శ రైతు నవీన్ కుమార్ చేస్తున్న వినూత్న ప్రయోగాలను, కృషిని అభినందించారు.క్షేత్రంలో ఆకు కూరలు, వివిధ రకాల కూరగాయలు, పూల తోటలు, పండ్ల మొక్కలు, గానుగ, ఆయిల్‌పామ్, అరటి, కొబ్బరి సాగుతో పాటు చేపల పెంపకం, నాటుకోళ్ల పెంపకం వంటి విభిన్న వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలతో వివిధ ఉత్పత్తులను స్వయంగా తయారు చేసి, ఆన్‌లైన్ వేదికల ద్వారా విక్రయాలు చేపడుతున్న విధానాన్ని ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం చేపడుతూ, వాటి పేడ, మూత్రంతో జీవామృతం తయారు చేసి పంటలకు వినియోగిస్తున్న విధానం, భూగర్భ జలాల పెంపు కోసం వర్షపు నీటి సంరక్షణకు వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవడం వంటి వాటిని గమనించిన కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్మీలో దేశానికి సేవలందించిన అనంతరం వ్యవసాయ రంగంలోకి అడుగుపెట్టి, ఆధునిక సాంకేతికతను సేంద్రియ వ్యవసాయంతో సమన్వయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న నవీన్ కుమార్‌ను ఇతర రైతులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత ఎల్‌నినో ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై శెనగ, మినుములు వంటి పప్పు దినుసు పంటల సాగుకు అవసరమైన విత్తనాలను రాయితీపై అందిస్తున్నామని అన్నారు. అనంతరం ఆదర్శ రైతు నవీన్ కుమార్ తన వ్యవసాయ అనుభవాలను, సేంద్రియ సమీకృత వ్యవసాయంలో అనుసరిస్తున్న విధానాలను కలెక్టర్‌కు వివరించారు. నవీన్



కుమార్ మాతృమూర్తి పుష్ప సైతం సేంద్రీయ సాగులో భాగస్వామ్యం అవుతూ ఎంతో అవగాహన కలిగి ఉండడం పట్ల కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ తరహా వ్యవసాయ పద్ధతులపై ఇతర రైతులకు కూడా అవగాహన కల్పించేందుకు వారిని ఇక్కడికి క్షేత్ర సందర్శనకు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. నవీన్ కుమార్, అతని కుటుంబ సభ్యులు వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకుంటూ, ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ వ్యవసాయంపై తోటి అన్నదాతల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. తక్కువ నీటి వినియోగం, సేంద్రియ సాగు, సమీకృత వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణపై రైతులకు ఆదర్శంగా నిలిచేలా జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రం ఉందని, జిల్లాలో ఇప్పటివరకు తాను జరిపిన క్షేత్ర సందర్శనలో ఇది తనకు ఎంతో సంతృప్తి కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, తహసీల్దార్ దత్తాద్రి, రైతులు పాల్గొన్నారు .

కేంద్ర ప్రభుత్వపథకాలను సద్వినియోగం చేసుకోండి

చేతివృత్తులనుకాపాడుకోవాలి -పాలేరుబీజేపీ ఇన్‌ఛార్జ్ నున్నా రవికుమార్



నేలకొండపల్లి అక్టోబర్ 30 మీడియా టుడే ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్ చెప్పారు. శుక్రవారం నేలకొండపల్లి మండలపరిధిలోనిరాయగూడెం గ్రామంలో పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పనిముట్లు లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నున్నా రవికుమార్ లబ్ధిదారులకు శాలువా కప్పి ఘన సన్మా నించారు. రవికుమార్ మాట్లాడుతూ చేతివృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమనిచెప్పారు.రాయగూడెం గ్రామంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద ఎంపికైన లబ్ధిదారులను ఆయనఆయన ఘనంగా సత్కరించారు.లబ్ధిదారులైన ముక్కపాటి శ్రీనివాసరావు, గోగుల రాము, వడ్డేబోయిన నాగరాజు, సూరేపల్లి నరేందర్, ములకలపల్లి సుందరమ్మ, పాతకోటి మానసమ్మలకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. శతాబ్దాలుగా సమాజానికి వెన్నెముకగా నిలుస్తున్న చేతివృత్తుల కళాకారులను, శ్రామికులను ఆదుకోవాలని ఉద్దేశంతోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా 'పీఎం విశ్వకర్మ యోజన'ను ప్రవేశపెట్టారని ఆయన చెప్పారు.సాంప్రదాయ వృత్తులను కాపాడుకుంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు స్వయం సమృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడుకోటిహనుమంతరావుజిల్లా నాయకులు రాయల మురళీకృష్ణ,యువ మోర్చా నాయకులు ఎలిగేటి వెంకటేష్, కాలంగి వెంకటేశ్వర్లు,సూరేపెల్లి ప్రసాద్ కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

విబిజి రామ్ జీ పనులు సమర్థవంతంగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం

మీడియా టుడే సబ్ ఎడిటర్:అక్టోబర్ 30, 2026

విబిజి రామ్ జీ పనులు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ లోకేశ్వరం మండలం అర్లి - గొడిసెర గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విబిజి రామ్ జీ కింద గ్రామంలో ప్రతి ఒక్కరు ఉపాధి పొందాలని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు జాబ్ కార్డులు కలిగి ఉన్న వారిని కూలి పనులకు వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. విబిజి రామ్ జీ కార్యక్రమం కింద విస్తృతంగా నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. నీటి సంరక్షణ చర్యల వల్ల భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామంలో స్వాధ్యాయి వృక్ష మందిరానికి స్థలం కేటాయింపు అంశంపై స్థానికులతో మాట్లాడారు. వృక్ష మందిరం కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సంబంధిత వ్యక్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, లీజు, ఇతర మార్గాల ద్వారా వృక్షాలు నాటేందుకు స్థలాన్ని కేటాయించే అంశంపై అధికారులకు సూచనలు చేశారు. సంబంధిత స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సదరు ప్రాంతంలో గ్రావెల్, స్టోన్ మెటీరియల్ ఉన్నదేమో తెలుసుకునేందుకు మైనింగ్ అధికారుల ద్వారా వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యారావు, సర్పంచ్ జంగం ప్రసన్న, గ్రామస్తులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా :నర్సాపూర్ మండలం
మీడియా టుడే అక్టోబర్ 30, 2026

రోజువారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సాపూర్ (జి) మండలం చాక్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన భూముల రీ సర్వే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం రీ సర్వే చేయాల్సిన భూమి, పట్టా భూములు, ఎస్ఆర్ఎస్పీ భూములు, తదితర భూముల వివరాలు అడిగారు. భూముల హద్దుల గుర్తింపు పక్కాగా ఉండాలన్నారు. రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సర్వే బృందం మొత్తం సభ్యుల పర్యవేక్షణలో, సంబంధిత రైతుల సమక్షంలో మాత్రమే సర్వే చేపట్టాలన్నారు. నిర్ణీత గడువులోగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియ చేపట్టే సిబ్బంది తప్పనిసరి ఎండ నుండి రక్షణ పొందేలా టోపీలు ధరించాలని సూచించారు. తాగునీరు తగినంత అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు, రైతుల పరస్పర సమన్వయంతో రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. స్థానిక రైతుతో మాట్లాడుతూ, ఆయన సాగు చేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి కొరత అంశాలను బేరీజు వేసుకొని తక్కువ నీటితో పండే పంటలు మాత్రమే పండించాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రంలో పంట కుంటలు (ఫామ్ పాండ్) లు నిర్మించుకోవాలని అన్నారు. పంట కుంటల నిర్మాణంతో భవిష్యత్తులో నీటి ఇబ్బందులు కలగకుండా ఉంటాయని చెప్పారు. రైతులు తమ పంట పొలాలలో పంట కుంటలు నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, సర్వేయర్ విలాస్, సర్పంచ్ సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్స్‌ను విద్యాశాఖలో విలీనం చేయాలి

010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ఉపాధ్యాయుల నిరసన



త్రిపురారం అక్టోబర్ 30 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం మండలం కంపసాగర్‌లోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మల్లికంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మోడల్ స్కూల్స్‌ను ఆంధ్రప్రదేశ్ తరహాలో విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. 2021 నుంచి పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రెగ్యులర్, అవర్లీ బేస్డ్, వొకేషనల్ ఉపాధ్యాయులతో పాటు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, అక్టోబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి)

బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని వసుంధర ఆసుపత్రి వెనుక ప్రాంతంలో శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడి నుంచి హబీబ్‌నగర్‌కు వెళ్లే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు నెమ్మదిగా సాగుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మంజూరైన రోడ్లపై కొందరు మట్టి పోసి నాయకుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇలాంటి వ్యవహారాలను ప్రోత్సహించవద్దని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ వెంకటేష్ చౌదరి, మూసాపేట డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ఆనందరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నషా ముక్త్ భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా కోదాడ కు చేరుకున్న శ్రీమతి విజయ లక్ష్మి సైకిల్ యాత్ర

కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో


నషా ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన సదస్సు

విద్యార్థినులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కోదాడ, అక్టోబర్ 30 (మీడియా టుడే)–:

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి.

విద్యార్థులు, యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ‘నషా ముక్త్ భారత్ అభియాన్’ జాతీయ సైకిల్ యాత్రలో భాగంగా శ్రీమతి ఐ. విజయలక్ష్మి శుక్రవారం కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాల గురించి వివరించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల విద్యార్థుల భవిష్యత్తు, విద్యాభ్యాసం, కుటుంబ జీవితం తీవ్రంగా ప్రభావితమ వుతాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.భీమవరం నుంచి న్యూఢిల్లీ వరకు కొనసాగుతున్న ఈ జాతీయ సైకిల్ యాత్ర ద్వారా మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ యాత్ర 2026 అక్టోబర్ 29 నుంచి నవంబర్ 15 వరకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల మీదుగా కొనసాగనుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు, సమాజంలోని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి యువత కృషి చేయాలనే సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ మాట్లాడుతూ, 62 సంవత్సరాలు వయసు లో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అల్లూరి సీతారామ రాజు జిల్లా భీమవరం నుండి న్యూ ఢిల్లీ వరకు మాదకద్రవ్యాల నివారణ కోసం సైకిల్ యాత్ర చేయటం చాలా అభినందనీయమని ప్రశంసించారు. కోదాడ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థినులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆరుపదుల వయసులో కూడా విజయలక్ష్మి గారి సైకిల్ యాత్రను విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో వివిధ విభాగాధిపతులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు.

చట్టాలపై అవగాహన కలిగి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి

ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమర్.



కోదాడ, అక్టోబర్ 30 (మీడియా టుడే)–:

కోదాడ పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జడ్జి ఉమర్ మాట్లాడుతూ విద్యార్థులు పోక్సో చట్టం–2012పై అవగాహన కలిగి ఉండాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లను గుర్తించి అప్రమత్తంగా మెలగాలని సూచించారు. రాజ్యాంగంలోని ప్రాథమిక విధులు, చట్టాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. గట్ల నరసింహారావు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేనని, తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, లాయర్లు సీతారామరాజు, కన్నన్ సాబ్, పెద్దబాబు, నవీన్ కుమార్, సామ, హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో కలకలం.. హాస్టల్ కూరలో బల్లి!

నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థుల డిమాండ్



కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ మంజీర హాస్టల్‌లో విద్యార్థులకు వడ్డించిన కూరలో బల్లి కనిపించడం కలకలం రేపింది. గురువారం రాత్రి భోజనం చేసేందుకు వెళ్లిన విద్యార్థులకు కూరలో బల్లి కనిపించడంతో ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే విద్యార్థులు తమ సెల్‌ఫోన్లలో వీడియోలు చిత్రీకరించారు. తినే ఆహారంలో బల్లి కనిపించడంతో విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లో భోజన నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హాస్టల్ నిర్వాహకులు, సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

దళిత, గిరిజన జర్నలిస్టుల గొంతు నొక్కితే సహించేది లేదు!

- అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాల కేటాయింపులో సామాజిక న్యాయం పాటించాలి

- జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు

- సంఘాన్ని బలోపేతం చేసి త్వరలో ద్వితీయ మహాసభలు నిర్వహిస్తాం: అధ్యక్షుడు కాదేపురం గంగన్న



మీడియా టుడే, హైదరాబాద్, అక్టోబర్ 30:

దళిత, గిరిజన జర్నలిస్టులపై దాడులు, వివక్ష, అన్యాయాలకు పాల్పడితే సహించేది లేదని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాదేపురం గంగన్న స్పష్టం చేశారు. సమాజంలోని అణగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని పద్మిని హోటల్‌లో నిర్వహించిన అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి గంగన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత, గిరిజన జర్నలిస్టులు వృత్తిపరంగా అనేక ఇబ్బందులు, వివక్షను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం జర్నలిస్టుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం దారుణం

ఇటీవల సిరిసిల్లాకు చెందిన ఇద్దరు జర్నలిస్టులపై కరీంనగర్ పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని గంగన్న అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన పోలీసు సిబ్బందిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు, వేధింపులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లాల వారీగా సంఘం విస్తరణ

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత, గిరిజన జర్నలిస్టులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా కమిటీలు లేని ప్రాంతాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసి, సంఘ నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. అనంతరం త్వరలోనే రాష్ట్ర ద్వితీయ మహాసభలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాల కోసం పోరాటం

ప్రభుత్వం జర్నలిస్టులకు అందించే అక్రిడిటేషన్ల జారీలో దళిత, గిరిజన జర్నలిస్టులకు తగిన న్యాయం జరగడం లేదని గంగన్న ఆరోపించారు. అక్రిడిటేషన్ కమిటీల్లో ఆయా సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం కూడా సమస్యకు కారణమని అభిప్రాయపడ్డారు. అర్హత కలిగిన ప్రతి దళిత, గిరిజన జర్నలిస్టుకు అక్రిడిటేషన్‌తో పాటు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు తమ సంఘం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం గతంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించినప్పటికీ ప్రభుత్వ వైఖరిలో ఆశించిన మార్పు కనిపించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు, అక్రిడిటేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం వంటి అంశాలపై స్పష్టమైన విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సంఘం ఐక్యంగా పోరాడుతుందని, తమ డిమాండ్ల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమ కార్యాచరణను మరింత విస్తరిస్తామని గంగన్న హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక నాయకుడు అరెల్లి మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి, తెడ్డు సాయిలు, చుంచు బాబు, సంయుక్త కార్యదర్శి ఈరోళ్ల పురుషోత్తం, ఆర్గనైజింగ్ కార్యదర్శి అరుణ్, ఉత్సవ కమిటీ రాష్ట్ర చైర్మన్ ఏళ్ల సంతోష్ కుమార్, ఉత్సవ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ ఇడపాక సురేష్, నాయకులు వెంకన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఐకు మాదిగ జేఏసీ,ఎమ్మార్పీఎస్ నాయకుల ఘన సన్మానం

కొత్తగూడెం ,అక్టోబర్ 30(మీడియా టుడే):



కొత్తగూడెం పట్టణ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సముద్రాల జితేందర్‌ను మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు సిద్దెల తిరుమలరావు, డీసీసీ మాజీ డైరెక్టర్ బోయిళ్ల రమణయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోయిళ్ల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ జితేందర్‌కు శాలువా కప్పి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సిద్దెల తిరుమలరావు మాట్లాడుతూ.. పోలీసు విధుల పట్ల అంకితభావం, నిబద్ధతతో పాటు సేవాగుణం కలిగిన అధికారిగా జితేందర్ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. గతంలో కొత్తగూడెం, మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా, జిల్లా సైబర్ క్రైమ్ విభాగంలో వివిధ బాధ్యతలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. పోలీసు శాఖలో వివిధ హోదాల్లో ఆయన అందించిన సేవలు అభినందనీయమని, విధుల పట్ల ఆయన నిబద్ధత ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు మహా పాదయాత్రకు OBC మోర్చా సంఘీభావం

కూకట్‌పల్లి, అక్టోబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి)



జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే ప్రజల డిమాండ్‌కు మద్దతుగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేపట్టిన మహా పాదయాత్ర మూడో రోజు కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా కూకట్‌పల్లి నియోజకవర్గ కన్వీనర్ వినోద్ కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ యాదగిరి, బాలాజీనగర్ డివిజన్ ఓబీసీ మోర్చా కన్వీనర్ ప్రేమ్, జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం ప్రజల తరఫున చేపట్టిన ఈ పాదయాత్రకు తమ మద్దతు తెలియజేశారు.

సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3.50 లక్షల ఆర్థిక సహాయం అందజేత మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్యే

కూకట్‌పల్లి, అక్టోబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్‌కు చెందిన బెల్లంకొండ రమణయ్య (తండ్రి బెల్లంకొండ చిన్న వెంకటయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.3,50,000 ఆర్థిక సహాయం చెక్కును శుక్రవారం కూకట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడికి చెక్కును అందించి, ఆర్థిక సహాయం ద్వారా కుటుంబానికి కొంత ఊరట లభిస్తుందని తెలిపారు.

కూకట్‌పల్లిలో VASTLY BAKE HOUSE ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



కూకట్‌పల్లి, అక్టోబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎూఎూఓ దీూఖజు ఎూఖూజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన మేనకోడలు ఏర్పాటు చేసిన నూతన వ్యాపార సంస్థను ప్రారంభించి, నిర్వాహకులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ వినియోగదారుల ఆదరణ పొందుతూ వ్యాపార రంగంలో మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. నూతన వ్యాపార సంస్థల స్థాపనతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, యువత వ్యాపార రంగంలో రాణించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవ్ రావు, క్రిస్టియన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ మేకల మైఖేల్, కొండల్ రెడ్డి, ఏఎంసీ పనింద్ర కుమార్, మాజీ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, బాలాజీనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్యాణ్ బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రాగునీటిని వృథా చేయొద్దు

ప్రతి నీటి బొట్టును సంరక్షించాలి! - జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

కౌడిపల్లి మీడియా టుడే అక్టోబర్ 30



ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలి.. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా భవిష్యత్తులో త్రాగునీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, ఎంపీడీవోతో కలిసి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, వీబీజీ రామ్ జీ ఉపాధి హామీ పనుల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం వల్ల త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో నీటి వనరుల లభ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, భవిష్యత్తులో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని అధికారులకు తెలిపారు. నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి, రెండవ విడతలకు సంబంధించిన ఇళ్ల నిర్మాణాల గ్రౌండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి, వారికి అవగాహన కల్పిస్తూ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని సూచించారు. అధికారుల సలహాలు, సూచనలతో తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు.వీబీజీ రామ్ జీ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో వివిధ రకాల పనులు చేపట్టేందుకు అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు మరింత ఉపాధి కల్పించేలా పనులను విస్తృతంగా చేపట్టాలని, ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, శ్రీనివాస్,స్థానిక సర్పంచ్, శివానందరెడ్డి సెక్రెటరీ నరహరి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 30 :

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిరసన చేపట్టే ముందు అమిత్ షా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై పోరాటం తప్పదు. జాతీయ జనగణనలో వెంటనే బీసీ కులగణనను చేర్చాలి ప్రభుత్వ భూముల పరిరక్షణ చారిత్రాత్మక విజయంతెలంగాణ ప్రభుత్వ న్యాయ పోరాటం ఫలించి వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా దక్కడంపై ముఖ్యమంత్రి కి, న్యాయ వ్యవస్థకు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ప్రజల పక్షాన అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.గాంధీ భవన్ లో మీడియా తో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఓట్ బచావో- దేశ్ బచావో' నినాదంతో ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొనేందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నుంచి మండల, బ్లాక్ అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్లు, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్లు సహా ముఖ్య నాయకులందరూ ఢిల్లీకి తరలివెళ్లారన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనపై స్పందిస్తూ దేశ హోంమంత్రిగా హైదరాబాద్‌కు ఎవరైనా రావచ్చు, అనుమతులు ఇస్తామని, కానీ రాజకీయంగా కొన్ని సూటి ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పట్ల, తెలంగాణ అమరవీరుల త్యాగాల పట్ల గతంలో పార్లమెంటు సాక్షిగా అవమానకరంగా మాట్లాడినందుకు అమిత్ షా, ప్రధాని మోదీలు తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ఓట్ చోర్-గద్దీ చోడ్ అంటూ ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవసరం దేశవ్యాప్తంగా ఉందని చెప్పారు. మణిపూర్, ఈశాన్య రాష్ట్రాల్లో అల్లర్లు, చైనా సరిహద్దు సమస్యలు వంటి కీలక అంశాలను గాలికొదిలేసి, ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసం అమిత్ షా పర్యటిస్తున్నారని విమర్శించారు.తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారికంగా లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. బీసీల స్థితిగతులు మెరుగుపడాలన్నా, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నా కులాల వారీ గణాంకాలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పశువులు, గొర్రెల లెక్కలు తీస్తున్న కేంద్రం, కోట్లాది మంది ఓబీసీల లెక్కలు ఎందుకు తీయడం లేదని నిలదీశారు. తెలంగాణ బీజేపీ బీసీ నాయకులు లక్ష్మణ్, బండి సంజయ్, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్ తదితరులు చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేర్చాలని అమిత్ షాపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

దేశానికి "జై జవాన్- జై కిసాన్ " రెండు కళ్లు

మోదీకి సైనికులు, రైతులు అంటే పిచ్చి ఇష్టం-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 30 :

వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నిర్వహించిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశానికి జై జవాన్, జై కిసాన్ రెండు కళ్లుమోదీకి సైనికులు, రైతులంటే పిచ్చి ఇష్టం2014తో పోలిస్తే వ్యవసాయ బడ్జెట్ 5 రెట్లు పెంపు. రైతును రారాజు చేయడమే మోదీ లక్ష్యంఅందులో భాగంగానే రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని జమ చేస్తున్నాం. ఇప్పటి వరకు 23 విడతలుగా రూ. 4 లక్షల 47 వేల కోట్లు జమ చేశాంశుక్రవారం 9.34 కోట్ల మంది రైతుల ఖాతాల్లో మరో రూ.18,690 కోట్లు జమ చేస్తున్నాం.తెలంగాణలో 30 లక్షల మందికిపైగా రైతులకు లబ్ధి చేకూరుస్తున్నాంకిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును 92 శాతం మంది రైతులు వ్యవసాయానికే ఖర్చు చేస్తున్నారు. దీనివల్ల 85 శాతం మంది రైతుల ఆదాయం పెరిగిందిరైతు ఏడాది ఆదాయం ఐటీ ఎంప్లాయి నెల జీతంకంటే తక్కువేరైతుల అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుంది. ఎరువుల సబ్సిడీ కోసమే 12 లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నంమోదీ ఇచ్చే సబ్సిడీతో రైతులకు ఎకరాకు 18 వేలు ఆదా అవుతోంది. తెలంగాణలోనూ దాదాపు 40 లక్షల మందికి కిసాన్ క్రెడిట్ కార్డులిచ్చినం50 వేల కోట్ల రుణాలు అందించినం.1 కోటి 10 లక్షల సాయిల్ హెల్త్ కార్డులు అందించినంకాంగ్రెస్ పాలనలో తిండి గింజలు లేక ఇతర దేశాల నుండి బియ్యం గింజలను దిగుమతి చేసుకునే దుస్థితి. మోదీ నిరంతర క్రుషి, శాస్త్రవేత్తల నిరంతర పరిశోధనలవల్లే వరి ఎగుమతుల్లో ఇండియా ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచిందిరైతులకు తల్లి మోదీ..తండ్రి ఐకార్-ఐఐఆర్ఆర్ వంటి వ్యవసాయ శాస్త్రవేత్తలుహైదరాబాద్ అంటే ఐటీయే కాదు,



ఐకార్-ఐఐఆర్ఆర్ ఐకాన్ గా మారింది. ఎల్ నినో తో దేశవ్యాప్తంగా కరువొచ్చిందితెలంగాణలో 11 లక్షల ఎకరాల్లో పంట వేయలేదుఈ సీజన్ లో దాదాపు 20 వేల కోట్ల రూపాయల పంట నష్టం వాటిల్లిందని అంచనా..రాష్ట్రంలో ఇంకా చాలా మండలాలను కరువు జాబితాలో చేర్చాలి.

కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపో
: మీడియా టుడే , అక్టోబర్ 30 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాల మెరుగుదల మరియు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహార పథకం కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. కరీంనగర్‌లోని ఏఎంసీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీకృత వంటశాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అప్పటి నుంచి హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ కేంద్రీకృత వంటశాల ద్వారా అల్పాహారాన్ని సిద్ధం చేసి పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు.సెప్టెంబర్ 16వ న ప్రారంభమైన ఈ పథకం ప్రస్తుతం జిల్లాలోని ఏడు మండలాల్లో ఉన్న ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు మోడల్ పాఠశాలల్లో విజయవంతంగా అమలవుతోంది. ఈ పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థుల హాజరు శాతంలో మెరుగుదల కనిపిస్తోంది. ఉదయం వేళల్లో విద్యార్థులకు అల్పాహారం అందించడం వల్ల వారు ఉత్సాహంగా పాఠశాలలకు హాజరుకావడానికి, తరగతి గదుల్లో ఏకాగ్రతతో విద్యను అభ్యసించడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతోంది. విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అల్పాహార పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఆహార పదార్థాల నాణ్యత, పోషక విలువలు, పరిశుభ్రత, సురక్షితమైన ఆహార తయారీ మరియు సమయానికి పాఠశాలలకు అల్పాహారం చేరవేయడం వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. కేంద్రీకృత వంటశాల నుంచి పాఠశాలల వరకు సమర్థవంతమైన లాజిస్టిక్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.ఈ పథకం ద్వారా విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడంతో పాటు, పాఠశాలల పట్ల విద్యార్థులు మరియు తల్లిదండ్రుల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించవచ్చు. తద్వారా విద్యార్థుల క్రమబద్ధమైన హాజరు, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెరుగుదల, డ్రాప్‌అవుట్ల తగ్గింపు మరియు విద్యా ఫలితాల మెరుగుదలకు దోహదపడుతుంది.ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించే చర్యల్లో భాగంగా వచ్చే సోమవారం నుంచి తిమ్మాపూర్ మండలంలో కూడా అల్పాహార పంపిణీ ప్రారంభించనున్నారు.ఈ నెలాఖరులోగా కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ పథకాన్ని అమలు చేయడానికి జిల్లా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.విద్యార్థుల ఆరోగ్యం, విద్య మరియు ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాలకు విస్తరించి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన అల్పాహారం అందించడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ, సంబంధిత అధికారులు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తున్నారు.


ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ.. రూ.67.75 లక్షలతో ఐదు అదనపు తరగతి గదులు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో నిధుల మంజూరు

- నాబార్డు ఆర్ఐడీఎఫ్ పథకం కింద నిర్మాణ పనులకు ఆమోదం

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 30:

ఉప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) అభివృద్ధికి మరో ముందడుగు పడింది. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించే లక్ష్యంతో ఐదు అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.67.75 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేసిన కృషితో ఈ నిధులు మంజూరైనట్లు వెల్లడించారు.నాబార్డు ఆర్ఐడీఎఫ్-28 పథకం కింద పాఠశాల కోడ్ 36210990201కు ఈ నిధులను కేటాయించారు. అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మరింత మెరుగైన బోధనా వాతావరణం అందుబాటులోకి రావడంతో పాటు పాఠశాలలో తరగతి గదుల కొరత తగ్గనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిధుల మంజూరుకు సహకరించిన ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.



జై భీమ్ కాలనీకి తాగునీటి భరోసా

11 కుటుంబాల కోసం కమ్యూనిటీ బోర్‌వెల్ ఏర్పాటు

మహిళలకు తప్పిన నీటి కష్టాలు.. కూలి పనులకు వెళ్లేందుకు అవకాశం



తానూర్, అక్టోబర్ 30( ):

ఏళ్ల తరబడి తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న తానూర్ మండలంలోని హిప్పెల్లి గ్రామంలోని జై భీమ్ కాలనీ వాసులకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. గ్రామ పరిధిలోని ఈ కాలనీలో 11 కుటుంబాల నీటి అవసరాలను తీర్చేందుకు గ్రామ పంచాయతీ, గ్రామ సంఘం, మహిళా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని వాష్ ప్రాజెక్టు సంయుక్త సహకారంతో కమ్యూనిటీ బోర్‌వెల్ ఏర్పాటు చేశారు. దీనిని శుక్రవారం ప్రారంభించారు.

నీటి కోసం కిలోమీటర్ల దూరం...

కాలనీలో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో మహిళలు ప్రతిరోజూ 200 నుంచి 300 మీటర్ల దూరం వెళ్లి నీటిని తీసుకురావాల్సి వచ్చేది. కుటుంబ అవసరాల కోసం నీటిని సేకరించడంలోనే ఎక్కువ సమయం, శ్రమ వెచ్చించాల్సి రావడంతో కొంతమంది మహిళలు కూలి పనులకు వెళ్లలేక ఉపాధి అవకాశాలను కోల్పోయేవారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు 11 కుటుంబాలతో సమావేశమై వారి అవసరాలు, ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందించారు.

రూ.60 వేలతో నీటి వసతుల కల్పన...

కాలనీవాసుల సమస్యను గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకెళ్లగా సర్పంచ్ గంగాసాగర స్పందించి కమ్యూనిటీ బోర్‌వెల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. మరోవైపు గ్రామ సంఘం ద్వారా 11 కుటుంబాలకు రూ.30 వేల వాష్ రుణం మంజూరు చేశారు. వాటర్ ఆర్ట్ సహకారంతో అమలవుతున్న వాష్ ప్రాజెక్టు ద్వారా మరో రూ.30 వేల ఆర్థిక సహకారం అందించారు. ఈ నిధులను నీటి నిల్వ ట్యాంకులు, పైపులైన్ల ఏర్పాటుకు వినియోగించేలా చర్యలు చేపట్టారు.

మహిళల సమయం ఆదా.. ఉపాధికి వెసులుబాటు...

కమ్యూనిటీ బోర్‌వెల్ అందుబాటులోకి రావడంతో 11 కుటుంబాలకు నీటి సౌకర్యం మెరుగుపడనుంది. మహిళలు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన అవసరం తగ్గనుంది. తద్వారా వారి సమయం శ్రమ ఆదా కావడంతో పాటు కూలి పనులకు సకాలంలో వెళ్లి కుటుంబ ఆదాయానికి తోడ్పడే అవకాశం కలుగుతుంది. నీటి నిల్వ సౌకర్యంతో రోజువారీ గృహ అవసరాలను సులభంగా తీర్చుకునేందుకు వీలవుతుంది.

వైస్ సర్పంచ్ జయసింహారెడ్డి, వార్డు మెంబర్ ఖాజా మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గుడిబండ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య పనులను

పరిశీలించిన కోదాడ డీఎల్‌పీఓ పార్థ సారథి

కోదాడ, అక్టోబర్ 30 (మీడియా టుడే)-:

కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామ పంచాయతీని కోదాడ డీఎల్‌పీఓ పార్థ సారథి సందర్శించి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించడం జరిగింది.ఈ పరిశీలనలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి వారి వ్యక్తిగత అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సర్పంచ్‌కు, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీఎల్‌పీఓ పార్థ సారథి మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడా అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా డ్రైనేజీలు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య, గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి,



మేడ్చల్ డిస్ట్రిక్ ప్రతాప్ సింగారం నుంచి పీర్జాదిగూడలో బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న పాఠశాల కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. -అగ్గి సుధీర్,

మీడియా టుడే,ప్రతాప్ సింగారం, అక్టోబర్ 30



సమయానికి బస్సులు రాకపోవడం, ఉన్న బస్సుల్లోనూ సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రతిరోజూ అనేక అవస్థలు పడుతున్నారు. సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకోలేక వారి చదువుకు ఆటంకం కలుగుతోంది.అసలు విద్యార్థుల సమస్యలు అధికారులకు కనిపించడం లేదా? విద్యార్థుల ఇబ్బందులను పట్టించుకునే బాధ్యత లేదా?విద్యార్థుల భవిష్యత్తుతో ఇంకా ఎంతకాలం ఆటలాడతారు? ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు కనీస రవాణా సౌకర్యం కల్పించడం అధికారుల బాధ్యత కాదా?ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతాపసింగారం నుంచి పీర్జాది గూడాకు సరైన సమయాల్లో బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలి.

హామీలు వద్దు... తక్షణ పరిష్కారం కావాలి!

విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం ఆపండి. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా వెంటనే బస్సు సౌకర్యం కల్పించండి!అసలు ఈ రూట్లో బస్సులు ఎక్కడికి వెళుతున్నాయో అయోమయంలో జనాలు...

చిల్కానగర్ పరిధిలో రేపు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

లైన్లను టవర్లపైకి మార్చే పనుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విడతలవారీగా అంతరాయం

మీడియా టుడే, చిల్కానగర్, అక్టోబర్ 30:

లైన్లను టవర్లపైకి మార్చే పనుల కారణంగా అక్టోబర్ 31వ తేదీ శనివారం చిల్కానగర్ విద్యుత్ శాఖ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ మేరకు చిల్కానగర్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ వినయ్ కుమార్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11 కేవీ మల్లికార్జున్ నగర్, బాలాజీ హిల్స్, సూర్య హిల్స్ ఫీడర్ల పరిధిలోని హేమానగర్, నాయిగూడ, శివాలయం, ప్రభుత్వ పాఠశాల ప్రాంతం, న్యూ రామ్‌నగర్, కుమ్మరికుంట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.అదేవిధంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 11 కేవీ హేమానగర్ ఫీడర్ పరిధిలోని సాయిభవాని నగర్, వాసవి నగర్, మల్లయ్య నగర్, నార్త్ బాలాజీ హిల్స్, గాయత్రి హిల్స్, సప్తగిరి కాలనీ, రెడ్డీస్ కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది.విద్యుత్ అంతరాయం దృష్ట్యా ఆయా ప్రాంతాల ప్రజలు, వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, పనులు సజావుగా సాగేందుకు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి కోరారు. విద్యుత్ సరఫరా నిలిపివేతతో కలిగే అసౌకర్యానికి శాఖ తరఫున విచారం వ్యక్తం చేశారు.00

"లో కాస్ట్ నో కాస్ట్ "పరికరాలతో ప్రయోగాలు

- జెవివి ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులకు విజ్ఞాన శాస్త్రం బోధన

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాలో 2024 డిఎస్సీ ద్వారా నియమించబడిన విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులకు రిక్కా బజార్ ఉన్నత పాఠశాలలో "లో కాస్ట్ నో కాస్ట్ పరికరాలతో" ప్రయోగాలను నిర్వహించి ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ సైన్స్ బోధన విద్యార్థి కేంద్రంగా సైన్స్ బోధన చేయాలన్నారు. విద్యార్థులు ప్రయోగాలు చేస్తూ నేర్చుకోవడం వల్ల విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి, శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందన్నారు. దీని కోసం జన విజ్ఞాన వేదిక గత 38 సంవత్సరాలుగా లో కాస్ట్ నో కాస్ట్ మెటీరియల్ తో అనేక బాలోత్సవాలు బాలమేళాలు నిర్వహించిందన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు కెవికె శర్మ, కె.రామారావు, బి.హనుమ, ఇ.వెంకటేశ్వర్లు రిసోర్స్ పర్సన్లగా ప్రయోగాలను చేసి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి సీఎంఓ ప్రవీణ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి ఆర్ శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శాంత, మాధవరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎస్వీ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్, మోహన్, సూర్యనారాయణ, శ్రీరాములు, పి.రామకృష్ణ, టి.రామకృష్ణ, రాఘవయ్య, డాన్ బాస్కో తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక దృష్టి

మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీ సమస్యలపై ఎంఎంసీ కమిషనర్‌తో చర్చ

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి

మీడియా టుడే,ఉప్పల్, అక్టోబర్ 30:



ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంఎంసీ కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు.ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

పేదల వైద్యానికి భరోసా.. ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరుకు ఎమ్మెల్యే చొరవ

- పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో చర్చ

- అర్హులైన కుటుంబాలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి

మీడియా టుడే, ఉప్పల్,అక్టోబర్ 30:

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవ తీసుకున్నారు. మేరకు ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక విధుల అధికారి వేముల శ్రీనివాస్‌ను కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద జారీ చేసే వైద్య సహాయ పత్రాల మంజూరుకు సంబంధించిన అంశాలపై చర్చించారు. నియోజకవర్గ పరిధిలో వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న పేద కుటుంబాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, మంజూరులో ఎదురవుతున్న సమస్యలను ఆయన అధికారికి వివరించారు.అత్యవసర వైద్య చికిత్సలు అవసరమైన పేద కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా, అర్హులైన బాధితులకు సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆరోగ్య అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

రామంతాపూర్ ముదిరాజ్ సంగం ఐక్యవేదిక అధ్యక్షులు కొంపల్లి ఉపేందర్ గారి ఆధ్వర్యంలో

ఉప్పల్, మీడియాటుడే, అక్టోబర్ 30,



దసరా పండగ సందర్భంగా రామంతాపూర్ ముదిరాజ్ సంగం ఐక్య వేదిక అధ్యక్షులు కొంపల్లి ఉపేందర్ గారి ఆధ్వర్యంలో వారి సంగం సభ్యులు అడ్వైసర్ జి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి శంకర్, వైస్ ప్రెసిడెంట్ కటికల విజయ్ చంద్రకాంత్, సెక్రటేరియట్ జి ప్రవీణ్, కృష్ణ కోశాధికారి జి మనోజ్ మరియు విశాల్, బీజేపీ చర్లపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ గణేష్ ముదిరాజ్, భాస్కర్ తదితర్లు కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారిని మరియు ఉప్పల్ మాజీ మీూూ శ్రీ చీూూ ప్రభాకర్ గారి మర్యాదపూర్వాంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఢిల్లీ ప్రజాస్వామ్య పరిరక్షణ మహా ర్యాలీకి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు.. జెండా ఊపి ప్రారంభించిన బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి)



ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల రక్షణ కోసం నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ, ×చీణ×ూా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ర్యాలీలో పాల్గొనేందుకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక బస్సుల్లో ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ కాంగ్రెస్ కార్యాలయం వద్ద ప్రత్యేక బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో నేటి కొర త లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 30):



రాబోయే రోజుల్లో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులకు సూచించారు. ఎల్ నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులను ముందస్తుగా అంచనా వేస్తూ సాగునీటి నిర్వహణపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ టఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఊ శుక్రవారం ఇరిగేషన్ శాఖ ఈ ఈ, డి ఈ, ఏ,ఈ అధికారులు, లస్కర్లతో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతలో తలెత్తే మార్పులను దృష్టిలో ఉంచుకొని సాగునీటి వనరుల పరిస్థితి, చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు, నీటి వినియోగం, సాగునీటి సరఫరా తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.రాబోయే రోజుల్లో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.నియోజకవర్గంలోని సాగునీటి వనరులు, చెరువులు, కుంటలు, కాలువల స్థితిగతులు, నీటి నిల్వలు, సాగునీటి సరఫరా, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, నీటి వనరుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ప్రజల అవసరాలు, రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఇరిగేషన్ శాఖ పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

నేడు ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం

కార్మిక, కర్షకులు ఘనంగా నిర్వహించాలి.

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్.




మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 30):

1920లో ఆవిర్భవించిన ఏఐటీయూసీఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని నేడు శనివారం జిల్లాలోని కార్మికులు , కర్షకులు ఏఐటీయూసీ జెండాలను ఎగురవేయాలని కార్మికులోకానికి ఏఐటియుసి నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పాటు జిల్లా వ్యాప్తంగా ఆటో అడ్డాల దగ్గర, హమాలీల అడ్డాల దగ్గర, ఐఎంఎఫ్ఎల్ డిపోల దగ్గర భవనిర్మాణరంగం, టి జి హెచ్ – 64 శ్రీశైలం ఎడమ కాల్వ గట్టు యూనియన్, వివిధ బస్టాండ్ల దగ్గర, లోడింగ్ అన్ లోడింగ్ కార్మికులు, ఆటో రంగా కార్మికులు మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్, ఆశ అంగన్వాడీలు, గ్రామపంచాయతీ వర్కర్స్, మిషన్ భగీరథ కార్మికులు, సివిల్ సప్లై హమాలి కార్మికులు, పెయింటర్సు కార్మికులు, గవర్నమెంట్ హాస్పిటల్ కార్మికులు, మెడికల్ కాలేజ్ కార్మికులు, ఎల్ఐసి, పోస్ట్ ఆఫీస్, బ్యాంకులలో ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ వర్కర్స్, తదితర ప్రభుత్వ రంగ సంస్థలలో, అదేవిధంగా అసంఘటిత రంగ కార్మికులు అందరూ పెద్ద ఎత్తున ఏఐటీయూసీ 107 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జెండాలు ఎగరవేయాలని ఎగరవేసిన అనంతరం ఏఐటియుసి ఉద్యమ చరిత్ర కార్మికు లోకానికి ప్రజలకు వివరంగా తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.1920 అక్టోబర్ 31నఆవిర్భవించినటువంటి సంఘం నేటికీ ఎన్నో హక్కులను సాధించిపెట్టిన ఘన చరిత్ర ఏఐటీయూసీ కె సొంతం ప్రభుత్వ రంగాలలో భారతదేశానికి వెలుతునిచ్చే సింగరేణి ఎన్నికల్లో, టీ జి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ ఈ యు జేఏసీ కూటమి ఎన్నికలు ఏవైనా ఏఐటీయూసీ ఎల్లప్పుడు ఎదుర్కొని నిలబడి ప్రభుత్వ యంత్రాంగతో కలబడి హక్కులను సాధించి పెట్టే వరకు ప్రజల పక్షాన కార్మికుల వర్గం పక్షాన నిరంతరం నిశ్రమించకుండా కార్మిక వర్గం కోసం హక్కులు సాధించే దాకా ఎన్నో ఉద్యమాలు చరిత్ర ఉన్నదని, నేటికీ ఉద్యమాలతో పాటు హక్కులను సాధించి పెట్టి ఏఐటీయూసీ ఎన్నికలలో సత్తాను నిరూపించిన చరిత్ర కూడా దక్కింది అని అన్నారు,ఇప్పటికైనా కార్మిక వర్గం ఆలోచించి ఏఐటీయూసీ ని ఆదరించి జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థలలో కార్మిక వర్గంలో అసంఘటిత రంగ కార్మికులు సంఘటిత రంగ కార్మికులు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో ఏఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవ జెండాలు ఎగరవేయాలనేది ఏఐటియుసి నాగర్కర్నూలు జిల్లా సమితి పిలుపునిచ్చిందన్నారు

తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల మండల రిపోర్టర్: మీడియా టుడే , అక్టోబర్ 30



ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే వేసవి కాలం ముగిసే వరకూ జిల్లాలో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేసవి కాల సన్నద్ధత, తాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అగ్రహారం, రుద్రవరం పంప్‌హౌస్‌లలోని పంపుసెట్లను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని,ఇంకా కావలసిన యంత్రాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రాములు, ఈఈ లు ముజాహిద్ అన్వర్, సుమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాము, విశ్వన్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి..

- ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు డీఆర్ఓ పద్మావతి నియామకం.

- 47 ఇళ్ల తొలగింపు, నాలుగు వరుసల రహదారికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం.



భద్రాచలం,అక్టోబర్ 30(మీడియా టుడే):

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణతో పాటు శాఖల మధ్య సమన్వయం కోసం డీఆర్ఓ పద్మావతిని ప్రత్యేక అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పనులను వేగవంతం చేసి అవసరమైన అనుమతులు, ప్రతిపాదనలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.గోదావరి పుష్కరాల నేపథ్యంలో భద్రాచలం పుష్కర ఘాట్ల అభివృద్ధి, విస్తరణ, భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షించారు. రామాలయం నుంచి పుష్కర ఘాట్‌కు వెళ్లే మార్గంలోని 47 ఇళ్ల తొలగింపు, నిర్వాసితులకు పరిహారం, పునరావాసంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భద్రాచలం బ్రిడ్జి నుంచి పుష్కర ఘాట్ల వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, ఇతర అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని సూచించారు.అలాగే ఆరు సూట్లతో వీఐపీ, వీవీఐపీ అతిథి గృహ నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల నాటికి ఆలయం, ఘాట్లు, పట్టణ పరిసరాల్లోని అభివృద్ధి పనులు పూర్తి చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సునీత, జిల్లా పంచాయతీ అధికారి అనూష, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.నా అభిప్రాయం: ఈ రెండో వెర్షన్ పత్రికా ఫీడ్‌కు సరైన నిడివిలో ఉంది. ముఖ్యంగా 47 ఇళ్లు, నాలుగు వరుసల రహదారి, ప్రత్యేక అధికారి నియామకం వంటి వార్తా విలువ ఉన్న అంశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డుతో ఖాతాదారులకు ఇబ్బందులు!

బ్యాంకు లోపల కూర్చోవడానికి కూడా అవకాశం లేదా?

ఖాతాదారుల పట్ల నిర్లక్ష్య వైఖరిపై ప్రజల ఆవేదన.. బ్యాంకు యాజమాన్యం స్పందించాలి!



మీడియా టుడే, ఏటూరునాగారం:

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు వద్దకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు వద్ద సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేసి, బ్యాంకులోకి వచ్చిన ఖాతాదారులను కనీసం లోపల కూర్చోవడానికి కూడా అనుమతించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. బ్యాంకు సేవల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత బ్యాంకు యాజమాన్యంపై ఉందని వారు పేర్కొంటున్నారు.బ్యాంకులో పనులు పూర్తి చేసుకునేందుకు వచ్చిన ఖాతాదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడితే, కనీసం కూర్చునేందుకు కూడా అవకాశం లేకపోవడం మరింత ఇబ్బందికరంగా మారుతోందని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, రైతులు, కూలీలు ఇతర అత్యవసర పనులపై బ్యాంకుకు వచ్చే వారు ఇలాంటి పరిస్థితులతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని చెబుతున్నారు. బ్యాంకు సిబ్బంది, సెక్యూరిటీ గార్డు ఖాతాదా రులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సహకారం అందించాలని ప్రజలు కోరుతున్నారు. బ్యాంకు నిబంధనల ప్రకారం భద్రతాపరమైన పరిమితులు ఉంటే వాటిని ఖాతాదారులకు స్పష్టంగా వివరించాలి తప్ప, వారిని ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించకూడదని అభిప్రాయపడుతున్నారు. బ్యాంకు అనేది ప్రజలకు ఆర్థిక సేవలు అందించే కేంద్రం కాబట్టి, అక్కడికి వచ్చే ప్రతి ఖాతాదారుడికి గౌరవప్రదమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా బ్యాంకు ఉన్నతాధికారులు, యాజమాన్యం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఖాతాదారులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు, బ్యాంకు సిబ్బంది మరియు సెక్యూరిటీ సిబ్బంది వ్యవహారశైలిపై పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బ్యాంకు సేవలు సజావుగా అందేలా చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలి

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 30

శుక్రవారం రోజున తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, పెట్రోలింగ్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందిస్తూ పారదర్శకమైన సేవలు అందించాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని,అధికారులు,సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని, చోరీలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలు, సైబర్ నేరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా విస్తృత స్థాయిలో గ్రామాల్లో, విద్యాసంస్థలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతిరోజూ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడంతో పాటు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ సిరిసిల్ల అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

కొడకండ్ల మండలంలో అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి - ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించొద్దు



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 30:

కొడకండ్ల మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారాలు చూపాలని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు .పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొడకండ్ల మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో, గ్రామాల ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రస్తుత అభివృద్ధి పరిస్థితులు, గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించారు.

గ్రామాల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

కొడకండ్ల మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచిం చారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, విద్యుత్, పాఠశాలలు, వైద్య సదుపాయాలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో నిలిచిపోయిన పనులను గుర్తించి, వాటి పురోగతికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదు

సమావేశంలో పలువురు గ్రామాల ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాప్రతినిధులు వివరించిన అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే , సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను బాధ్యతగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చొరవ చూపాలని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హత ఉన్నప్పటికీ ప్రయోజనాలు పొందని వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం వారికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, తమ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు.కొడకండ్ల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు సమష్టి కృషి అవసరమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమీక్ష సమావేశంలో కొడకండ్ల మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల మండల కాంగ్రెస్ నూతన కమిటీ

మండల అధ్యక్షుడిగా ధరావత్ సురేష్ నాయక్ నియామకం

పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా మీడియాటుడే అక్టోబర్ 30:

కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రకటించారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన కమిటీ సభ్యుల పేర్లను వెల్లడించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్,,ఉపాధ్యక్షుడు నారెడ్డి వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులు దేశగాని నాగరాజు, భూక్య వీర్య నాయక్, పులి సుధాకర్,కార్యదర్శులు మేకల రమేష్, గూగులోతు నరసింహ, గుంటుక తిరుపతమ్మ, దూలం సతీష్, హైమా, వర్రె పరుశరాములు.,కమిటీ సభ్యులు వెళికట్టే ఎంకన్న, కేలోతు ప్రవీణ్ నాయక్, తండ రమేష్, సోమారపు ఐలమ్మ, బల్ల సునీత, ధరావత్ ఉపేందర్, బత్తుల వెంకన్న, గూగులోతు రాగ్యా నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోమారపు శ్రీకాంత్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు, భూక్య శ్రీనివాస్ నాయక్,బీసీ సెల్ అధ్యక్షుడు పనస శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే గఫూర్ కిసాన్ సెల్ అధ్యక్షుడు నాయిని కనకయ్య యాదవ్, సేవాదళ్ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాజుల సుజాత నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.నూతన కమిటీ ఏర్పాటుతో కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. పార్టీ

కైత్లాపూర్ 15వ ఫేజ్‌లో మూసివేసిన రోడ్డును తెరవాలి

అధికారులకు వినతిపత్రం అందజేసిన జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 30(మీడియా టుడే ప్రతినిధి)



కూకట్ పల్లి నియోజవర్గం లోని కైత్లాపూర్ 15వ ఫేజ్‌లో చిత్తారమ్మ గుడి, రెయిన్‌బో వైన్స్ వెనుకవైపు మూసివేసిన రోడ్డును వెంటనే తెరవాలని స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ కోరారు. రోడ్డు మూసివేతతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మేరకు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులును కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రోడ్డును తిరిగి తెరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అండర్ 17 రాష్ట్రస్థాయి విభాగానికి ఎంపికైన కేజీబీవీ విద్యార్థిని

జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 30



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం కేజీబీవీ పాఠశాలకు చెందిన ఎం. నందిని అండర్ 17 జోనల్ లెవెల్ బాలికల ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగినది ఆమెను కేజీబీవీ ప్రిన్సిపాల్ వీణ మరియు సిబ్బంది తదితరులు అభినందించారు..

అలీ తలాబ్ చెరువులో డ్రైనేజీ పైప్ లీకేజీపై అధికారులతో నార్నె శ్రీనివాసరావు పరిశీలన

సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచన

కూకట్ పల్లి, అక్టోబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి)



శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువులో డ్రైనేజీ పైప్ లీకేజీ అవుతున్నట్లు సమాచారం రావడంతో మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదేశాల మేరకు ఇరిగేషన్, జలమండలి, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పైప్ లీకేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో కాలనీవాసుల నుంచి అందుతున్న సమస్యలను గుర్తించి, అత్యవసర పనులకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకుంటూ హైదర్‌నగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎన్ఏసీ ఇంజనీర్ శశాంక్, జలమండలి మేనేజర్ విలియం ప్రకాష్, సూపర్‌వైజర్ నరేంద్ర, జీహెచ్ఎంసీ ఏఈ సంతోష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబనికి ఆర్థిక సహాయం

వర్ధన్నపేట, అక్టోబర్ 30.మీడియా టుడే



వర్ధన్నపేట పట్టణ కేంద్రనికి చెందిన ఎం డి వాహిద్ పాషాగుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని తన తోటి మిత్రులు అయిన 1995-96 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు వాహిద్ పాషా కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సహాయంగా 31500 రూపాయలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి మిత్రులు ఆపదలో ఉన్నప్పుడు ఒకరికొకరు సహాయంగా ఉంటూ వారి వారి కుటుంబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు మిత్రుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గోధుమల మధుసూదన్,కొండేటి సత్యం, మేకల శ్రీనివాస్ యాదవ్, సిలివేరు వేణు యాదవ్,చిదిరాల కేదారి, వడ్లకొండ వేణు గోపాల్, దాసరి బిక్షపతి, రెడ్డిమల్ల ప్రవీణ్,కోమాండ్ల వెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు

విద్యతోపాటు విభిన్న అంశాల్లో విద్యార్థుల ప్రతిభ

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఉత్తమ చిత్రాలు గీసిన టీజీఎస్

డబ్ల్యూఆర్ఎస్ జేసీ బోయినపల్లి విద్యార్థులకు అభినందన

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 30



ప్రభుత్వ విద్యాలయాల లోని విద్యార్థులు విద్యతో పాటు విభిన్న అంశాల్లో ప్రతిభ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.బోయినపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జేసీ విద్యాలయానికి చెందిన పదో తరగతి విద్యార్థులు కె. వెంకటేష్ బాబు, కె. కార్తీక్ కె. శ్రీవాస్తవ్, యు.రాణాప్రతాప్ గీసిన చిత్రాలను శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించి ఆ విద్యార్థులను అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, మ్యూజిక్ లో ప్రతిభ చూపుతున్నారని కొనియాడారు. టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జేసీ బోయినపల్లి విద్యార్థులు గురుకుల విద్యాసంస్థల రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపారని తెలిపారు. అలాగే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ లో సైతం అర్హత సాధించారని వెల్లడించారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటుగా ఖాళీ సమయాల్లో విద్యాసంస్థల్లో ఉన్న టీచర్ల సహాయంతో తమకు ఇష్టం ఉన్న అంశాల్లో నైపుణ్యాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలు లేదా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, మ్యూజిక్ లో నిత్యం సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో బోయినపల్లి మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథం, ఆర్ట్ టీచర్ వీణా దేవి విద్యార్థులు ఉన్నారు.

సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 30):



ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గం పదర మండల కేంద్రంలోని మండల రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై చర్చించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అనంతరం ఎల్ నినో ప్రభావంపై చర్చించారు. ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, వర్షపాతంపై దాని ప్రభావం, వ్యవసాయ రంగానికి ఎదురయ్యే సవాళ్లు, రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వంటి అంశాలపై చర్చించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు అవసరమైన అవగాహన కల్పించడం, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలపై దృష్టి సారించారు.

ఎల్ నినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

దనసరి పుల్లయ్య : యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి



మీడియా టుడే ఎర్రుపాలెం:
ఎల్ నినో వాతావరణ ప్రభావం దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలైన వరి మొక్కజొన్న అధిక నీటి వినియోగం ఉన్నటువంటి పంటలకు బదులుగా ఆరు తడి పంటలు వేసుకోవాలని ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య సూచించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో పలు సూచనలు చేస్తూ ఎల్ నినో వల్ల భూగర్భ జలాల మట్టాలు తగ్గే అవకాశం ఉన్నందున రైతుల నీటిని పొదుపుగా వినియోగించుకోవాలన్నారు.విత్తనోత్పత్తి మొక్కజొన్న సాగు చేసేరైతులు ముందుగా వ్యవసాయ శాఖ వారి కి సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, విత్తనాలు కొనుగోలు చేసిన సదురు రైతులు కంపెనీ దగ్గర నుంచి అగ్రిమెంట్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విత్తనాలు విక్రయించే దళారును నమ్మి మోసపోవద్దని అలాంటి వ్యక్తులు ఎవరైనా విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ వారికి సమాచారం తెలపాలన్నారు.ఈ మేరకు పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువులగ్రౌండ్ స్టాకును, స్టాక్ రిజిస్టర్లు ,బిల్ బుక్ ను పరిశీలించారు. ఎరువుల డీలర్లు ప్రతిరోజు ఎరువుల స్టాక్ వివరాలను స్టాక్ బోర్డు లో ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు.రైతులు ప్రేమ వర్క్ ఫర్ ఫర్టిలైజర్(ఎఫ్ ఎఫ్ ఎస్) అను యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకున్న రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని తెలిపారు. ఆరుతడి పంటలైన పెసర, మినుము, వేరుశనగ మరియు నువ్వులు చిరుధాన్యాలు కూరగాయలు కాలానుగుణంగా సాగు చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ, వ్యవసాయ విస్తరణ అధికారి కూరెళ్ళ వంశీకృష్ణ, సాయి రైతులు తదితరులు పాల్గొన్నారు

రక్తదానం.. ప్రాణదానంతో సమానం : ఎస్పీ రోహిత్ రాజు

- అమరవీరుల సంస్మరణోత్సవాల్లో భాగంగా కొత్తగూడెంలో మెగా రక్తదాన శిబిరం

భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 30(మీడియా టుడే):
పోలీస్ అమరవీరుల సంస్మరణోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి సేవలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సైకిల్ ర్యాలీ, బైక్ ర్యాలీ, వ్యాసరచన పోటీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలతో పాటు అన్ని పోలీసు సబ్ డివిజన్ల పరిధిలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, అత్యవసర సమయాల్లో రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. రక్తదానం సమాజానికి అందించే గొప్ప సేవని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో విద్యార్థులు, యువకులు, మహిళలు, రాజకీయ ప్రముఖులు, పోలీసు అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలను ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం వారికి పండ్లు, పండ్ల రసాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ తుకారాం నాయక్, డీఎస్పీలు ఆదినారాయణ, మల్లయ్య స్వామి,



సత్యనారాయణ, సీఐలు వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, జితేందర్, యాసిన్, ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్, నరేష్, ఆర్ఐలు రవి, లాల్‌బాబు, కృష్ణారావు, పోలీసు అధికారులు, సిబ్బంది, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటను కరువు మండలంగా ప్రకటించాలి

బీజేపీ జిల్లా నాయకుడు కుందూరు మహేందర్ రెడ్డి డిమాండ్

వర్ధన్నపేట,అక్టోబర్ 30 మీడియా టుడే.



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో వర్ధన్నపేట మండలానికి చోటు కల్పించకపోవడం విడ్డూరంగా ఉందని బీజేపీ జిల్లా నాయకుడు కుందూరు మహేందర్ రెడ్డి విమర్శించారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి శాస్త్రీయంగా నివేదికలు రూపొందించాల్సిన అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.మండలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ, గ్రామీణ స్థాయిలో పరిస్థితులను సమగ్రంగా పరిశీలించకుండా అధికారులు ప్రభుత్వానికి నివేదికలు సమర్పిం చడం సరికాదన్నారు. వర్షాకాలం ముగిసినా మండలంలోని చెరువులు పూర్తిస్థాయిలో నిండలేదని, అనేక గ్రామాల్లో బోర్లు, బావులు ఎండిపోతున్నాయని తెలిపారు. ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు అరుగాలం కష్టపడి పంటలు పండించేందుకు శ్రమిస్తున్నప్పటికీ, వారి పరిస్థితులను అధికారులు గుర్తించ కపోవడం బాధాకరమన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే వర్ధన్నపేట మండలాన్ని కరువు మండలాల జాబితాలో ఎందుకు చేర్చలేదో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం గ్రామాల్లో నెలకొన్న కరువు పరిస్థితులను గుర్తించి ఎమ్మెల్యేపై ఒత్తిడి తీసుకువచ్చి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేలా కృషి చేయాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా వ్యక్తిగత పనులకే ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని విమర్శించారు.రైతుల పంటలు ఎండిపోతున్నా, చెరువుల్లో నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ నాయకులు స్పందించకపోవడంపై ఆత్మవిమర్శ చేసుకోవాలని మహేందర్ రెడ్డి హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వర్ధన్నపేట మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎమ్మెల్సీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

రాష్ట్రంలో ఏదులాపురం మునిసిపాలిటీని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-ఏదులాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన మంత్రి

మీడియా టుడే ఖమ్మం :
ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు సింగరేణి కాలనీ వద్ద రూ. 496 లక్షల అంచనా వ్యయంతో 46 అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు, రూ. 250 లక్షల అంచనా వ్యయంతో ప్రకాశ్ నగర్ బ్రిడ్జి నుండి కోదాడ ఆర్ అండ్ బి రోడ్డువయా కోటనారాయణపురం ఇందిరమ్మ కాలనీ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ రోడ్లతో సాయి ప్రభాత్ నగర్ వన్ అండ్ టూ, టెంపుల్ సిటీ, అభయ టౌన్‌షిప్, సింగరేణి కాలనీ, గుర్రాలపాడు తండా, ఇందిరమ్మ కాలనీ, కోట నారాయణపురం, సూర్యా నగర్, చంద్ర నగర్, చిన్న తండా, కె.ఎల్.ఆర్. నగర్, బృందావనం, గోకుల కృష్ణ నగర్, తాశిల్లీ తండా, లక్ష్మీ గాయత్రి నగర్, నందన వనం, ఏదులాపురం, ఆదిత్య టౌన్‌షిప్, గుర్రాలపాడు ఆర్.టి.సి. కాలనీ, శ్రీవారి నగర్, సత్య సంకల్ప కాలనీ, షాబాద్ మాసరెడ్డి నగర్, వరంగల్ క్రాస్ రోడ్, కోదాడ క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల ప్రజలందరూ నిరంతరం రాకపోకలు సాగిస్తారు.పేదోడి కల ఇందిరమ్మ ఇల్లు అన్నట్లుగా, పేదవాడు చనిపోయేలోపు సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవాలనే కోరికను నెరవేర్చడానికి తెలంగాణ ప్రభుత్వం అప్పుల్లో ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. మొదటి విడత రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లు, రెండో విడత 2.5 లక్షల ఇళ్లు, హైదరాబాదులో లక్ష ఇళ్లు, మొత్తంగా 8 లక్షల ఇళ్లకు 40 వేల కోట్ల రూపాయలు పేదింటి ఆడబిడ్డకు ఇల్లు కట్టుకోవడానికి ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కులం, మతం, పార్టీ అనకుండా కేవలం పేదవాడై ఉంటే చాలు అనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం



అమలు జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి ఆదేశాల మేరకు పనుల పూర్తికి ఇంజనీరింగ్ అధికారులను డెప్యుటేషన్ పై తెప్పించడం జరిగిందని, త్వరలోనే ఈ పనులన్నీ పూర్తిగా వేగవంతం చేసి పూర్తి చేస్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి శ్రీనివాస్



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 30):
వార్షిక తనిఖీ లో భాగంగా శుక్రవారం అచ్చంపేట పోలీస్ స్టేషన్ ని డిఎస్పి శ్రీనివాస్ తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు వార్షిక తనిఖీలో భాగంగా అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ అచ్చంపేట పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేశారు,ఈ సందర్భంగా కార్యాలయం యొక్క పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను సూచిం చారు, పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి,పారదర్శక విచారణ ద్వారా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు, బాధితులకు సకాలంలో సహాయం అందించే విధంగా అధికారులకు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు.అలాగే స్థానిక రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకొని వారి కదలికలపై నిరంతర నిఘా ఉండే విధంగా పోలీస్ ఆఫీసర్స్ కి తరచూ తెలియజేస్తూ ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు , అచ్చంపేట పోలీస్ స్టేషన్ యొక్క రిసెప్షన్, రైటర్ మరియు ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించి వారి విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు, పోలీస్ స్టేషన్లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకుంటూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సై నరేష్ నీ ఆదేశించారు, అనంతరం అచ్చంపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రశంసిస్తూ ఇంకా మెరుగుపడేలా పనిచేయాలని సూచించారని అచ్చంపేట ఎస్సై నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సిఐ నాగరాజు , అచ్చంపేట ఎస్ఐ నరేష్ తో పాటు పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు మొక్కలే ప్రాణాధారం

ప్రిన్సిపాల్ డాక్టర్ రౌత్ అజయ్ కుమార్



మానవాళి మనుగడకు మొక్కలు ప్రాణాధారమని పీఎం శ్రీ తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాల వేలేరు ప్రిన్సిపాల్ డాక్టర్ రౌత్ అజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం విద్యార్థి పాలడుగుల నాని జన్మదినం సందర్భంగా పాఠశాల ఆవరణ లోని బుద్ధ విగ్రహం వద్ద మొక్కలు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు మానవులకు ప్రాణవాయువును అందిస్తాయని తెలిపారు. చెట్లు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, భూమిపై ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. చెట్ల పెంపకం వర్షపాతం పెరగడానికి, భూగర్భ జలాల సంరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ స్వజని, ఉపాధ్యాయులు వక్కల రాజశేఖర్ ,కిరణ్,ప్రభాకర్, సుమలత, నాగజ్యోతి, తల్లిదండ్రులు సావిత్రి, నాగరాజు, నాని, పునీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారం లేకనే ఎర్రబెల్లి గందరగోళంలో కాంగ్రెస్ పై విమర్శలు

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్య.

వర్ధన్నపేట అక్టోబర్ 30 మీడియ టుడే



అధికారం కోల్పోయిన తర్వాత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గందరగోళానికి గురవుతూ రాజకీయ విమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్య విమర్శించారు. ఐదేళ్లపాటు జిల్లాలో అధికారంలో ఉన్న సమయంలో అభివృద్ధి కోసం ఏమీ చేయని వారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై కరువు నెపం మోపుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు.కాలేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు పూర్తయ్యే వరకు దానిని వినియోగిస్తే ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాలు ఇచ్చిన విషయం ఎర్రబెల్లి దయాకర్ రావుకు తెలియదా అని సాంబయ్య ప్రశ్నించారు.రాజకీయ ప్రయోజనాల కోసం కరువును కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆపాదిస్తూ రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడం, కాలువలు, వరి పొలాల వద్దకు వెళ్లి నిరసనలు తెలపడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సింది పోయి, రాజకీయ విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రానికి గత పాలకులు చేసిన అన్యాయాన్ని ప్రజలు మరిచిపోలేదని, ఎన్ని రాజకీయ కుట్రలు చేసినా తిరిగి అధికారంలోకి వస్తామనే కలలు నెరవేరవని రాయపురం సాంబయ్య పేర్కొన్నారు.

నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శం మగ్బుల్



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

క్రమశిక్షణ, అంకితభావం, సమయపాలన పాటించి తను పనిచేసిన పాఠశాలల్లో విద్యాభివృద్ధికి కృషి చేసిన మగ్బుల్ నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం నాడు జగ్యాతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మగ్బుల్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భముగా ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయిలు రాక పెన్షనర్లు సతమత మౌతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షనర్ల బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని, పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని పుల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భముగా ఉద్యోగ విరమణ చేస్తున్న సయ్యద్ మగ్బుల్ దంపతులను ఎస్జిపిఏటి జిల్లా శాఖ పక్షాన సత్కరించి, మొమెంటో అందజేశారు.ఈకార్యక్రమంలో ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, జిల్లా సహ అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కనపర్తి నాగప్రసాద్, జిల్లా నాయకులు చెరుకూరి వెంకటేశ్వర్లు, వాలి సురేష్ బాబు, మేకల కృష్ణయ్య, దొడ్డా వరప్రసాదరావు, కుమారస్వామి, నాగభూషణం, గోపాలరావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మందనపల్లి గ్రామంలో జలసిరి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



ఆలేరు ఆర్సీ, అక్టోబరు30/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మందనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వివి జీ రామ్ జీ పథకంలో భాగంగా జలసిరి కార్యక్రమం కింద కడకంచి స్వామి భూమిలో చేపడుతున్న ఫారంపాండ్ నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల్లో పాల్గొంటున్న కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణతో పాటు రైతుల ఆదాయ వృద్ధికి దోహదపడే వివిధ పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా మునగ తోటల పెంపకం, ఫారంపాండ్ల నిర్మాణం, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం, బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్ల ఏర్పాటు, పశువుల షెడ్ల నిర్మాణం, పశువులకు నీటి తొట్ల ఏర్పాటు వంటి పనులను చేపట్టుకోవాలని రైతులకు, కూలీలకు వివరించారు. కూలీలు రోజుకు రూ.308 కూలి లభించే విధంగా నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లోని చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చని, తద్వారా భూగర్భ జలాల అభివృద్ధికి, వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ తరహా నీటి సంరక్షణ, గ్రామీణాభివృద్ధి పనులను అన్ని గ్రామపంచాయతీలలో ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక, ఉప సర్పంచ్,డిఆర్డిఓ టి నాగిరెడ్డి, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఏపీవో అరుణకుమారి, ఇన్‌చార్జి ఇంజినీరింగ్ కన్సల్టెంట్ వై. రామచంద్రయ్య చారి, టెక్నికల్ అసిస్టెంట్ మానస, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర రెషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కందుల శంకర్ మాదిగ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు30/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన సీనియర్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగకి తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి లభించినందున లోకల్ ఎంఆర్పిఎస్ నాయకులు శుక్రవారం రోజు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుల నర్సింగ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆలేరు బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాదగిరిగుట్ట ఎంఎస్ పి మండలాధ్యక్షులు గొర్రె విజయ్ మాదిగ ఆలేరు పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొల్లూరు రవి పాల్గొని ఇలాంటి పదవులు ఇంకా ఉన్నతంగా పొందాలని వారు మాట్లాడడం జరిగింది.

యాదగిరి శ్రీలక్ష్మి నరసింహ స్వామి కొండపైన నూతన కళ్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు30/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక రాజధానిగా విరాజిల్లుతున్న శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్యక్షేత్రం కొండపైన నూతన కళ్యాణ మండప నిర్మాణానికి సంబంధించి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, యాదగిరిగుట్ట దేవస్థాన చైర్మన్ మన్నె సత్యనారాయణరెడ్డి పాల్గొని శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పూజా కార్యక్రమంలో దేవస్థాన బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే గడ్డం వినోద్ , టి. విజేందర్ గౌడ్ , లక్ష్మీనారాయణ , ఈశ్వరమ్మ , గుండు మల్లయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, దేవస్థాన కార్యనిర్వహణాధికారి జె. భవానీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి విప్లవ ఉద్యమకారుడు కామ్రేడ్ సాయిలుకు

ఘనంగా నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 30):

పచ్చని నల్లమల కొండ అడవుల్లో పుట్టి, పేద ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన విద్యార్థి విప్లవ ఉద్యమకారుడు కామ్రేడ్ సాయిల్ అన్న 42వ వర్ధంతి సభను అచ్చంపేటలో శుక్రవారం సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిల్ అన్న అభిమాన సంఘం, సీపీఐ పార్టీ అచ్చంపేట ఇన్‌చార్జి గోపాల్, యురేనియం వ్యతిరేక పోరాట సమితి నాసరన్న, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1962 ఫిబ్రవరి 1న మల్లమ్మ, రాములయ్య ఎరుకల దంపతులకు జన్మించిన సాయిలు చిన్ననాటి జీవితం పేదరికం, కష్టాల మధ్య సాగింది. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ, బుట్టలు అల్లుకుంటూ జీవనం కొనసాగించేవారు. తల్లి మల్లమ్మ పట్టుదలతో తన కుమారుడికి విద్య అందించాలనే లక్ష్యంతో అమ్రాబాద్ మండలంలోని డీనోటిఫైడ్ ట్రైబ్స్ (డి ఎన్ టి) హాస్టల్‌లో చేర్పించి ప్రాథమిక విద్యను అందించారు. అనంతరం మహబూబ్‌నగర్‌లో ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యనుఅభ్యసించారు.విద్యార్థి దశలోనే గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న దోపిడీ వ్యవస్థ, సామాజిక అసమానతలు, పేద ప్రజల వెనుకబాటుతనాన్ని గుర్తించిన సాయిల్ అన్న సమాజ మార్పు కోసం ఉద్యమబాట పట్టారు. ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఎఐడిసో)లో పనిచేస్తూ ప్రతి గ్రామానికి విద్య, వైద్యం అందాలనే ఆశయంతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.జననాట్యమండలి సహకారంతో పల్లెపల్లెకు వెళ్లి తన పాటలతో ప్రజలను ఆకట్టుకుంటూ, సమాజంలో జరుగుతున్న దోపిడీ, అన్యాయాలపై ప్రజలకు అవగాహన కల్పించేవారు. ఆయన ప్రజా చైతన్య కార్యక్రమాలను భూస్వామ్య, పెట్టుబడిదారీ శక్తులుసహించలేకపోయాయని ఉద్యమ సహచరులు గుర్తుచేస్తున్నారు.ఈ క్రమంలో 1984 అక్టోబర్ 30న మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ సమీపంలోని మెట్టుగడ్డ వద్ద కిరాయి గుండాల చేత నాటుకోడవళ్లతో నరికి, కత్తులతో పొడిచి సాయిల్ అన్నను హత్య చేశారని ఆయన అభిమానులు పేర్కొన్నారు. అప్పట్లో ఈ ప్రాంతంలో నక్సలైట్ ఉద్యమం విస్తరించకముందే ప్రజా సమస్యలపై ఆయన సాగించిన పోరాటం నల్లమల ప్రాంత ప్రజల్లో చెరగని ముద్ర వేసిందని తెలిపారు.సాయిల్ అన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తి నల్లమల ప్రాంతంలోని ప్రతి పల్లెలో నేటికీ గుర్తుండిపోయాయని వక్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కామ్రేడ్ సాయిలుకు ఘనంగా నివాళులర్పిస్తూ:జోహార్ కామ్రేడ్ సాయిల్ అన్న..వృథా కాదు నీ మరణంరేపటి సూర్యుని కిరణం అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, సాయిల్ అన్న అభిమానులు, ఉద్యమకారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు వర్షపాతంపై దాని ప్రభావం రైతులకు అవగాహన కల్పించాలి

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 30):

అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక సదుపాయాల రూప కల్పన తదితర అంశాలపై చర్చించారు. ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అనంతరం ఎల్ నినో ప్రభావంపై చర్చించారు. ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, వర్షపాతంపై దాని ప్రభావం, వ్యవసాయ రంగానికి ఎదురయ్యే సవాళ్లు, రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వంటి అంశాలపై చర్చించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు అవసరమైన అవగాహన కల్పించడం, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలపై దృష్టి సారించాలని,అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఎమ్మెల్యే గారు పేర్కొనడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు,తదితరులు, పాల్గొన్నారు.



18వ రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె

- డిమాండ్లను ఉత్తరం ద్వారా ముఖ్యమంత్రికి పంపిన ఉద్యోగులు.- ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ కల్పించాలని విజ్ఞప్తి



నిర్మల్ అక్టోబర్ 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) పరిధిలోని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారంతో 18వ రోజుకు చేరుకుంది. ఏళ్ల తరబడి ప్రజారోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఎం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు తమ సమస్యలు, డిమాండ్లను ఉత్తరాల రూపంలో రాసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టు ద్వారా పంపించారు. ప్రభుత్వం తమ విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ప్రజారోగ్య సేవల్లో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల కీలక పాత్ర రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైనది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, టీకాల కార్యక్రమాలు, వ్యాధుల నియంత్రణ, ప్రయోగశాల పరీక్షలు, మందుల పంపిణీ, ప్రాథమిక వైద్య సేవలు, వివిధ ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో వీరు నిరంతరం సేవలందిస్తున్నారు.అత్యవసర పరిస్థితులు, అంటువ్యాధుల నియంత్రణ, ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాల సమయంలోనూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన సేవలందిస్తున్నప్పటికీ తమకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, ఆర్థిక భరోసా లేకపోవడం బాధాకరమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.20 ఏళ్ల సేవలందించినా క్రమబద్ధీకరణ ఏదీ? ఎన్‌హెచ్ఎం పరిధిలో కొందరు ఉద్యోగులు సుమారు 20 ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ ఇప్పటికీ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలోనే కొనసాగుతున్నారని పలువురు ఉద్యోగాలు తెలిపారు.ఇన్నేళ్ల సుదీర్ఘ సేవల తర్వాత కూడా ఉద్యోగ భద్రత లేకపోవడం, వేతనాల పెంపులో అన్యాయం జరగడం, పదోన్నతులు, ఇతర ప్రయోజనాలు అందకపోవడం ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు, బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాలు, అలవెన్సుల్లో వ్యత్యాసం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని ప్రధానంగా వారు డిమాండ్ చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలి ప్రస్తుత ధరల పెరుగుదల నేపథ్యంలో పరిమిత వేతనాలతో కుటుంబాలను పోషించడం భారంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు పెరుగుతున్నప్పటికీ అందుకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని పేర్కొంటున్నారు. అన్ని క్యాడర్లకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతోపాటు హెల్త్ కార్డులు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలు కేవలం వారి వ్యక్తిగత సమస్యలు మాత్రమే కాకుండా ప్రజారోగ్య వ్యవస్థకు సంబంధించిన అంశాలని వారు అన్నారు. వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగాలంటే సేవలందిస్తున్న ఉద్యోగులకు భరోసా, భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి,జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. సమ్మె కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ఆరోగ్య కార్యక్రమాలు, వైద్య సేవలకు అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం త్వరితగతిన చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎల్‌నినో ప్రభావంతో గీసుకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

డిప్యూటీ తహసీల్దార్‌కు ఎంసీపీఐ(యు) మండల కమిటీ వినతి

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయి రైతులు, వ్యవసాయంపై ఆధారపడిన నిరుపేద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున గీసుకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఎంసీపీఐ(యు) మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రేషన్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి 12 కిలోల బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 200 రోజుల పని కల్పించాలని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.పనులు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు తక్షణమే ఉపాధి కల్పించి, కరువు పరిస్థితుల్లో వారిని ఆదుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి కనకం సంధ్య, కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచేరి సుధాకర్, శిరసారయ్య, ఎండీ ఫక్రుద్దీన్, పెండాల మల్లయ్య, రవి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో హెరిటేజ్ డైరీ పార్లర్ ప్రారంభం

స్థానిక యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ ప్రజలకు నాణ్యమైన సేవలందించాలి కౌన్సిలర్ జెట్ట నీరజ--సిద్ధులు



ఆలేరు ఆర్సీ,అక్టోబరు 30/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని పాత రైల్వే గేట్ అండర్‌పాస్ సమీపంలో కౌన్సిలర్ జెట్ట నీరజ--సిద్ధులు కుటుంబం నూతనంగా ఏర్పాటు చేసిన హెరిటేజ్ డైరీ పార్లర్‌ను శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో నూతనంగా హెరిటేజ్ డైరీ పార్లర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ పార్లర్ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన పాల ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. స్థానిక యువత, ప్రజాప్రతినిధులు స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ వ్యాపార రంగంలో రాణించడం సంతోషకరమని పేర్కొన్నారు. పార్లర్ నిర్వాహకులు వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్లర్ నిర్వాహకురాలు, కౌన్సిలర్ జెట్ట నీరజ--సిద్ధులు మాట్లాడుతూ ఆలేరు పట్టణ ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో హెరిటేజ్ డైరీ పార్లర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆదరణతో పార్లర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని, నాణ్యత విషయంలో రాజీపడకుండా వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. తమ కుటుంబం చేపట్టిన ఈ నూతన వ్యాపార ప్రారంభోత్సవానికి విచ్చేసి ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీర్ల అనిత ఐలయ్యతో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంధమల్ల అశోక్, ఆలే బ్లాక్ కమిటీ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి గౌడ్, మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు మల్లెల సరిత శ్రీకాంత్,మాజీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, కానుగు బాలరాజు, కోఆప్షన్ సభ్యుడు చింతకింది మురళి, పీఏసీఎస్ డైరెక్టర్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, ఎగ్గిడి శ్రీనివాస్, ఎండీ గౌస్, గట్టు రాజు, కాసుల భాస్కర్, జాంగిర్, స్థానిక నాయకులు, హెరిటేజ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శనివారం, అక్టోబర్ 31, 2026

రాయగిరి కమాన్ వద్ద యాదాద్రి స్వాగత తోరణ నిర్మాణానికి పూజా కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



ఆలేరు ఆర్సీ,అక్టోబరు30/మీడియా టుడే:
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు, సందర్శకులకు ఆహ్వానం పలికేలా భువనగిరిలోని రాయగిరి కమాన్ వద్ద నూతనంగా నిర్మించనున్న యాదాద్రి స్వాగత తోరణం నిర్మాణ పనులకు సంబంధించి నిర్వహించిన పూజా కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి దేవస్థానం బోర్డు చైర్మన్ ఎం.ఎస్.ఎన్. రెడ్డి మరియు పాలక మండలి సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వాగత తోరణ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా పూర్తికావాలని ఆకాంక్షించారు. యాదాద్రి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా, చైర్మన్ ఎం ఎస్ ఎన్ రెడ్డి వారి సొంత నిధులతో స్వాగత తోరణం నిర్మాణం చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. యాదాద్రి క్షేత్ర ప్రాముఖ్యతకు, ఆధ్యాత్మిక వైభవానికి అనుగుణంగా ఈ స్వాగత తోరణం నిర్మాణం ఉండాలని, నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ ఛైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి -రవికుమార్, వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల- వెంకటేశ్వర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన ఆత్మకూరు(ఎం)పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు30/మీడియా టుడే:



ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో చేపట్టిన పోరాట కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు, అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పిలుపు మేరకు తెలంగాణ ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి బయలు దేరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేశం, బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గే నరేష్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ జహంగీర్, ఆత్మకూరు పట్టణ 13వ వార్డు సభ్యులు రాగటి మత్స్యగిరి, పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు దిగోజు రమేష్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ కానుకుంట్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ధాన్యం కొనుగోళ్లకు శ్రీకారం!

ఆలేరు ఆర్సీ, అక్టోబరు30/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పిఎసిఎస్, ఐకేపీ, ఎఫ్పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. రెతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా, వారి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు30/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో శుక్రవారం రోజు మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన గంధమల్ల రాజు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు. అనంతరం రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన గుల్లెన ఐలయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణే సమాజ ప్రగతికి పునాది

మదర్ థెరిసా హైస్కూల్‌లో న్యాయ

పోలీసు అధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



ఆలేరు ఆర్సీ,అక్టోబరు 30/మీడియా టుడే:
బాలల హక్కుల పరిరక్షణ, భద్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు భువనగిరిలోని మదర్ థెరిసా హైస్కూల్‌లో బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువనగిరి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ఉషశ్రీ, ఎక్సైజ్ ఎస్ఐ అజీమ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సాయి శ్రీనివాస్, భరోసా కేంద్రం ఎస్ఐ సంధ్య, డీసీపీయూ అధికారి దశరథ్ పాల్గొని విద్యార్థులకు చట్టాలు, బాలల హక్కులు, భద్రతపై అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ చిన్నన్ సురేష్ పాల్గొన్నారు.బాల్య వివాహాలు, బాల కార్మికత్వం వల్ల కలిగే అనర్థాలు, పోక్సో చట్టం ప్రాధాన్యత, మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలను అధికారులు వివరించారు. విద్యార్థులు తమ హక్కులపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 8, 9, 10వ తరగతులకు చెందిన సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛత మన బాధ్యత శ్రమదానం మన కర్తవ్యం! అంటున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు30/మీడియా టుడే:
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని చెరువు కట్టపైన శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఎఎస్, జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ పాల్గొని స్వయంగా శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని చెరువు కట్టపైన పరిసర



ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి, చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు కృషి చేశారు. ప్రజలకు పరిశుభ్రత, వ్యక్తిగత బాధ్యత, సామాజిక సేవ యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు .పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కేవలం పోలీసు సేవలకే పరిమితం కాకుండా, సమాజహితం, ప్రజా సంక్షేమం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ లక్ష్మినారాయణ డిఎస్పీలు రవీందర్, శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ ,నాయుడు, సురేష్, సీఐలు హనుమంత్ నాయక్, సత్యనారాయణ వెంకటేశ్వర్లు, చంద్రబాబు,ఆర్ఐ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు రూరల్ ఎస్ఎచ్ఓ అనిల్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది మరియు హైదరాబాద్ డిఫెన్స్ విద్యార్థులు,డైలీవాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

వీబీజీ రామ్ జీ పనులు వేగవంతం చేయాలి ఎంపీడీఓ శ్రీధర్



తానూర్ అక్టోబర్ 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి
: మండలంలో వీబీజీ రామ్ జీ పథకం పనుల పురోగతిపై ఎంపీడీఓ శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో రోజుకు 100 మంది కూలీలతో పనులు చేపట్టేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. పశువుల తొట్టెల నిర్మాణం, పశుగ్రాసం సాగు చేపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతలు, మురుగు కాలువల చివరి ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలను సంతృప్తికర స్థాయిలో పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్రీధర్ ఆదేశించారు.

పట్టభద్రులందరూ మీ ఓటును నమోదు చేసుకోండి.

మీ భవిష్యత్తుకు మీరే నిర్ణయం తీసుకోండి

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 30:రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలంలోని గ్రాడ్యుయేట్ సోదర సోదరీమణులందరికీ విజ్ఞప్తి..పట్టభద్రులారా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,రిటైర్డ్ ఐ బి ఈఈ బొడ్డు సురేందర్ రావు (సాలయ్య) సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలో నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కొత్తగా ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమై కొనసాగుతుందని ఆయన తెలిపారు.ఎలక్షన్ కమిషన్ పాత లిస్టును రద్దు చేసిందని,గతంలో ఓటు ఉన్నవారు కూడా మళ్ళీ కొత్తగా నమోదు చేసుకోవాలన్నారు. చాలామంది పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఇది ఎంత మాత్రం సరికాదన్నారు.మీ భవిష్యత్తు కోరకు మీరే నిర్ణయం తీసుకోవడానికి ఓటు హక్కు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు.యువత, ఉద్యోగుల,విద్యార్థుల సమస్యలపై చర్చించడానికి మండలిలో పట్టపత్తుల ఎమ్మెల్సీ పాత్ర చాలా ప్రముఖంగా ఉంటుందన్నారు.డిగ్రీ / ఇంజనీరింగ్ / ఏదైనా సమానమైన డిగ్రీ పూర్తి చేసి 3 సంవత్సరాలు 31-10-2023 లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులన్నారు.నవంబర్ ఆరు నాటి చివరి తేదీ వరకు ఎదురు చూడకుండా ఈరోజే ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని వెంటనే ప్రారంభించాలి

బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు సాయిలి ప్రభాకర్

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్



వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు సాయిలి ప్రభాకర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా విభజన అనంతరం కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాలు ప్రారంభమై ప్రజలకు పరిపాలనా సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అయితే వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడంతో జిల్లా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం హనుమకొండలోని నక్కలగుట్టకు వెళ్లాల్సి వస్తోందన్నారు.దీంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు పరిపాలనను చేరువ చేయాలనే ఉద్దేశంతో వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఒకేచోట అందుబాటులో ఉంటే ప్రజలు తమ సమస్యలను సులభంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని అన్నారు.హనుమకొండ, వరంగల్ జిల్లాలను విలీనం చేసి ఒకే జిల్లాగా ఏర్పాటు చేసినప్పటికీ జిల్లా పరిపాలనా కార్యాలయం వరంగల్ ప్రాంతంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే చొరవ తీసుకోవాలని సాయిలి ప్రభాకర్ కోరారు.

ఇల్లందు, మణుగూరులో పోలీసుల రక్తదాన శిబిరాలు

- అమరవీరుల సంస్మరణోత్సవాల్లో భాగంగా నిర్వహణ

రక్తదానానికి ముందుకొచ్చిన యువత, విద్యార్థులు.



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30(మీడియా టుడే):
పోలీస్ అమరవీరుల సంస్మరణోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాలు సేవాభావాన్ని చాటాయి. శుక్రవారం ఇల్లందు, మణుగూరు సబ్ డివిజన్ల పరిధిలో మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించారు. యువత, విద్యార్థులు, పోలీసు అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకొచ్చారు.ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక రాజస్థాన్ సేవా ట్రస్ట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శిబిరానికి సింగరేణి ఇల్లందు జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజ సేవలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు తరచూ రక్తం అవసరమవుతుందని, వారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియా బాధితుల అవసరాల కోసం సంకల్ప సేవా సమితికి అందజేయనున్నట్లు వెల్లడించారు. రక్తదాతలను అధికారులు అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ....మణుగూరులో నిర్వహించిన రక్తదాన శిబిరంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,.. రక్తదానం ప్రాణాలను కాపాడే గొప్ప సేవ అని పేర్కొన్నారు. రక్తహీనతతో పాటు ప్రసవ సమయంలో తలెత్తే అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమని వివరించారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహించే బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ వంటి బలగాలతో పాటు రాష్ట్ర పోలీసు సిబ్బంది ఎండ, వాన, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజల భద్రత కోసం నిరంతరం సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రజలు ప్రశాంతంగా జీవించగలుగుతున్నారని, వారి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవా కార్యక్రమాల్లో భాగస్వాములై రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఇల్లందు సీఐలు సురేష్, సత్యనారాయణ, తిరుపతి, మణుగూరు సీఐ నాగబాబు, ఎస్ఐలు నాగేశ్, రవూఫ్, అశ్వాపురం సీఐ ఎల్లయ్య, ఎస్ఐ నాగేశ్వరరావు, ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాలు ప్రజల్లో సేవాభావాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందించేలా సాగాయి.

ఎల్ నినో సవాలును సమిష్టి కృషితో ఎదుర్కొందాం

మిర్యాలగూడ నియోజకవర్గం రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



మిర్యాలగూడ, అక్టోబర్ 30 (మీడియా టుడే):
ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తేనే రాబోయే రోజుల్లో ఎదురుకానున్న ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవం తంగా ఎదుర్కోగలమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎల్ నినో ప్రభావం, దాని వల్ల తలెత్తే పరిస్థితులు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై మిర్యాలగూడ పట్టణంలోని కళావేదికలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కంటే, సమస్య రాకముందే అప్రమత్తమై ముందస్తు చర్యలు తీసుకోవడమే బాధ్యతాయుతమైన పాలనకు నిదర్శనమని అన్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికల ప్రకారం రాబోయే నెలల్లో ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రతరం అయ్యే అవకాశాలున్న నేపథ్యంలో ప్రజలను, పశువులను, వ్యవసాయ రంగాన్ని కరువు పరిస్థితుల నుండి కాపాడేందుకు ఇప్పటి నుండే కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎల్ నినో సవాలును అధిగమించడంలో మిర్యాలగూడ నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుండాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు పిలుపునిచ్చారు. యాసంగిలో సాగర్ నీరు అందే అవకాశం లేదు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 537 అడుగులకు పడిపోయిందని, డెడ్ స్టోరేజ్‌కు ఎగువన అందుబాటులో ఉన్న నీరు సుమారు 55 టీఎంసీలు మాత్రమేనని ఎమ్మెల్యే వివరించారు. కేవలం బోర్లపై ఆధారపడి వరి సాగు చేసి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగయ్యే జొన్నలు, పెసర్లు, మినుములు తదితర ఆరుతడి పంటలను సాగు చేయాలని, అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని 198 గ్రామపంచాయతీలు, 48 మున్సిపల్ వార్డుల్లో ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. నీరు, విద్యుత్, భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించేలా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద వర్షపు నీటి సంరక్షణ పనులు, ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, నీటి నిల్వ నిర్మాణాలు, ఫీడర్ ఛానళ్ల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటిపై పడే వర్షపు నీటిని వృథా చేయకుండా సోక్‌పిట్లు, వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దామరచర్ల పెద్ద చెరువును మూసీ నది నీటితో నింపే అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రాబోయే కరువు పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో తన 12 నెలల జీతాన్ని బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలకు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వచ్చే జనవరి నుండి ప్రజలకు తాగునీటితో పాటు పెరుగన్నం అందించే కార్యక్రమాన్ని బిఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడతామని తెలిపారు. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కోవడం ఒక్క ప్రభుత్వ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ భాగస్వాములై సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గతంలో రాష్ట్రంలో 20,000 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ, ఎంత ఖర్చయినా విద్యుత్ కొనుగోలు చేసి రైతుల పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. మరోవైపు, దామరచర్ల లో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం వల్ల ప్రజలపై సుమారు రూ.40 వేల కోట్ల దీర్ఘకాలిక ఆర్థిక భారం పడిందని, 2015లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ నీటి వాటాను 299 టీఎంసీలకు పరిమితం చేయడం ద్వారా దక్షిణ తెలంగాణకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాటి నిల్వ సామర్థ్యం, ఎంతకాలం నీరు అందుబాటులో ఉంటుందనే అంశాలపై సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు నీటి వనరుల ఆడిట్ నిర్వహించాలని సూచించారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించి, నీటి నిల్వ నిర్మాణాలు, కూలీలు అధికంగా అవసరమయ్యే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు వేదికల్లో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని, ప్రతి శుక్రవారం జరిగే రైతుల అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న, తక్కువ కాలవ్యవధిలో పండే పంటలను సాగు చేయాలని, వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని, విద్యుత్‌ను కూడా పొదుపుగా వినియోగించాలని కోరారు. స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ఎల్ నినో ప్రభావం, దాని వల్ల ఎదురయ్యే పరిస్థితులు, వివిధ శాఖలు చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ కాలనీలో తాగునీటి కష్టాలకు చెక్

11 కుటుంబాలకు అందుబాటులోకి కమ్యూనిటీ బోర్‌వెల్.

తానూర్ అక్టోబర్ 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి
హిప్నెల్లి గ్రామంలోని జై భీమ్ కాలనీలో 11 కుటుంబాల దీర్ఘకాలిక తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ పంచాయతీ, గ్రామ సంఘం, వాష్ ప్రాజెక్టు సహకారంతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ బోర్‌వెల్‌ను శుక్రవారం ప్రారంభించారు. గతంలో మహిళలు 200 నుంచి 300 మీటర్ల దూరం వెళ్లి నీటిని తెచ్చుకునేవారు. దీంతో సమయం, శ్రమ వృథా కావడంతో పాటు కూలి పనులకు వెళ్లలేక ఆదాయం కోల్పోయేవారు. సమస్య పరిష్కారానికి గ్రామ సంఘం ద్వారా రూ.30 వేల వాష్ రుణం, వాటర్.ఆర్గ్ సహకారంతో మరో రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. మహిళా అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కె. శ్రీనివాస్ బోర్‌వెల్‌ను ప్రారంభించారు. మహిళలు వాష్ రుణాలను సద్వినియోగం చేసుకొని నీటి నిల్వ, పైపులైన్, మరుగుదొడ్ల సౌకర్యాలను మెరుగుపరుచుకోవాలని ప్రాజెక్టు అధికారి మేత్రి ప్రవీణ్ సూచించారు. ఏపీఎం సులోచన రెడ్డి మాట్లాడుతూ బోర్‌వెల్‌తో మహిళల సమయం, శ్రమ ఆదా అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగాసాగర, ఉపసర్పంచ్ గంగాధర్, అనసూబాయి, వీఓఏ శివరామ్, సీసీ పోశెట్టి, సాయినాథ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ వేదికగా వర్ధన్నపేట కాంగ్రెస్ నేతల సందడి

ఏఐసీసీ పిలుపుతో ఢిల్లీకి తుల్ల రవి.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల పయనం.



వర్ధన్నపేట, అక్టోబర్ 30, మీడియా టుడే

దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సిద్ధమయ్యారు. ఏఐసీసీ, టీపీసీసీ అధిష్ఠానం పిలుపు మేరకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఢిల్లీకి బయలుదేరారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుల్ల రవి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీ పయనమయ్యారు. పార్టీ అధిష్ఠానం నుంచి వచ్చిన పిలుపుతో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యక్రమానికి సమాయత్తమయ్యారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు తుల్ల రవికి తోడుగా ఢిల్లీకి బయలుదేరడం స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమయ్యాయి.ఈ పర్యటనలో వర్ధన్నపేట సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు దుబ్బ అంజయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ దాడి రాజు, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి, ల్యాబర్తి ఉపసర్పంచ్ సంకినేని గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

11 కేవీ విద్యుత్ వైర్ తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలు

అత్యవసర సమయంలో ఆదుకున్న

108 సిబ్బందిఈ ఎం టి రవి, పైలట్ రమేష్



నర్సంపేట,మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 30

శంకరం తండాలో 11 కేవీ విద్యుత్ వైర్ తగలడంతో పశ్చిమ బెంగాల్‌కు చెందిన అనికూల్ హక్యూ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఈఎంటీ రవి, పైలట్ రమేష్ ఘటన స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన అనికూల్ హక్యూను అంబులెన్స్‌లోకి తరలించి, గాయాలను శుభ్రపరిచి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ఆక్సిజన్ అందిస్తూ సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమయంలో సకాలంలో స్పందించి అత్యవసర వైద్య సేవలు అందించిన 108 సిబ్బంది రవి, రమేష్‌లను స్థానికులు అభినందించారు.

నిరుపేద గొర్రెల కాపరి కుటుంబానికి న్యాయం చేయాలి : జిల్లా కలెక్టర్‌కు వినతి

యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 30

పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన ఎద్దు వేణు యాదవ్ నిరుపేద కుటుంబానికి చెందిన గొర్రెల కాపరి. ఇంటి పక్కనే చిన్నపాటి షెడ్డు ఏర్పాటు చేసుకొని గొర్రెలను మేపుకుంటూ జీవనోపాధి గడుపుతున్నాడు.అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు గొర్రెల పాకను తొలగించాలని ఒత్తిడి చేస్తూ, ఆయన కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ సమస్యపై స్పందించిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు నిరుపేద గొర్రెల కాపరి కుటుంబం జీవనోపాధికి ఆటంకం కలగకుండా, సమస్యపై తక్షణమే స్పందించి విచారణ జరిపి ఎద్దు వేణు యాదవ్ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు మారవేణి రాజు శ్రీశైలం రాములు , మల్లేశం , రామకృష్ణ ఎల్లయ్య , అమ్ముల అశోక్ పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్ కి మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ సహాయక బృందాలు

మిర్యాలగూడ, అక్టోబర్ 30 (మీడియా టుడే):



ఆంధ్రప్రదేశ్ లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణకు తెలంగాణ విద్యుత్ సంస్థ సహాయక బృందాలను పంపింది. టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ పాటిల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు నల్గొండ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ నుండి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. తుఫాన్ కారణంగా ఏపీలోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకూలాయి. పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక వాహనాలు, అత్యాధునిక బ్యాటరీ ట్రీ ప్రూనర్లు, అత్యవసర పరికరాలతో మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది శుక్రవారం తెల్లవారుజామున బయలుదేరారు. ఉన్నతాధికారులు జెండా ఊపి బృందాల వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ ఆచారి, డివిజన్ ఏడీఈలు తిరుపతయ్య, కోడిరెక్క రవికుమార్, ఇందిరా, ఏఈలు వినోద్ కుమార్, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జానయ్య, కృష్ణారెడ్డి, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్లు మారం శ్రీనివాస్, వీరభద్రం, ఎల్లయ్య చారి, బిక్షం, జలంధర్, భాస్కర్, సతీష్, వెంకటరత్నం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో గ్రామసభలు




యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 30:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలంలో పలు గ్రామాలలో గ్రామ సభలు గ్రామపంచాయతీ యందు సర్పంచ్ ల ఆధ్వర్యంలో ఎల్-నినో - ప్రభావం వలన ఏర్పడబోయే కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రామన్నపేట మండలం లో శుక్రవారం రోజు కక్కిరేణి,ఎన్నారం మరియు కుంకుడుపాముల గ్రామాలలో లో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది.రాబోయే రోజుల్లో నీటి కొరత రాకుండా వి బి జి రామ్ జి పథకం ద్వారా చేయ వలసిన జల సంరక్షణ పనులను అందరికీ వివరించడం జరిగింది.ఇట్టి గ్రామ సభలకు ఎంపీడీఓ,వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్ లు,వార్డు సభ్యులు,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు రూ.8.07 కోట్ల పరిహారం పంపిణీ

యాచారం, అక్టోబర్ 30 (మీడియా టుడే):



మండల పరిధిలోనీ మొండి గౌరెల్లి గ్రామంలో భూసేకరణలో భూములు కోల్పోతున్న 19 మంది రైతులకు రూ.8.07 కోట్ల పరిహారం చెక్కులను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, గ్రామ సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మొత్తం 26 ఎకరాల 36 గుంటల భూమికి సంబంధించి ఈ పరిహారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..
ప్రభుత్వం ఎకరాకు రూ.30 లక్షల పరిహారంతో పాటు 121 గజాల చొప్పున హెచ్ఎండీఏ లేఅవుట్‌లో ప్లాట్లు అందిస్తోందని తెలిపారు. భూ సమస్యలపై వచ్చిన 112 ఫిర్యాదులను పరిశీలించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని అధికారులను సూచించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా కాలుష్యరహిత పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.అభ్యంతరాలు లేని భూములకు పరిహారం చెక్కుల పంపిణీ నిరంతరాయంగా కొనసాగిస్తామని ఆర్డీఓ వై. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూ వివాదాలు, అభ్యంతరాలు ఉన్న రైతుల సమస్యలను పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఏఐకేఎస్ మహాసభలు జయప్రదం కోరుతూ భారీ బైక్ ర్యాలీ గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం

సామినేనిహత్యహంతకులఅరెస్టులోసిపికట్టుకథలకునిరసనగాదిష్టిబొమ్మ దగ్ధం

హంతకులగుర్తింపులోపోలీసులకట్టుకథలుకట్టిపెట్టినిజమైన హంతకులకోసందృష్టి పెట్టాలి



నేలకొండపల్లి అక్టోబర్30 మీడియా టుడే ప్రతినిధి

నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభల జయప్రదం కోరుతూ శుక్రవారం సిపిఐ(ఎం) తెలంగాణ రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి బయలుదేరిన భారీ బైక్ ర్యాలీ మండలంలోని గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం, నాచేపల్లి నుండి మంగాపురంతండా, రాయగూడెం, చెరువుమాదారం, భైరవునిపల్లి, బోదులబండ, మీదుగా కొనసాగింది. అక్కడినుండి మంద్రాజుపల్లి, కొత్తూరు, చెన్నారం, రాజేశ్వరపురం, మోటాపురం, గ్రామాలలో విస్తృత ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతులు ఆరుగాలం అనేక వ్యయ ప్రయాసల కోర్చి పండించిన వివిధ పంటలకు గిట్టుబాటు ధరలను చెల్లించడంలో, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రైతులు తాము పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో పెరిగిన పెట్టుబడులు, తగ్గిన దిగుబడిలతో అప్పుల ఊబిలోకి కూరుకుపోయి గత్యంతరం లేక అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు ఏమాత్రం సోయి లేకుండా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని, మట్టిని నమ్ముకున్న అన్నదాతకు కష్ట నష్టాలు అనేకం ఎదురైనా బెదరకుండా ఆత్మవిశ్వాసంతో దేశానికి అన్నం పెట్టేందుకు అహర్నిషలు కృషి చేస్తూ తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతటి మహోన్నతమైన వ్యవసాయ రంగం పట్ల, రైతాంగం పట్ల ప్రభుత్వాలు ఏమాత్రం కనికరం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. అన్నం పెట్టే రైతన్నకు దండం పెట్టాల్సిన పాలకులు వారి వ్యక్తిగత స్వార్థం, స్వలాభం కోసం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగం నుండి అన్నదాతను దూరం చేసేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. రైతాంగ సమస్యలను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంపదను కార్పొరేషన్ శక్తులకు కట్టబెడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకుల కుట్రలను తిప్పికొట్టేందుకు రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజానీకం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభలు పాలక ప్రభుత్వాల కుట్రలను తిప్పికొట్టేందుకు అవసరమైన ఉద్యమ కార్యచరణను రూపొందించబోత ున్నాయన్నారు. సుదీర్ఘకాలం తర్వాత జరిగే ఏఐకేఎస్ జాతీయ మహాసభల నిర్వహణకు నల్లగొండ పట్టణం వేదిక కాబోతుందని, 15న లక్షలాదిమందితో జరిగే గొప్ప భారీ బహిరంగ సభతో ఎరుపుమయం కాబోతుందన్నారు. వేలాదిమంది రైతాంగం, కార్యకర్తలతో భారీ రెడ్ షర్ట్ కవాతు, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించే అనేక కళా ప్రదర్శనలతో నల్లగొండ పట్టణం మారుమోగుతుందన్నారు. ఈ మహాసభలకు ఏఐకేఎస్ జాతీయ నాయకులతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న 2000 మంది వ్యవసాయ రంగం పట్ల అత్యంత అనుభవం కలిగిన సుశిక్షితులైన రైతు ప్రతినిధులు మహాసభలకు హాజరవుతున్నారన్నారు. మహాసభలలో దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, పంటల గిట్టుబాటు ధరలు, వ్యవసాయ చట్టాలు వంటి అనేక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందిస్తారన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ చారిత్రక మహాసభలలో రైతాంగం, వ్యవసాయ కూలీలు, కార్మికులు మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చింతకాని మండలం పాతర్లపాడులో గత ఏడాది క్రితం హత్యకు గురైన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నేత సామినేని రామారావు హత్య కేసులో అసలైన హంతకులు దోషులను పట్టుకోకుండా హత్యతో ఎటువంటి సంబంధం లేని అనుమానితుల పేరుతో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన నలుగురు వ్యక్తులను ఖమ్మం సీపీ సునీల్ దత్ గత గురువారం అరెస్టు చేసి కట్టు కథలు చెప్పడాన్ని నిరసిస్తూ మండలంలోని అనాసాగరం, మోటాపురం గ్రామాలలో సిపి సునీల్ దత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఏడాది క్రితం జరిగిన హత్యకు సంబంధించిన నిజమైన హంతకులను గుర్తించలేని పోలీస్ అధికారులు, అసమర్ధ మంత్రులు కావాలనే హంతకులను కాపాడేందుకే హత్యతో ఎటువంటి సంబంధం లేని తెల్లారుపల్లికి చెందిన నలుగురిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సామినేని రామారావును హత్య చేసిన హంతకులను గుర్తించడంలో సంబంధిత పోలీసు అధికారులు, మంత్రులు ఇకనైనా వారి కట్టు కథలను కట్టిపెట్టాలని, నిజమైన హంతకులను గుర్తించే పనిలో నిమగ్నం కావాలని లేనియెడల వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు, నాయకులు భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, బలుసు ప్రమీల, ఎడ్ల తిరుపతిరావు, మందడపు మురళీకృష్ణ, అనాసాగరం మోటాపురం గ్రామ సర్పంచులు బొడ్డు రాంబాబు, ఏలూరి రామారావు, బొడ్డు మధు, రాసాల నవీన్, పెద్దిరాజు నరసయ్య దుగ్గి నరసింహారావు పెదపాక మల్లేశ్వరరావు, కె.వి చారి, యలమద్ది లెనిన్, కూరపాటి ప్రసాద్, చింతలపాటి భాస్కర్, గాదె వెంకటేశ్వర్లు, కాల్వ కోటేశ్వరరావు, ఎస్.కె మహిమూద్, దండ సత్యనారాయణ, దండా సైదారావు, తదితరులు పాల్గొన్నారు.

హత్యా రాజకీయాల సంస్కృతి ఎవరిదో జిల్లా ప్రజలకు తెలుసు

-అత్యంత సంక్లిష్టమైన రామారావు హత్య మిస్టరీని చేయించిన పోలీసులకు అభినందనలు తెలిపారు.

-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో హత్యా రాజకీయాల సంస్కృతి ఎవరిదో జిల్లా ప్రజలకు క్షుణ్ణంగా తెలుసని అన్నారు.మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పై సి పి యం నాయకులు చేస్తున్న ఆరోపణలు సత్య దూరమని అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠంచెప్తారనిఅన్నారు.గతంలో మధిర నియోజకవర్గం లో హత్యలు,నిరంతర కొట్లాటలతో రక్తం ఏరులై ప్రవహించేదని భట్టి విక్రమార్క మల్లు మొదటి సారి శాసనసభ సభ్యులు అయిన తర్వాత నియోజకవర్గంలో శాంతి నెలకొందని, భట్టి విక్రమార్క మల్లు శాంతి స్వభావులని,ప్రజాస్వామ్య,ప్రగతిశీల భావజాలం గల మచ్చలేని రాజకీయ నేత అని అన్నారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు , సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సామినేని రామారావు హత్య జరిగిన రోజు రామారావు కి అత్యంత సన్నిహితంగా ఉండే వ్యక్తి వచ్చి అన్నయ్య ఏడి అని అడిగితే బయటకు వెళ్లారని చెప్పగా ఇంటి ముందు చూసి మరల వెనకకి వెళ్ళి చూడగా రామారావు రక్తపు మడుగులో చనిపోయి ఉండటం గమనించారని, అదే రోజు ఉదయం 10.00 గంటలకు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్ లు పాతర్లపాడు రామారావు సతీమణితో మంతనాలు చేసి పాతర్లపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు బొర్రా ప్రసాద్,రామకృష్ణలు రామారావుని పొడిచి పారిపోయారని తప్పుడు కంప్లైంట్ రాయించి ఇచ్చారని, అనంతరం రామారావు హత్యపై పోలీసులు,సైన్స్ టెక్నికల్ టీములతో కలిసి సంక్లిష్ట మైన రామారావు హత్య కేసు మిస్టరీని చేయించారని,పోలీస్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటాబాబా, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య ,పుచ్చకాయల వీరభద్రం,మొక్క శేఖర్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు బచ్చలకూర నాగరాజు, బోజెడ్ల సత్యనారాయణ,దామా స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ కసరత్తు ముమ్మరం

ఇల్లందు మార్కెట్ యార్డులో సన్నాహక సమావేశం

సర్వోత్తమ్ రెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపు



ఇల్లందు: నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కసరత్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం ఇల్లందు మార్కెట్ యార్డులో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి మద్దతుగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. తన రాజకీయ ప్రస్థానంలో రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ రావడానికి సహకరించిన రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబం పట్ల తనకున్న కృతజ్ఞతాభావాన్ని గుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబానికి రుణం తీర్చుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు.పట్టభద్రుల సమస్యలపై పూర్తి అవగాహన ఉండటంతో పాటు, విద్యావంతుల ఆకాంక్షలు, నిరుద్యోగుల ఇబ్బందులు, ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకునే వ్యక్తి సర్వోత్తమ్ రెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు. పట్టభద్రుల గొంతుకగా నిలిచి, వారి సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు ఆయనకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.పట్టభద్రుల ఓటు కేవలం ఒక ఎన్నికకు పరిమితం కాకుండా, తమ భవిష్యత్తు సమస్యలను ప్రస్తావించే ప్రతినిధిని ఎన్నుకునే బాధ్యతగా భావించాలని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. సర్వోత్తమ్ రెడ్డికి మద్దతుగా పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు తెలపాలని కోరం కనకయ్య కోరారు.ఈ సమావేశంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ జెడ్పీటీసి మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ నాయకులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర,మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ డివి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.పట్టభద్రుల మద్దతు కూడగట్టడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కార్యాచరణ, ప్రచార వ్యూహాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు....

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

-సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్

-రైతులకు రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



మహబూబ్ నగర్, అక్టోబర్30. (మీడియా టుడే ప్రతినిధి):-

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.శుక్రవారం మహబూబ్‌నగర్ నగరంలోని మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు.గతంలో వ్యవసాయం రైతులకు భారంగా ఉండేదని, రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీ అమలు చేసి రుణభారం నుంచి ఉపశమనం కల్పించిందన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలుకు అదనంగా రూ. 500 బోనస్ అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.మరోవైపు పేద ప్రజలకు పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో రేషన్ కార్డుదారులకు ప్రతి ఒక్కరికీ నెలకు ఆరు కిలోల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం, పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతలని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు ప్రశాంత్, రమేష్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, పీర్ మహ్మద్ సాధిక్, మార్కెట్ యార్డు కార్యదర్శి అనిత
తదితరులు పాల్గొన్నారు.

యంత్రాల పని గంటలు పెంచాలి

డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ.

- రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన.



మణుగూరు, అక్టోబర్ 30 (మీడియా టుడే):

మణుగూరు ఏరియాకు నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో కృషి చేయాలని సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ సూచించారు. శుక్రవారం ఏరియాలో పర్యటించిన ఆయన జీఎం దుర్గం రామచందర్, ఇతర అధికారులతో కలిసి ఓసీ-4, ఓసీ-2 వ్యూ పాయింట్లు, కోల్ బెంచ్, డంపర్ సెక్షన్‌లను సందర్శించి ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపు, యంత్రాల పనితీరు, రవాణా కార్యకలాపాలను పరిశీలించారు.అందుబాటులో ఉన్న షావెల్స్, డంపర్లు, ఇతర భారీ యంత్రాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, యంత్రాల పని గంటలను రోజుకు 16 గంటలకు పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సాంకేతిక సమస్యలతో పని గంటలు వృథా కాకుండా ముందస్తు నిర్వహణ, సకాలంలో మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. కోల్ బెంచ్ వద్ద బొగ్గులో మట్టి, రాళ్లు, ఇతర మలినాలు కలవకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.ఉత్పత్తి పెంపుతో పాటు రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గనుల్లో పనిచేసే ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డంపర్ సెక్షన్‌లో ఉద్యోగులతో మాట్లాడి వారి పని పరిస్థితులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తి, నాణ్యత, రక్షణ అంశాల్లో సమష్టి బాధ్యతతో పనిచేసి ఏరియా లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో పీకేఓసీ ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాస చారి, డీజీఎం (సర్వే) ఎల్. దయాకర్, మేనేజర్లు డి. రమణ రెడ్డి, సురేశ్, జూనియర్ సర్వే అధికారి సర్వర్ నబీ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వాదుల సంగమం సదస్సును విజయవంతం చేయండి.

నిజామాబాదు అక్టోబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి):



నవంబర్ మూడో తేదీ నాడు భాగ్యనగరంలోని నాగోల్ శుభం కన్వెన్షన్ లో జరుగుతున్న పూర్వ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు మరియు జాతీయవాదుల కలయిక కార్యక్రమం జరుగుతా ఉంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుపుతూ పోస్టర్లను ఈరోజు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పూర్వ విద్యార్థి పరిషత్ నాయకులు ఎం జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ లో అనేక దశాబ్దాలుగా పనిచేసిన ఎక్కడెక్కడో స్థిరపడ్డటువంటి ఉస్మానియా కాకతీయ యూనివర్సిటీలతో పాటు రాష్ట్రంలో ఉన్నటువంటి పూర్వ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అందరిని ఒక దగ్గరికి తీసుకురావడం కోసం ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. సంస్థ సిద్ధాంతం కోసం యూనివర్సిటీలలో, హాస్టల్లో నక్సలైట్ల కు, రాడికల్స్ కు వ్యతిరేకంగా పనిచేసే ఈరోజు అనేక క్యాంపస్ లను కాషాయం చేసినటువంటి పూర్వ విద్యార్థి పరిషత్ కార్యకర్తల యొక్క సమూహం ఒక వద్ద కలుసుకొని సదస్సు నిర్వహించడం శుభ పరిణామం కావున ఈ యొక్క కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ఏ స్థాయిలో ఉన్న ఏ రంగంలో ఉన్న అందరూ హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి పరిషత్ జాతీయ కార్యదర్శి ఽ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్, కాసం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు అని తెలిపారు.ఈ పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో అడ్డూరి శ్రీనివాస్,యెండల సుధాకర్, స్వామి యాదవ్, చైతన్య, బిట్ల.రవి, బాలాజీ, వెంకటేష్, శరత్ చంద్రా, నవీన్, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ మండల రైతు వేదికలో మొక్కజొన్న పొద్దు తిరుగుడు విత్తనాల పంపిణీ

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం



హుస్నాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు మొక్కజొన్న మరియు పొద్దు తిరుగుడు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్నీ మండల వ్యవసాయ అధికారిణి వేల్పుల పూజ, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులకు మొక్కజొన్న పొద్దు తిరుగుడు విత్తనాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్--ఆయిల్ సీడ్స్ (చీవీజూ-ూూ) పథకం కింద పొద్దు తిరుగుడు విత్తనాలను మరియు చీఖీూచీవీ పథకం కింద మొక్కజొన్న విత్తనాలను సబ్సిడీతో రైతులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.మండలానికి మొత్తం 4 క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలు 1.25 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు విత్తనాలు మంజూరైనట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజాప్రతినిధులు,రైతులు సంజీవ రెడ్డి,మహేందర్ రెడ్డి, మౌటం నర్సయ్య, సుంకరి ఓదెలు,ఏఈఓ లు నాగార్జున, స్వామి, విజయ్, సంగీత ల తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ దొడ్డాచారి నిహారిక దంపతులకు రామయ్య తలంబ్రాలు

మర్కుక్ అక్టోబర్ 30 మీడియా టూ డే



భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు, కల్యాణ శేష వస్త్రాలను శుక్రవారం నాడు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ముమ్మడి దొడ్డాచారి నిహారిక దంపతులకు అందజేసి తలంబ్రాల విశిష్టతను వాటి పవిత్రతను తెలియజేసి ఆశీర్వదించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల రామయ్య కళ్యాణానికి గోటితో వడ్లు ఒలిచి అందించి రామభక్తిని చాటుకున్నారన్నారని తెలిపారు. వీరి రామభక్తి అమోఘం అని కొనియాడి ముత్యాల తలంబ్రాలు అందించామన్నారు. తలంబ్రాలు అందుకున్న ముమ్మడి దొడ్డాచారి నిహారిక దంపతులు మాట్లాడుతూ తాము భద్రాచలం వెళ్లలేక పోయినా కల్యాణ తలంబ్రాలు అందడం ఎన్నో జన్మల పుణ్యఫలమని అన్నారు. రామయ్య తలంబ్రాలు కొన్నైనా మన ఇంట్లో ఉంటే శ్రీరామరక్ష అన్నారు.

బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నది ఎక్సైజ్ అధికారులేనా?

నిజాంపేట్‌లో యథేచ్ఛగా బెల్ట్ షాపులకు మద్యం తరలింపు -- పట్టించుకోని అధికారులు

అధికారుల నిర్లక్ష్యంపై అబ్దుల్ రహీం ఆగ్రహం



నారాయణఖేడ్, అక్టోబర్ 30:

నిజాంపేట్ మండల కేంద్రంలో బెల్ట్ షాపుల నిర్వహణ యథేచ్ఛగా కొనసాగుతోందని, నిబంధనలకు విరుద్ధంగా మద్యం సరఫరా జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల కేంద్రంలోని ఫుల్ టు మద్యం దుకాణం నుంచి ఆటోల ద్వారా బెల్ట్ షాపులకు బహిరంగంగా మద్యం తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. శుక్రవారం మధ్యాహ్నం మద్యం దుకాణం నుంచి ఆటోల్లో మద్యం తరలిస్తున్న దృశ్యాలను స్థానికులు చిత్రీకరించి ఆధారాలు సేకరించినట్లు తెలిపారు.బెల్ట్ షాపులకు బహిరంగంగా మద్యం సరఫరా జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అబ్దుల్ రహీం ప్రశ్నించారు. అక్రమ మద్యం రవాణాపై ఆరోపణలు, ఆధారాలు వెలుగులోకి వస్తున్నా అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే బెల్ట్ షాపుల నిర్వహణకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని విమర్శించారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కొనసాగుతున్న బెల్ట్ షాపులపై తక్షణమే విచారణ చేపట్టి, అక్రమ మద్యం సరఫరాకు అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిజాంపేట్‌లో జరుగుతున్న మద్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అక్రమాలకు పాల్పడిన వారితో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలిన సంబంధిత అధికారులపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అబ్దుల్ రహీం డిమాండ్ చేశారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

- చట్టపరమైన చర్యలు తప్పవు.- -సీనియర్లతో పరిచయాలు పెంచుకోండి

ర్యాగింగ్‌కు భయపడకుండా స్వేచ్ఛగా విద్యను అభ్యసించండి.

-సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలి.. భయపెట్టే వారిగా కాదు.--జిల్లా ఎస్పీ జానకి.



మహబూబ్ నగర్ అక్టోబర్ 30(మీడియా టుడే ప్రతినిధి):-

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు ఏమాత్రం చోటు ఉండకూడదని, స్నేహం పేరుతో తోటి విద్యార్థులను వేధించడం, అవమానించడం, మానసికంగా లేదా శారీరకంగా ఇబ్బందులకు గురిచేయడం చట్టరీత్యా తీవ్రమైన తప్పిదమని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, అన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులపై కళాశాల పరంగా కఠినమైన క్రమశిక్షణా చర్యలతో పాటు, నేర స్వభావాన్ని బట్టి పోలీసు కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శుక్రవారం ఎస్.వి.ఎస్. డెంటల్ కాలేజీలో మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం డెంటల్ విద్యార్థుల కోసం నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలు, విద్యార్థుల బాధ్యతలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థి దశ అనేది జీవితంలో అత్యంత కీలకమైన సమయమని, ముఖ్యంగా వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు క్రమశిక్షణ, మానవత్వం, సేవాభావం, పరస్పర గౌరవం వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకులుగా నిలవాలే తప్ప, వారిని భయపెట్టడం, అవమానించడం, బలవంతంగా పనులు చేయించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, శారీరకంగా లేదా మానసికంగా వేధించడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు.పరిచయంచేసుకోవడం, స్నేహపూర్వకంగా మాట్లాడటం, చదువులో సహకరించడం మంచి సంప్రదాయమని, అయితే వాటి పేరుతో హద్దులు దాటి ఇతరులను ఇబ్బందులకు గురిచేయడం ర్యాగింగ్ పరిధిలోకి వస్తుందని వివరించారు. ర్యాగింగ్ వల్ల బాధిత విద్యార్థుల్లో భయం, ఆత్మన్యూనతాభావం, మానసిక ఒత్తిడి ఏర్పడటమే కాకుండా వారి విద్యాభ్యాసం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.ర్యాగింగ్‌కు పాల్పడినట్లు నిర్ధారణ అయితే యాంటీ ర్యాగింగ్ నిబంధనల ప్రకారం సస్పెన్షన్, పరీక్షలకు అనర్హత, హాస్టల్ నుంచి తొలగింపు, జరిమానా, కళాశాల నుంచి బహిష్కరణ వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా దాడులు, బెదిరింపులు, వేధింపులు వంటి నేరాలకు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం పోలీసు కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఏ విద్యార్థి అయినా ర్యాగింగ్‌కు గురైతే భయపడకుండా వెంటనే కళాశాల యాజమాన్యం, యాంటీ ర్యాగింగ్ కమిటీ లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ర్యాగింగ్‌ను ప్రోత్సహించడం, చూసి చూడనట్లు వ్యవహరించడం కూడా సమాజానికి, తోటి విద్యార్థులకు హానికరమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి, మంచి వైద్యులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ర్యాగింగ్ రహిత విద్యాసంస్థల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్నేహం, సహకారం, క్రమశిక్షణతో కూడిన వాతావరణాన్ని కల్పించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కె.వెంకట్ రెడ్డి, ఎస్.వి.ఎస్. ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ చైర్మన్, డాక్టర్ మునిశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్, అడ్వకేట్ రవికుమార్ యాదవ్, ఇతర అధ్యాపకులు, మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు కలిపి సుమారు 200 మంది పాల్గొన్నారు.

అసంపూర్తి పనులకే బిబిల్లులు

దళిత మాజీ సర్పంచ్ చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు నిరాకరణ

రామాపురంలో కమిషన్ల రగడ

చిలుకూరు, అక్టోబర్ 30 మీడియా టుడే



రామాపురం గ్రామ పంచాయతీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలకు బిల్లులు చెల్లిస్తూ, తాను చేసిన అభివృద్ధి పనులకు మాత్రం బిల్లులు నిలిపివేశారని ఓ దళిత మాజీ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్ష, కమిషన్ల డిమాండ్ల వల్లే తన బిల్లులు ఆగిపోయాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.అసంపూర్తి పనులకు ముందస్తు బిల్లులు..గ్రామంలో అసంపూర్తిగా నిర్మించిన టాయిలెట్లకు అధికార వర్గం ముందుగానే బిల్లులు చెల్లించిందని మాజీ సర్పంచ్ తెలిపారు. టాయిలెట్ నిర్మించిన వ్యక్తి తమ వర్గానికి చెందినవాడు కావడంతో ఉపసర్పంచ్ సంతకం పెట్టి బిల్లులు ఇప్పించారని, కానీ తాను దళితుడైనందున తన పనుల బిల్లులను నిలిపివేస్తున్నారని పేర్కొన్నారు. తాను చేసిన పనులకు ప్రస్తుత సర్పంచ్ సంతకం చేసినప్పటికీ, ఉపసర్పంచ్ మాత్రం సంతకం పెట్టడానికి నిరాకరిస్తున్నారని ఆరోపించారు. కమిషన్ ఇస్తేనే సంతకాలు!టాయిలెట్ బిల్లు మంజూరు కోసం గతంలో రూ. 20,000 కమిషన్ తీసుకున్నారని, తన బిల్లుల మంజూరుకు కూడా కమిషన్ ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని మాజీ సర్పంచ్ ఆరోపించారు. “నేను దళితుడిని, లంచం/కమిషన్ ఇచ్చే స్థోమత నాకు లేదు” అని చెప్పినప్పటికీ మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని తెలిపారు. దీనిపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి విచారణ చేపట్టినప్పటికీ, ఉపసర్పంచ్ మరియు వారి భర్త బెదరకుండా లంచం ఇవ్వకపోతే ఆ పనులను ‘దొంగ బిల్లులు’గా చిత్రీకరిస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు.రూ. 2.30 లక్షల పాత బకాయిలు పెండింగ్..గతంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎంపీపీఎస్ పాఠశాలలో ‘మన ఊరు – మన బడి’ కింద చేపట్టిన పనులను పూర్తి చేసినప్పటికీ, ఇంకా రూ. 2,30,000 బిల్లులు రావాల్సి ఉందని ఆయన గుర్తుచేశారు. గ్రామాభివృద్ధి కోసం సొంత నిధులు వెచ్చించి కష్టపడి పనులు పూర్తి చేసినా, కమిషన్లు ఇవ్వలేదన్న నెపంతో బిల్లులు ఆపివేయడం తీవ్ర బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నిష్పాక్షిక విచారణ జరిపి, తనకు రావాల్సిన న్యాయబద్ధమైన బిల్లులను విడుదల చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదునువిజయవంతం చెయ్యాలి

పాలేరునియోజకవర్గఇన్‌చార్జ్ నున్నారవికుమార్ పిలుపు

నేలకొండపల్లి అక్టోబర్ 30 మీడియా టుడే ప్రతినిధి



ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీఎన్నికలనేపథ్యంలో అర్హులై న పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నున్నారవికుమార్పిలుపునిచ్చారు. శుక్రవారంనేలకొండపల్లి మండల పరిధిలోని నేలకొండపల్లి,నాచేపల్లి, చెరువుమాధారం, రాయగూడెం బుద్ధారం, అరేగూడెం గ్రామాలలో బి జె పి బృందం విస్తృతంగా పర్యటించి, ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా నున్నారవికుమార్మాట్లాడుతూ .నియోజక ర్గపరిధిలోని పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు,విశ్రాంత (రిటైర్డ్) ఉద్యోగులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్యంలోఓటు హక్కు అత్యంత కీలకమైనదని, విద్యావంతులైన గ్రాడ్యుయేట్లు ఓటరుగాన మోదైతమగళాన్ని వినిపించాలని పేర్కొన్నారు. జిల్లా మండల నాయకులు, పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను 100శాతం పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.ప్రతి గ్రామంలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి, దరఖాస్తు ఫారాల సమర్పణలో వారికి సహాయపడాలని కార్యకర్తలకు ూచించారు.ఈకార్యక్రమంలోవారితోపాటు గా బీజేపీ జిల్లా నాయకులు కోటి హనుమంతరావు , రాయలమురళీకృష్ణ, ఉడుం కాశయ్య, కాలింగ్ వెంకటేశ్వర్లు, సామినేని మురళి , వెలిగేటి వెంకటేశ్వర్లు, సూరేపల్లె ప్రసాద్, నున్నా వెంకటేశ్వర్లు, గోరంట్ల డిటల్ బీజేపీ జిల్లా, మండల, స్థానిక పోలింగ్ బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వలిగొండ మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

కుంభం అనిల్ కుమార్ రెడ్డి



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 30


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వలిగొండ, యెదుల్లగూడెం, పొద్దటూరు, మాందాపురం గ్రామాల్లోఖూజూ ఆధ్వర్యంలో, వలిగొండ మండల కేంద్రంలో ఖూూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతులతో మాట్లాడి, కొనుగోలు ప్రక్రియ, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర, కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర అందించేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు సకాలంలో ధాన్యం విక్రయించే అవకాశం కల్పిస్తూ, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి ూూజూ చైర్మన్ గరిసె రవి, వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి, శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి మస్కు నర్సింహా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి వలిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు జానకి రాములు, సర్పంచ్ ల పోరం మండల అధ్యక్షులు, కంచన పల్లి సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి మండల రైతు సంఘం అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి సర్పంచ్ లు డైరెక్టర్లు ఎమ్మే మల్లేశం బంగారి మైపాల్ వలిగొండ మాజీ ఉప సర్పంచ్ పబ్బు సురేందర్ సీనియర్ నాయకులు కాసుల వెంకన్న మైసోళ్ళ యాదగిరి గంగదారి రాములు నారగోని ప్రమోద్ కుమార్ ఎమ్మే లక్ష్మయ్య తదితర నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

కుంభం అనిల్ కుమార్ రెడ్డి-మండల పరిధిలోని పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 30

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం వలిగొండ పట్టణ కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియను, ఆన్‌లైన్ ద్వారా పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునే విధానాన్ని, ఇప్పటి వరకు జరిగిన నమోదు ప్రక్రియ పురోగతిని సంబంధిత నాయకులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును పొందేందుకు నిర్దిష్ట విధానంలో ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి వలిగొండ సింగిల్ విండో చైర్మన్ గరిశే రవి శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండల చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు సీనియర్ నాయకులు మైసోళ్ళ యాదగిరి కాసుల వెంకన్న వలిగొండ పట్టణ, మండల ప్రజ ాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మంథనిలో ఘనంగా శిఖర కలాకర్షణ పూజలు



మంథని, అక్టోబర్ 30 (మీడియా టుడే) : మంథని పట్టణంలోని పురాతన శ్రీ గౌతమేశ్వర ఆలయంలో శిఖర కలాకర్షణ (కలశ పూజలు)కార్యక్రమం శుక్రవారం గౌతమేశ్వరాలయ చైర్మన్ గుండా రాజు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి గణపతి పూజ, పుణ్యాహవచనం, వాస్తు పూజ, నవగ్రహ పూజ, హోమం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు హాజరై పూజల్లో పాల్గొన్నారు. వారితో పాటు మంథని మున్సిపల్ చైర్మన్ పొద్దాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్బట్ల శీను, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఈవో రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

చలో కొత్తగూడెం అక్టోబర్ 31 న 17వ ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

ప్రజా ఫ్రంట్ వలిగొండ మండల అధ్యక్షులు రాపోలు పవన్ కుమార్ పిలుపు

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 30



తెలంగాణ ప్రజా ఫ్రంట్ 17 వ ఆవిర్భావసభను పురస్కరించుకొని కొత్తగూడెంలో నిర్వహించనున్న సభకు వలిగొండ మండలంలోని ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మేధావులు మహిళలు ఉద్యమకారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రజా ఫ్రంట్ వలిగొండ మండల అధ్యక్షుడు రాపోలు పవన్ కుమార్ పిలుపునిచ్చారు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య హక్కుల సాధన కోసం ప్రజా ఫ్రంట్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సంస్థ 17వ ఆవిర్భావ సభను విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సభలో ప్రజా సమస్యలు, సామాజిక అసమానతలు, ప్రజల హక్కులు, భవిష్యత్ కార్యాచరణ వంటిఅంశాలపైచర్చించనున్నట్లు తెలిపారు. వలిగొండ మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పత్రికా ప్రకటనలో కోరారు.

అన్నదాతలకు అండగా పీఎం కిసాన్ ఉండగా.

-కేంద్ర ప్రభుత్వం 24వ విడత నిధులు విడుదల చేయడం హర్షం వ్యక్తం చేసిన

గండీడ్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు కె.విజయ్ కుమార్ రెడ్డి.

మహబూబ్ నగర్. అక్టోబర్ 30 (మీడియా టుడే):-



దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరంతరం అడుగులు వేస్తోందని గండీడ్ మండల బీజేపీ అధ్యక్షులు కె.విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.అన్నదాతలకు అండగా పీఎం కిసాన్ ఉండగా. అనే నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ లోని బనాస్ కాంఠా జిల్లా, ధిల్దీ వేదికగా శుక్రవారం పీఎం కిసాన్ 24వ విడత నిధులను విడుదల చేసిన సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ విడతలో దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 9.34 కోట్ల మంది అర్హులైన రైతుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 18,680 కోట్లకు పైగా నిధులను ప్రధాని బటన్ నొక్కి నేరుగా జమ చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ప్రధాని మోదీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గండీడ్ మండలంలోని రైతు సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మోదీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

గూడూరులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

పీడియా టుడే

(మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 30)



పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకొని పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ గూడూరు పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత, స్థానిక ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గూడూరు సీఐ మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. విధి నిర్వహణలో వారు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ప్రజల భద్రతే లక్ష్యంగా నిరంతరం విధులు నిర్వహిస్తూ దేశం కోసం, సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని తెలిపారు. వారి సేవలను భావితరాలకు తెలియజేయడంతో పాటు, వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న యువత, ప్రజలు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ అమరవీరుల సేవలను గౌరవిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించేలా సాగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థి పీజీ అడ్మిషన్ సమస్య పై అండగా నిలిచిన మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎం.ఎస్. ఎఫ్) నాయకత్వం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు30/మీడియా టుడే:

ఉస్మానియా యూనివర్సిటీలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మాదిగ విద్యార్థి పీజీ అడ్మిషన్ సమస్యపై ఉస్మానియా యూనివర్సిటి డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ పాండురంగ రెడ్డిని ఎమ్మార్పియస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో విద్యార్థి సమస్యలపై ఉద్యమస్తున్న నాయకత్వం మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎం ఎస్ ఎఫ్) మాజీ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ,ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఆత్మకూరు(ఎం) మండల మాజీ అధ్యక్షులు మందుల లింగ స్వామి మాదిగ,పీజీ విద్యార్థిని మందుల శివాణి తదితరులు కలవడం జరిగింది.విద్యార్థి అడ్మిషన్ సమస్య క్లియర్ అవ్వడం జరిగింది.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్, అక్టోబర్30 (మీడియా టుడే):-

రాబోయే రోజుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. భవిష్యత్తులో కరువు పరిస్థితులు, నీటి కొరత వంటి సమస్యలు ఎదురైనా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులతో తాగునీటి సరఫరా, నీటి వనరుల లభ్యత, వేసవిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడెక్కడ తాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉందో ముందుగానే గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా తీవ్రమైన నీటి ఎద్దడి తలెత్తే గ్రామాలు, ప్రాంతాలను గుర్తించి, అక్కడ అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిశీలించి, అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో కూడిన కంటింజెన్సీ ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఆదేశాల మేరకు రాబోయే జూన్ నెల వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతోపాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తొలుత గుర్తించేది గ్రామస్థాయి సిబ్బందేనని పేర్కొంటూ, గ్రామస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి మండల, జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీడీఓలు, మిషన్ భగీరథ, నీటిపారుదల, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల్లో నీటి వనరుల పరిస్థితిని పరిశీలించాలని, సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన చోట అదనపు నీటి వనరులు, ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు, ఇతర అత్యవసర చర్యలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని సూచించారు.జిల్లా కేంద్రంతోపాటు మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ సూచించారు. ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, అవసరమైన నిధులు, అనుమతులు, ఇతర ప్రభుత్వ సహకారాన్ని సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, గ్రామాలవారీగా సమస్యలను తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అన్నారు. ప్రజా సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు ఇలాంటి సమీక్ష సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడం అవసరమని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి తో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ ఆర్ ఏ పునరుద్ధరించాలని గౌరవ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 30

కరీంనగర్ కు 8 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏను తిరిగి 17 శాతానికి పెంచేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తికరీంనగర్ నగరపాలక సంస్థ పరిధికి 8 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ విషయంలో జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని నివారించాలని కోరుతూ జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు గౌరవ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఐఏఎస్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.2018 మరియు 2025 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు, గెజిట్ నోటిఫికేషన్ల ద్వారా కరీంనగర్ సమీప గ్రామాలను మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేసిన నేపథ్యంలో, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ అభ్యర్థన మేరకు గతంలో జిల్లా కలెక్టర్ హెచ్‌ఆర్‌ఏకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా ఎస్ఈ, పంచాయతీరాజ్, ఎస్ఈ, ఆర్అండ్‌బీ, మున్సిపల్ కమిషనర్‌లతో కూడిన త్రిసభ్య కమిటీ ద్వారా నగర సరిహద్దు నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల దూరం, మ్యాపులతో కూడిన సమగ్ర సర్వే నివేదికను తెప్పించి, దాని ఆధారంగా కరీంనగర్ సమీపంలోని 21 గ్రామాలకు హెచ్‌ఆర్‌ఏను 11 శాతం నుంచి 17 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు 26 సెప్టెంబర్ 2025న గెజిట్ కూడా ప్రకటించబడింది.అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అనుమతి, రాటిఫికేషన్ లేదనే కారణంతో ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏను 17 శాతం నుంచి తిరిగి 11 శాతానికి తగ్గించడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురవుతున్నారని జేఏసీ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.గతంలో చేపట్టిన సర్వే, జారీ చేసిన ఉత్తర్వులు, గెజిట్ ప్రకటనను పరిగణనలోకి తీసుకొని, ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు తిరిగి 17 శాతం హెచ్‌ఆర్‌ఏ అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వానికి రాటిఫికేషన్ కోసం అవసరమైన ప్రతిపాదనలు తక్షణమే పంపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతిపై గౌరవ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఐఏఎస్ వెంటనే సానుకూలంగా స్పందిస్తూ, రాటిఫికేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఉద్యోగుల సమస్య పట్ల తక్షణమే స్పందించి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు సానుకూలంగా హామీ ఇచ్చిన గౌరవ జిల్లా కలెక్టర్ కి జిల్లా ఉద్యోగుల జేఏసీ నాయకులు, భాగస్వామ్య ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కి యావత్తు ఉద్యోగుల జేఏసీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి కన్వీనర్ మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్ టీఎన్జీవోల సంఘం కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మేందర్ సింగ్ గూడ ప్రభాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ మహిళా చైర్ పర్సన్ ఇరుమల్ల శారద సునీత నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి గౌఖూ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముస్కు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, గౌఖ జిల్లా అధ్యక్షులు పిన్నింటి తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి కోట శ్యాం కుమార్, గ్రాఖూ జిల్లా అధ్యక్షులు అన్నమనేని తిరుపతి రావు , ప్రధాన కార్యదర్శి జారతి నర్సయ్య, ంగనహీూ జిల్లా అధ్యక్షులు పోలాడి లక్ష్మణరావు, ణఖీ జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్ , ఖఖ జిల్లా అధ్యక్షులు గంప చంద్రశేఖర్ తదితర నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



విద్యార్థులు తమ వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

- పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

పోక్సో కోర్టు ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి రాధిక జైస్వాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 30

: పిల్లల రక్షణ, వారి హక్కులు, వ్యక్తిగత భద్రతపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, బాలలపై జరిగే లైంగిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి వేధింపులు లేదా అనుచిత ప్రవర్తన ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు తెలియజేయాలని పోక్సో కోర్టు ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి రాధిక జైస్వాల్ అన్నారు శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంబేద్కర్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా " సురక్షిత్ బచ్పన్ అభియాన్ " (రాబతీుఎంప్టత్ డీుఎప్తజుూుఅ ూఎప్తఅుూుఅ) పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాలల స్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు విద్యార్థులకు పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, బాలలపై లైంగిక నేరాలకు పాల్పడితే విధించే శిక్షలు, బాలల చట్టపరమైన హక్కులు, రక్షణ చర్యలు మరియు అందుబాటులో ఉన్న న్యాయ పరిష్కార మార్గాల గురించి వివరించారు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించడం, అనుచిత ప్రవర్తనను గుర్తించడం గురించి తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టె యొక్క ఉపయోగం, దాని నిర్వహణ మరియు ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించి, తమకు ఎదురయ్యే వేధింపులు, దుర్వినియోగం లేదా భద్రతకు సంబంధించిన సమస్యలను నిర్భయంగా ఫిర్యాదుల పెట్టె ద్వారా తెలియజేయవచ్చని ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండటం ఎంతో అవసరమని, పిల్లలపై జరిగే నేరాలను నివారించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సమిష్టిగా బాధ్యత వహించాలని ఈ సందర్భంగాసూచించారు. అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం మరియు అందుబాటులో ఉన్న న్యాయ పరిష్కారాల గురించి వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారు అందించిన అవగాహన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.బాలల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత.., బాలల హక్కులను కాపాడుతూ, వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. రమాదేవి, ప్రభుత్వ న్యాయవాది కల్యాణ్ చక్రవర్తి, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, పెంట శ్రీనివాస్, కుంట శ్రీనివాస్, కళ్యాణి, జైశ్వర్య ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల స్మారకార్థం ఇల్లందులో మెగా రక్తదాన శిబిరం



ఇల్లందు, మీడియా టుడే: – పోలీస్ అమరవీరుల సంస్మరణోత్సవాల్లో భాగంగా ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇల్లందులోని రాజస్థాన్ సేవా ట్రస్ట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి సింగరేణి జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ సమాజ సేవలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు తరచూ రక్తం అవసరమవుతుందని, వారి ప్రాణాలను కాపాడటంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియా బాధితుల అవసరాల కోసం సంకల్ప సేవా సమితికి అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరంలో యువకులు, విద్యార్థులు, పోలీస్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలను అధికారులు అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు సురేష్, సత్యనారాయణ, తిరుపతితో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుద్దెనపల్లి ఎస్సీ కాలనీ మార్గం విషసర్పాలతో జనం బెంబేలు

పూరకుంట కట్టపై కొండచిలువలు, పాముల సంచారం

రాత్రివేళ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పెద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు కాలని వాసుల విజ్ఞప్తి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 30



సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే ప్రధాన మార్గంలో వీధి దీపాలు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కాలనీకి చేరుకునే మార్గంలోని పూరకుంట కట్టపై, కాలనీ పరిసరాల్లో సరైన వెలుతురు లేక రాత్రి వేళల్లో చిమ్మచీకట్లు అలుముకుంటున్నాయి. దీనికితోడు కుంట కట్టపై కొండచిలువలు, విషసర్పాలు తరచూ సంచరిస్తుండటంతో స్థానికులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు. ?రాత్రి సమయాల్లో అత్యవసర పనులపై బయటకు వెళ్లాలన్నా, పనులు ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సి వస్తోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకట్లో పాములు ఎటువైపు నుంచి వస్తాయో తెలియక చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి పూరకుంట కట్టపైన, ఎస్సీ కాలనీలో హైమాస్ట్, ఎల్ఈడీ లైట్లు తక్షణమే ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

అర్హత కలిగిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

పట్టభద్రులకు తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు : జోగు అంజన్న పిలుపు

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 30



ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్నమన ఓటు మన గొంతు నినాదంతో ఉద్యమకారుల ఫోరం ప్రారంభించిన ప్రచారంలో భాగంగా డిగ్రీ అర్హత కలిగి మూడు సంవత్సరాల కాలవ్యవధి ఉన్న ప్రతి అభ్యర్థి రాష్ట్రంలో జరగబోయే రెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం మరియు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ స్థానాలకు జరగబోయే ఎన్నికల కొరకు తమ తమ జిల్లాలలోని అర్హులైన అభ్యర్థులు పాతవారు రెన్యువల్ చేసుకుని కొత్త వారు అప్లై చేసుకోవాలని పట్ట బద్రులైన విద్యావంతులు ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవడానికి అర్హులైన వారిని ప్రజలకు సేవ చేసే నాయకుని తెలంగాణ రాష్ట్ర ఉద్యమం పై అవగాహన కలిగిన వ్యక్తిని పట్టభద్రులైన విద్యావంతులు ప్రజా సేవకునిగా ప్రజల కొరకు సేవ చేసే విధంగా ఉండాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

గజ్వేల్ మండల కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా తోవ్వాల యాదగిరి - ప్రధాన కార్యదర్శిగా నాగపురి చందు

కుమ్మరి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడి



గజ్వేల్, అక్టోబర్ 30 మీడియా టూ డే

గజ్వేల్ మండల కుమ్మరి సంఘం నూతన కమిటీని సిద్దిపేట జిల్లా కమిటీ గజ్వేల్ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ పదవులను ప్రకటించారు.నూతన అధ్యక్షుడిగా తోవ్వాల యాదగిరి ప్రధాన కార్యదర్శిగా నాగపురి చందు కోశాధికారిగా కొలిచెలిమి కుమార్ ప్రచార కార్యదర్శిగా కనుగుల విఠల్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా నాగపురి బాబు అసోసియేట్ అధ్యక్షుడిగా బైకాడి పోచయ్యను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కుమ్మరి సంఘం అభివృద్ధికి కుమ్మరి సోదరుల ఐక్యతకు వారి హక్కుల సాధనకు నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎన్నికైన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పారదర్శకత కోసమే మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాల అప్పగింత

ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు చెక్.. రైతులకు చేరువలోనే కేంద్రాలు

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 30 :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ధాన్యం కొనుగోళ్లలో పూర్తి పారదర్శకతను పాటించడంతో పాటు అక్రమాలకు తావులేకుండా చేసేందుకే కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.శుక్రవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో గోల్‌మాల్‌కు అడ్డుకట్ట వేసి, రైతులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు అప్పగించామని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కోతలు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రైతులు తాము పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామాలకు చేరువలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో పీఏసీఎస్ పరిధిలోని గ్రామాల్లో కేంద్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని వివరించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, నుస్తులాపూర్ పీఏసీఎస్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోదారి తిరుపతి, నాయకులు గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, బుధారపు శ్రీనివాస్, తమ్మనవేణి రాములు యాదవ్, ఎలుక రాజు, రెడ్డిగాని రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సిరిగినేనికి కవ్వంపల్లి నివాళి

తిమ్మాపూర్: తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లి అక్కడే గుండెపోటుతో మృతి చెందిన తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామానికి చెందిన సిరిగినేని చిన్న కొండల్ రావు కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు.శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి నుస్తులాపూర్ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే.. చిన్న కొండల్ రావు భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, నుస్తులాపూర్ పీఏసీఎస్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నాల చిరంజీవి, నాయకులు పెద్ద కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, రమేశ్ తదితరులు ఉన్నారు

ప్రతి గ్రామంలో 100 మంది కూలీలతో పనులు చేపట్టాలి

ఫీల్డ్ అసిస్టెంట్లకు డీఆర్‌డీఓ నాగపద్మజ ఆదేశం

పర్వతగిరి అక్టోబర్ 30 , మీడియా టుడే



మండలంలోని ప్రతి గ్రామంలో కనీసం 100 మంది కూలీలకు ఉపాధి కల్పించేలా పనులు చేపట్టాలని డీఆర్‌డీఓ నాగపద్మజ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని వడ్లకొండ, రోళ్లకల్, నారాయణపురం, పర్వతగిరి గ్రామాల్లో జరుగుతున్న వీబీ జీ రామ్ జీ పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీల హాజరు తక్కువగా ఉండటంపై సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు లేనందున కూలీలకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి గ్రామంలో కనీసం 100 మంది కూలీలతో పనులు నిర్వహించాలని, ఆదేశాలను పాటించని ఫీల్డ్ అసిస్టెంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కూలీలు ఉదయమే పనులకు హాజరై, నిర్ణీత కొలతల ప్రకారం పనులు పూర్తి చేయడం ద్వారా రోజుకు రూ.308 వేతనం పొందాలని సూచించారు. గ్రామాల్లో ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, వీడీ భవనాల నిర్మాణ పనులను పది రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వీబీ జీ రామ్ జీ సిబ్బంది, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాహస శిబిరానికి శాతవాహన ఫార్మసీ విద్యార్థి

విద్యానగర్ ప్రతినిధి : మీడియా టుడే , అక్టోబర్ 30 :



జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో నవంబర్ 18 నుండి 27 వరకు నిర్వహించనున్న జాతీయ సాహస శిక్షణ శిబిరానికి శాతవాహన విశ్వవిద్యాలయ విద్యార్థి కాసరపు సంతోష్ ఎంపికయ్యారు. ఈ ప్రతిష్ఠాత్మక శిబిరంలో పాల్గొనడానికి బి.ఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న కాసరపు సంతోష్ అర్హత సాధించారు. జాతీయ స్థాయి శిబిరానికి సంతోష్ ఎంపిక కావడం పట్ల శాతవాహన ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య పి సతీష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీశైలం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రగిరి అనిల్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే ఇలాంటి సాహస శిబిరాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, పట్టుదలను పెంపొందిస్తాయని, సంతోష్ ఈ శిబిరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సంతోష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

రాహుల్ గాంధీ పిలుపుతో చలో ఢిల్లీకి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటంలో పాల్గొనేందుకు ఢిల్లీకి పయనం.

వర్ధన్నపేట నుంచి వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలింపు.

వర్ధన్నపేట అక్టోబర్ 30 మీడియట్ టుడే,



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఢిల్లీకి బయలుదేరారు. ఆయనతో పాటు వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నామిండ్ల శ్రీనివాస్ ఢిల్లీకి పయనమయ్యారు.దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సంరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ఓటు హక్కు పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రతి పౌరుడికి ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ పేర్కొంటోంది.ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ గళాన్ని వినిపించనున్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో వర్ధన్నపేట నియోజకవర్గం తరపున ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

ఎమ్మెల్యే కవ్వంపల్లి - దళారులను నమ్మి మోసపోవద్దు.. మద్దతు ధర పొందాలి

సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్




చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 30 :

బెజ్జంకి రైతులు దళారుల మాయమాటలు నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.శుక్రవారం బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి, దాచారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత పాటించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా, తూకాల్లో మోసాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తోందని గుర్తు చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమాల్లో బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాతంగి శిరీష అనిల్ కుమార్, మాజీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ పర్ష సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, దేవక్కపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మెండె నవీన్, దాచారం సర్పంచ్ బైర మానస సంతోష్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మాతంగి అనిల్, నాయకుడు సాధిక్, గూడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగం అజరామరం : జిల్లా ఎస్పీ

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ



సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 30

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు నిర్వహించిన ఈర్యాలీలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ అజరామరమని, వారి సేవలను భావితరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొందని తెలిపారు.ప్రజల భద్రత, సంక్షేమం కోసం విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని,ఈ సంవత్సరం కూడా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారకార్థం రక్తదాన శిబిరం, 2కే రన్, వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిల్మ్ పోటీలు, ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.పోలీస్ అమరవీరుల త్యాగాలు,ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో బాధ్యతాయుతంగా మెలగాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.ఈకార్యక్రమంలో డీఎస్పీ లు, సిఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛను దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా చేపట్టాలి

ఏబిసి సెంటర్ (అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం) నిర్వహణకు

పటిష్ట ప్రణాళిక రూపొందించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ కలెక్టరేట్ మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 30, 2026

పింఛను దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను ఆయన సమీక్షించారు. దివ్యాంగ, వితంతు, ఒంటరి మహిళలకు సంబంధించి ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎబిసి సెంటర్ (అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం) నిర్వహణకు పటిష్ట ప్రణాళిక రూపొందించాలని వివరించారు. ఎబిసి సెంటర్ ను సమర్థవంతంగా నిర్వహించి, జిల్లాలో కుక్క కాటుల ప్రమాదాలను నివారించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎస్ టిపి నిర్మాణాల వివరాలు సమీక్షించారు. ఎస్ టిపి అనుమతులు, వాటికి సంబంధించిన ఇతర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీల పరిధుల్లో జరుగుతున్న నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతి పొందిన ఇసుకను మాత్రమే ఉపయోగించేలా మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేశ్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డివిఎహెచ్ఓ సురేష్, మైనింగ్ అధికారి తిరుపతి రావు, మున్సిపల్ కమిషనర్లు రవిబాబు, సుందర్ సింగ్, సంతోష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్థులంతా తూనికలు - కొలతల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

జిల్లా తూనికలు - కొలతల అధికారి పి. శంకర్

నిర్మల్ పట్టణం: మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 30, 2026



నిర్మల్ పట్టణంలోని పలు వ్యాపార సంస్థలపై తూనికలు – కొలతల (లీగల్ మెట్రాలజీ) శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించిన రెండు వ్యాపార సంస్థలపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి. శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని వ్యాపారస్తు లందరూ ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి తమ వ్యాపారాలను నిర్వహించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. వ్యాపార సంస్థల్లో ఉపయోగించే ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్లు, కాండా బాట్లు, ఇతర తూనిక పరికరాలకు నిర్ణీత గడువులోగా ఎప్పటికప్పుడు స్టాంపింగ్ చేయించుకోవాలని అన్నారు. అలాగే, వస్తువులను ప్యాకింగ్ చేసి విక్రయించే వ్యాపారులు తప్పనిసరిగా ప్యాకింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే తమ వ్యాపారాన్ని కొనసాగించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వ్యాపారస్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, లీగల్ మెట్రాలజీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

పర్వతగిరి హైస్కూల్‌లో సామూహిక ఇంకుడు గుంత పనులు ప్రారంభం

ముగ్గు పోసి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ చిదురు శంకర్.

పర్వతగిరి అక్టోబర్ 30, మీడియా టుడే



భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడంతో పాటు వర్షపు నీటిని సంరక్షించాలనే లక్ష్యంతో పర్వతగిరి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సామూహిక ఇంకుడు గుంత నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిదురు శంకర్ ముగ్గు పోసి పనులకు శ్రీకారం చుట్టారు. వర్షపు నీరు వృథాగా పోకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం వల్ల భూగర్భ జలమట్టం పెరుగుతుందని ఆయన తెలిపారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ప్రతి ఒక్కరూ నీటి పొదుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, ఉపసర్పంచ్ అనితా రమేష్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సూర మల్లయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు.

చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు.

పర్వతగిరి అక్టోబర్ 30 మీడియా టుడే



గోపనపల్లిగ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ సూర అశోక్, మాజీ ఎంపీటీసీ సూర రమేష్ తండ్రి సూర మల్లయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్ హాజరై సూర మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మల్లయ్యతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, గోపనపల్లి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బెల్లం కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోయిని రవీందర్, మంద రాజేందర్, బోయిని రవి, వర్కాల రాజు, బోయిని రమేష్, మంద దేవేందర్, బోయిని ఐలయ్య, జన్ను రాజు, మంద యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 3న జిల్లా స్థాయి యువజనోత్సవం

నిర్మల్ పట్టణం: మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 30 2026

నిర్మల్ పట్టణం శాంతినగర్‌లోని జేవీఎన్ఆర్ పాఠశాలలో నవంబర్ 3న ఉదయం 9 గంటలకు జిల్లా స్థాయి యువజనోత్సవం నిర్వహించనున్నారు. జానపద నృత్యం, గానం, చిత్రలేఖనం, కవితా రచన, నుక్కడ్ నాటక్ పోటీలు నిర్వహిస్తారు. 15 నుంచి 29 ఏళ్ల యువత పాల్గొనవచ్చని జిల్లా యువజన, క్రీడల అధికారి బి. క్రాంత్ రెడ్డి తెలిపారు. ఎంపికైన వారు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారు.

మొర్రి శంకర్ కుటుంబానికి పరామర్శ

మానకొండూర్ అక్టోబర్ 30,(మీడియా టుడే న్యూస్):



మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామములో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొర్రి శంకర్ గారి కుటుంబ సభ్యులు కొడుకు మొర్రి రంజిత్, భార్య మొర్రి లక్ష్మి మరియు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఊటూరు గ్రామ పర్యటనలో భాగంగా శంకరయ్య నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. శంకరయ్య మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఊటూరు--వేగురుపల్లి రోడ్డు సమస్యను త్వరలో పరిష్కరిస్తా


ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.

ఊటూరు--వేగురుపల్లి రోడ్డు సమస్యను అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఈ క్రమంలో స్థానికులు ఊటూరు--వేగురుపల్లి రహదారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే ట్రాన్స్‌కోకు సంబంధించిన సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెలిశెట్టి కళ్యాణి కిశోర్, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు చంద్రమౌళి, స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, జిఎంపిపిఎస్ మండల ఉపాధ్యక్షులు మొర్రి శ్రీనివాస్,పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బొంగోని సునీల్, నాయకులు పల్లెర్ల లక్ష్మారెడ్డి, కొంగర శ్రీనివాస్,గోగు కుమార్, కంకణాల భూంరెడ్డి, ఏపూరి మధుకర్ రెడ్డి,ధోనికేనా హరీష్, మూల అభినవ్, జంగా శ్రీధర్ రెడ్డి,గుడాల మహేందర్, రామగిరి లక్ష్మణ్, వంతడ్పుల అనిల్, జెన్నయ్య, శ్రీనాథ్, మత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

"మేడిగడ్డ కూలిపోవడానికి లోపభూయిష్ట డిజైనే కారణం

"ప్రాణహిత జలాలు వృధాగా పోతున్నాయి - ఎల్‌నినో ప్రభావానికి బిఆర్ఎస్ కారణం"

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నిర్మల రెడ్డి..



జగిత్యాల: మీడియా టుడే: అక్టోబర్ 30:
కృష్ణా నది జలాల విషయంలో బిఆర్ ఎస్ పార్టీ చేస్తున్న తప్పుడు ఆరోపణలపై తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా నిర్మలా రెడ్డి ప్రకటన మాట్లాడుతూ..."ఈ సీజన్ లో అక్టోబర్ 2026 నాటికి కృష్ణా జలాల వినియోగం చూస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి తెలంగాణ 127.57 టీఎంసీలు వినియోగిస్తే, ఆంధ్రప్రదేశ్ 72.237 టీఎంసీలు మాత్రమే వినియోగించిందని,అలాగే నాగార్జునసాగర్ నుంచి తెలంగాణ 41.908 టీఎంసీలు, ఏపీ 17.207 టీఎంసీలు వినియోగించిందన్నారు.దీన్ని బట్టి చూస్తే తెలంగాణ కంటే ఏపీ ఎక్కువ నీళ్లు వాడుతోందని బిఆర్ ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని నిర్మలా రెడ్డి ఖండించారు. "మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు కేంద్ర జలశక్తి శాఖ నియమించిన టెక్నికల్ ఓవర్ సైట్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం జరుగుతున్నాయని ఆమె వివరించారు.ఇందులో చీఫ్ఞా, జఔజ నిపుణులు ఉన్నారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు గేట్లు దించడానికి చీఫ్ఞా అనుమతించడం లేదని,గేట్లు దించకుండా నీళ్లు నిల్వ చేయడం సాధ్యం కాదన్నారు. మేడిగడ్డ కూలిపోవడానికి లోపభూయిష్ట డిజైన్, నిర్మాణమే కారణమని ఆమె స్పష్టం చేశారు."మేడిగడ్డ కూలిపోవడం వల్ల ప్రాణహిత జలాలను నిల్వ చేయలేక పోతున్నాం, నీళ్లన్నీ దిగువకు వెళ్లిపోతున్నాయన్నారు తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండటానికి ఇది కూడా ఒక కారణమని,ఇలాంటి పరిస్థితికి కారణమైన బిఆర్ఎస్ పార్టీనే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని నిర్మలా రెడ్డి ఏద్దేవా చేశారు.ప్రజలు రాజకీయ ఆరోపణలు కాకుండా వాస్తవాలు, గణాంకాలు, నిపుణుల నివేదికలు చూసి నిజాలు తెలుసుకోవాలని నిర్మల రెడ్డి పిలుపునిచ్చారు.

అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ రగడ..

సాక్షాత్తు ఎమ్మెల్యే సమక్షంలోనే వివాదం.. ?-46వ వార్డు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో వివాదం.

ప్రజాప్రతినిధుల సూచనలను పట్టించుకోలేదన్న ఆరోపణలు...

జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 30
జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం ఒక్కసారిగా కలకలం రేపింది. సాక్షాత్తు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలోనే ప్రజాప్రతినిధులు – నాయకుల మధ్య ప్రోటోకాల్ అంశం వివాదానికి దారితీయడంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చోటుచేసుకున్న ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల పట్టణంలో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కుమార్ భూమిపూజ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం తరఫున అర్హులైన లబ్ధిదారులకు షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో 46వ వార్డుకు సంబంధించిన చెక్కుల పంపిణీ విషయంలో ప్రోటోకాల్ వివాదం తలెత్తింది. స్థానిక 46వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన అనీస్ ఖతేజా (అహ్మద్) చేతుల మీదుగా షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయాల్సి ఉండగా, గత ఎన్నికల్లో అధికార పార్టీ తరపున పోటీ చేసి ఓటమి చెందిన సిరాజోద్దీన్ మన్సూర్‌తో చెక్కులు పంపిణీ చేయించడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో అక్కడ ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. వార్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధిని పక్కనపెట్టి, ఎన్నికల్లో ఓటమి చెందిన వ్యక్తితో చెక్కులు పంపిణీ చేయించడం ఏమిటంటూ ప్రశ్నలు తలెత్తాయి. ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మార్వో జోక్యం చేసుకొని ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత ప్రజాప్రతినిధులతోనే చెక్కుల పంపిణీ చేయించాలని సూచించినప్పటికీ, ఆ సూచనలను పట్టించుకోలేదనే ఆరోపణలు వినిపించాయి. దీంతో ఎమ్మెల్యే సమక్షంలోనే వాగ్వాదం చోటుచేసుకుంది.సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలను పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. ముఖ్యంగా స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాల్సి ఉంటుంది. అయితే అధికార పార్టీ కార్యక్రమంలోనే ఈ తరహా వివాదం చోటుచేసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే ముందే ఈ పరిణామాలు జరగడంతో కార్యక్రమానికి హాజరైన ప్రజలు, నాయకులు ఆశ్చర్యాన్నికి



గురయ్యారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా ప్రోటోకాల్ నిబంధనలు పాటించాల్సి ఉండగా, ఇలాంటి వివాదాలు తలెత్తడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. సదరు వార్డులో ఓటమి చెందిన అభ్యర్థికి అధికారిక కార్యక్రమంలో పెద్దపీట వేయడం ఏమిటని, గతంలో ఇతర వార్డుల్లో సైతం ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రోటోకాల్ పాటించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

వరికి దళారీ ఉరి..

ఎల్నీనో ప్రభావం రాకముందే ఎల్లలు దాటిన బియ్యం ధరలు..

అమ్మబోతే అడవి... కొనబోతే కొరివి..-దళారీల చేతిలో బందీ అయిన బియ్యం..

తీవ్రంగా నష్టపోతున్నాం అంటున్న సన్న రకంవరి రైతులు.. -బయట జిల్లాలలో ఎక్కువ ధర పలుకుతుందా....?

నోట్ల కోసమే నోటికాడబుక్క అందకుండా పోతుందా..-ఆర్థిక మాంధ్యమా...? ఇది ఆకలి మాంధ్యమా..?


ప్రభుత్వం ఆదుకోవాలి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి..-అని వేడుకుంటున్న జిల్లా రైతాంగం, సామాన్య ప్రజలు..



జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 30
ఎల్. నీ. నో. ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా దీనిపై పడిందో ఇంకా స్పష్టంగా తెలియదు కానీ జగిత్యాల జిల్లాలో మాత్రం బియ్యంపై దాని ప్రభావం స్పష్టంగా కనబడుతుంది.. బియ్యం ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని ఉంటాయి. సామాన్య మధ్య తరగతి వారే కాదు ధనికులు కూడా బియ్యం కొనుగోలు చేయాలంటే జంకే పరిస్థితి ప్రస్తుతం నెలకొంది.. పోనీ ఈ బియ్యం ధరలుఎల్ నీ నో ప్రభావం వలన పెరిగాయా అంటే అదీ లేదు ఎందుకంటే ఈ పంట అంతా కూడా ఎల్. నీ .నో కన్నా ముందు రాష్ట్రంలో వర్షాలు విస్తృతంగా కురిచిన సందర్భంలో వేసిన పంట అది ఇప్పుడు చేతికిచ్చి మార్కెట్లో వరి ధాన్యాన్ని అమ్మకానికి రైతులు తీసుకు వస్తున్నారు.. అయితే ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమిటంటే బియ్యం ధర పెరిగినంత వేగంగా రైతులకు వరి ధర పెరగకపోవడం విడ్డూరంగా ఉంది . గత సంవత్సరంతో పోలిస్తే సన్న రకం వరి ధర క్వింటల్ కు మూడు వందల నుండి 400 రూపాయలు వరకు తగ్గింది.. దీనికి తోడు మొన్న కురిసిన అకాల వర్షానికి సన్న రకం వరి నీటిపాలై కొంత నష్టం చేకూరింది.. అయితే రైతు పండించిన వరికి ధర తగ్గి బియ్యం ధర పెరగడం వెనక అసలు కారణం ఏమిటి...?

దళారులంతా కుమ్ముక్కయ్యారా..?
జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వడ్ల కొనుగోలు చేసే వ్యాపారస్తులంతా కుమ్ముక్కై ఒక ధరను నిర్ధారించుకున్నట్టు మనకు అర్థమవుతుంది.. ఇంతకుమించి ఒక్క రూపాయి కూడా పెంచేది లేదని వారు నిర్ణయించుకొని మార్కెట్లో రైతుల తో నిర్మొహమాటంగా 2700 నుండి 2800 మాత్రమే చెల్లిస్తాం అంటున్నారు...

బయట జిల్లాలలో ఎక్కువ ధర పలుకుతుందా...?
ఇదిలా ఉండగా పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లాలో మాత్రం సన్న రకం వడ్లకు ధర ఎక్కువగా చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది.. అక్కడ వరి ధాన్యానికి ఎందుకు ఎక్కువ చెల్లిస్తున్నారు.. మన జిల్లాలో మాత్రం ఇంత తక్కువ మొత్తం ఎందుకు చెల్లిస్తున్నారు . అంటే రైతు నోట్లే మట్టి కొట్టే ప్రయత్నం...



నోట్ల కోసమే నోటికాడ భూక్క అందకుండా పోతుందా..?
సన్న రకం వడ్ల ధరలు తగ్గించి కొనుగోలు చేసి బియ్యం ధరలు మాత్రం వారు ఎక్కువగా నిర్ధారించి అమ్మడం వల్ల నోట్ల కోసమే నోటికాడ బుక్క అందకుండా పోతుందా అంటూ జిల్లా ప్రజలు ఆవేదన చెందుతున్నారు.. ఒక్క బియ్యం ధరలే అమాంతం ఇంత పెరిగితే రాను రాను మిగతా వస్తువుల ధరలు ఏ విధంగా ఉంటాయో అంటూ ఆందోళన చెందుతున్నారు...

ఆర్థిక మాధ్యమ.... ఆకలి మాధ్యమా..
ఎల్ నీ నో ప్రభావం వలన సన్న రకం వడ్డతోపాటు ఇతర ఆహార పదార్థాల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది అందువలన నెలసరి ఆదాయం 50 వేల రూపాయలు ఉన్నా కూడా సరైన తిండి లేని పరిస్థితి నెలకొనవచ్చు.. ఎందుకంటే క్వింటల్ బియ్యం ధర పదివేల రూపాయలు పలుకుతున్న సందర్భంలో ఒక కుటుంబానికి కనీసం 25 కిలోల బియ్యం అయినా అవసరం పడుతుంది. అంటే 2500 రూపాయలు బియ్యం పై వెచ్చిస్తే ఇతర ఆహార పదార్థాలపై వాటి ప్రభావం ఏ విధంగా ఉంటుందో ఆలోచించుకోవచ్చు...

ప్రభుత్వం ధరలను అదుపులో ఉంచాలి..
రాష్ట్రంలో ఇప్పటికైతే ఎల్ నీ న్నో ప్రభావం కనబడలేదు దళారులు మాత్రం అంతకుమించి చూపెడుతున్నారు.. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సన్న రకం వడ్ల కు సరైన ధర ఇప్పించి రైతులను ఆదుకోవడమే కాకుండా బియ్యం ధరలను కూడా అదుపులో ఉంచాల్సిన అవసరం ఉంది.. ఇందుకోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 30:
ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, ఆసుపత్రికి కావలసిన మౌలిక వసతుల గురించి సూపరిండెంట్ డాక్టర్ శశికాంత్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని.....వృత్తిపరంగా డాక్టర్ నైనా నేను నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. సాధారణ ప్రసవాల కోసం వైద్యులు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా... సమస్యల పరిష్కరిస్తానని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలు, వసతులు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వసతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిధులు మంజూరు కు కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్ గౌడ్, తహసిల్దార్ నాగార్జున, కౌన్సిలర్ తోపారపు స్రవంతి సురేష్, వైద్యులు డాక్టర్‌రామకృష్ణ, శుదక్షణ, శ్రీకాంత్, రజిత, సుధ, రాజ్ కుమార్, అఖిల, సిందూజ, నాయకులు వాసం ప్రసాద్, దాసరి గంగాధర్, కోల శ్రీనివాస్, తలారి రాజేష్, స్పందన సాగర్ రావు, మచ్చ శేఖర్, మున్ను, గుర్రం మహేందర్ గౌడ్



తదితరులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేయడం సరికాదు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 30:
నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని తాట్లవాయి సర్పంచ్ ఆకుల మల్లేశం అన్నారు. రాయికల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ బీజేపీ నాయకులు నాపై వ్యక్తిగత లంచం ఆరోపణలు చేయడం సరికాదని... రాజకీయ విమర్శలు చెయ్యవచ్చు కానీ వ్యక్తిగత విమర్శలు చెయ్యడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో మహిళా భవనం నిర్మాణం జరుగగా అట్టి భవన ప్రారంభోత్సవ వేడుకలో నేను గ్రామ అభివృద్ధిలో భాగంగా తాట్లవాయి రామాయలంకు గాని హనుమాన్ ఆలయానికి ఎంపీగా గెలిచి ఏడు సంవత్సరాలు గడిచినా ఎలాంటి నిధులు ఇవ్వలేదని మాట్లాడితే...అట్టి మాటలను బిజెపి నాయకులు వక్రీకరించి మాట్లాడారని, లంచం ఆరోపణ నిరూపిస్తే నేను సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని లేకుంటే మీరు ఎంపీతో రాజీనామా చేపిస్తారా...చర్చకు వస్తారా అని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సర్పంచ్ బెజ్జంకి మోహన్, నాయకులు మోర హన్మండ్లు, గుజ్జుల మోహన్ రెడ్డి, లావుడ్య సంధ్యారాణి, కోల శ్రీనివాస్, తలారి రాజేష్, సాయిరాజ్, అరె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లంచం ఆరోపణలను ఖండించిన మహిళలు
తాట్లవాయి వెలుగు బాట మహిళ సంఘం సభ్యులు మాట్లాడుతూ తాట్లావాయి సర్పంచ్ ఆకుల మల్లేశం 50వేల లంచం తీసుకున్నారంటూ బీజేపీ నాయకులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని...తాము సర్పంచ్ కు ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా సర్పంచ్ పై ఆరోపణలు చేయడం అన్యాయమని, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా నిందలు వేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లావుడ్యా సంధ్యారాణి, మహిళా సంఘం అధ్యక్షురాలు చెట్లపెల్లి తులసి, బొమ్మకంటి వనిత, తాటికొండ లత, మగ్గిడి జయ, నందగిరి పద్మ, పాలేరు లక్ష్మీ, ముగల ఉమక్క, ఆకుల గంగవ్వ, ఇటుకల లక్ష్మీ, మ్యాకల గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను కొడకండ్ల మండల కేంద్రంలో నే నిర్మించాలి... కలెక్టర్ కు వినతి .

జనగామ జిల్లా మీడియాటుడే అక్టోబర్ 30:



కొడకండ్ల మండల కేంద్రంలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకశే గా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను కొడకండ్ల మండల కేంద్రం పరిధిలోని ప్రభుత్వ స్థలం లోనే నిర్మించాలని స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను కలిసి శుక్రవారం రోజు కలెక్టర్ తో కలిసి వినతి పత్రం అందించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పలు మార్లు ఇక్కడనే స్కూలు నిర్మాణం జరుగుతుందని ఇచ్చిన మాటను కలెక్టర్ కి తెలియచేశారు. అభివ్రుద్ధి కి ఆమడ దూరంలో ఉన్న మండల కేంద్రం లో స్కూల్ నిర్మాణం చేయడం పట్ల ఇక్కడి ప్రజలకు మేలు జరుగుతుందని కోరారు. నిర్మాణం కోసం భూమి ను పునర్ పరిశీలించి తగు నిర్మాణ పనులు చేయాలని కోరారు. దీనిపై ఇప్పటికే ఎమ్మెల్యే ని సైతం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్ , వెంగల్ రావు, పసునూరి మధుసూదన్, మాసురం రవీందర్, ధర్మారావు, భిక్షపతి,యాకుబ్ నాయక్, రంగయ్య,దేశగని నాగరాజు ,బతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 30:
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 165మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా..56 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వాసం ప్రసాద్ మాట్లాడుతూ కంటి చూపు ప్రతి ఒక్కరికీ ఎంతో విలువైనదని ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మండ్లు, ప్రధానకార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధావేణి మురళి గౌడ్, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ సాయిరెడ్డి, మ్యాకల రమేష్, మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొత్తపెల్లి రంజిత్, కొమ్ముల ఆదిరెడ్డి, అంజిరెడ్డి, మండలోజి శ్రీను, సత్యనారాయణ, ఆడెపు రాంప్రసాద్, సంకోజి అశోక్, ప్రతాపరెడ్డి, రాజేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

పనులు అసంపూర్తి....ప్రజల్లో అసంతృప్తి






రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 30:
రాయికల్ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. నెలల తరబడి ప్రధాన రహదార్ల వెంట, పలు వార్డుల్లో ముఖ్యంగా 9వ, 10వ వార్డులలో పనులు పూర్తి కాకపోవడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. అమృత్ 2.0 తాగునీటి పైపులైన్ వేయడానికి వార్డుల్లో సిసి రోడ్డు త్రవ్వి పనులు చేపట్టారు. సిసి రోడ్డు త్రవ్వి 6నెలలు గడుస్తున్న పనులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ సమావేశాల్లో పాలకవర్గం చర్చించుకోవడం తప్పితే క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదు. ప్రధాన రహదారి నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే దారుల్లో సిసి రోడ్లు తవ్వడం వల్ల ఒక వాహనం వెళ్ళితే మరో వాహనం వచ్చే పరిస్థితి లేదు. నడిచి వెళ్లే వారు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోక ముందే పాలకవర్గం, అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు

హుస్నాబాద్ నియోజకవర్గన్ని కరువు ప్రాంతంగా చేర్చే విధంగా గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు కృషి చేయాలి

ప్రభుత్వానికి ముందు చూపు లేకనే


రైతులకు సరిపడే కరెంట్ సరఫరా చేయలేదు



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్ధిపేట జిల్లా
హుస్నాబాద్ మండలం
బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో సరి పడే కరెంట్ ప్రభుత్వం ఇవ్వలేక మరియు సకాలంలో వర్షాలు కురువక పంటలు ఎండి పోయి సరిఅయిన దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ హుస్నాబాద్ డివిజన్ వ్యవసాయ శాఖ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ టి రాజు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందిహుస్నాబాద్ నియోజకవర్గం లో వర్షకాల సీజన్ లో సరి అయినా వర్షాలు కురువక వ్యవసాయ బావులో మరియు బోర్ ల్ల లో నీటి వుటలు రాక భూగర్భజాలలు అడుగు అంటి పోయి పంట పొలాలకు సరిపడే నీరు అందకపోవడంతో తీవ్రశీగా పంటలు నష్టపోయినారు మరో పక్క ప్రభుత్వ నిర్లక్ష్యం తో వ్యవసాయానికి సరి పడే కరెంట్ ను సరఫరా చేయక కనీసం బావుల్లో బోర్లల్ల లో ఉన్న నీళ్ల ను పంటలకు రైతులు అందించకలేక పోయినారు అందువలన ఒక ఎకరానికి 30 వేలవరకు పెట్టుబడులు పెట్టినారు పంటలకు సరి అయినా నీళ్లు అందక దిగుబడి తగ్గిపోయిన్ది పెట్టిన బడులు మీద పడే పరిస్థితి వచ్చింది పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు రైతుల మీద పడి ఆర్థికంగా నష్టపోయినారు రైతులను అప్పుల నుశీడి కాపాడేందుకు ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వన్ని రైతుల పక్షాన కోరుతున్నాశీ అదేవిదంగా హుస్నాబాద్ నియోజకవర్గన్ని కరువు ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించే విధంగా గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు పట్టించుకోని ప్రభుత్వన్ని ఒప్పించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాం ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు కొమ్మెర నర్సింహా రెడ్డి గుగులోతు తిరుపతి నాయక్ మాటూరి రాజశేఖర్ గౌడ్ బత్తుల కొమురయ్య పాలుగోన్నారు

దీపావళి క్రాకర్స్ దుకాణాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి

హాలియా టౌన్, నల్లగొండ జిల్లా, నల్లగొండ బ్యూరో



హాలియా పురపాలక సంఘ పరిధిలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రాకర్స్ (టపాసుల) దుకాణాలను ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు ముందస్తుగా హాలియా పురపాలక సంఘ కార్యాలయంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (చీజ) మరియు అవసరమైన అనుమతులు పొందాలని మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి గారు తెలిపారు.హాలియా పట్టణ పరిధిలో క్రాకర్స్ దుకాణాలను ఆదిత్య కేర్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.దుకాణాలను ఏర్పాటు చేయడానికి ముందుగానే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి, నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు పొందిన అనంతరమే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని,సంబంధిత నిబంధనలను పాటిస్తూ, అనుమతులు లేకుండా క్రాకర్స్ దుకాణాలను ఏర్పాటు చేయరాదని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు.